అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం 05-09-2024
సంపుటి : 10 | సంచిక : 248 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50



వివరాలు 3లో

రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

- మిగులు విద్యుత్ ఆదాయం వారికే.. • వంటగ్యాస్ బదులు సోలార్ సిలిండర్
- వినూత్న ఆలోచనలు చేయండి • విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

సుడిగాలి బీభత్సం

మేడారం అడవుల్లో ఘోర విపత్తు

- టోర్నడో తరహా గాలులు • అడవిని పరిశీలించిన పీసీసీఎఫ్ ఆర్ఎం డొబ్రియాల్
- కేంద్రం నుంచి పరిశోధన జరిపించాలి : టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

కుప్పకూలిన 50 వేల వృక్షాలు

రాష్ట్రంలో వర్షాలు, వరదల బీభత్సం ఇప్పుడిప్పుడే కాస్త తగ్గుముఖం పడుతున్నది. ప్రజలు ఇండ్లలోకి వెళ్లి, నీళ్లు, బురద శుభ్రం చేసుకుంటున్నారు. ధ్వంసమైన రోడ్లు, వంతెనల పునర్నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెడుతున్నది. గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్టు ఇప్పుడు హఠాత్తుగా సుడిగాలి బీభత్సం సృష్టిస్తున్నది. మంగళవారం అర్ధరాత్రి మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం వల్ల 50 వేల వృక్షాలు నేలకొరిగాయి. దాదాపు సగం అడవి ధ్వంసమైంది. 15 కిలోమీటర్ల వరకు చెట్లు కూలిపోయాయి. వరుణుడి వంతు అయిపోగానే, వాయువు వంతు వచ్చినట్టు ప్రకృతి ప్రకోపం ప్రజల్ని భయకంపితుల్ని చేస్తోంది. ఈ తరహా సుడిగాలి అటవీ ధ్వంసం గతంలో ఎన్నడూ లేదని ఫారెస్ట్ అధికారులు చెప్తున్నారు. దీనిపై విచారణ జరపాలని మంత్రి సీతక్క అధికారుల్ని ఆదేశించారు.



నవతెలంగాణ -తాడ్వాయి/ములుగు

వరుసగా కురుస్తున్న వర్షాలతో ఎగువన వరదలతో తెలంగాణ అతలాకుతలమవుతోంది. ఈ సమయంలో ములుగు జిల్లా అడవుల్లో మంగళవారం రాత్రి సుడిగాలి బీభత్సం సృష్టించింది. ఈ ప్రభావంతో మేడారం-తాడ్వాయి ఫారెస్ట్ ఏరియాలోని భారీ వృక్షాలు నేలకూలాయి. సుమారు 15 కిలోమీటర్ల మేర 500 ఎకరాల విస్తీర్ణంలో మహావృక్షాలు సైతం విరిగిపడ్డాయి. అడవిలోని అరుదైన ఎగిస, జువ్వి, నారెప, నల్లమద్ది, ఎర్రమద్ది, మారెడు, నేరేడు, ఇప్ప లాంటి మిశ్రమ జాతుల చెట్లు కుప్పకూలిపోయాయి. దాంతో వాటిని పరిశీలించేందుకు ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ రాకేష్ మోహన్ డోబ్రియాల్ బుధవారం ఫారెస్ట్ అధికారులతో కలిసి అడవిని సందర్శించారు. మేడారం అడవుల్లో సుమారు 200 హెక్టార్ల మేర 50వేలకు పైగా చెట్లు నేలమట్టం అయ్యాయి. అడవుల్లో పెద్ద ఎత్తున గాలి దుమారం, సుడిగాలుల బీభత్సంతో మహావృక్షాలు కుప్పకూలాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉంది. పరిశీలించిన వాటిని, పరిశోధనలు చేసి ప్రత్యేక రిపోర్టు తయారుచేసి భారత ప్రభుత్వానికి పంపించినట్టు అధికారులు తెలిపారు. ఈ నెల ఒకటిన పరిశీలనకు వెళ్లిన అధికారులు.. చెట్లు నేలమట్టం అయిన దృశ్యాలను చూసి ఆశ్చర్యపోయారు. ఆగస్టు 31న సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య మేడారం ప్రాంతంలో భారీ వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు వీచాయి. ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకూ భారీ నష్టం జరిగిందని తెలిపారు. తన 38 సంవత్సరాల అటవీ శాఖలో అనుభవంలో ఇలాంటి సంఘటన దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. స్థానిక వాతావరణ పరిస్థితుల దృష్ట్యా చెట్లకు నీరు, ...10లో

ఎటు చూసినా ఇసుక, రాళ్ల దిబ్బలే

ఎవరి పొలం ఎక్కడో తెలియనంత దయనీయ పరిస్థితి
రైతులను కోలుకోని దెబ్బతీసిన వరదలు
తొలగించేందుకు ఎకరాకు రూ.50 వేల పైనే ఖర్చు
దిక్కుతోచని స్థితిలో రైతులు 10లో..

రాహుల్‌తో రెజ్లర్లు

వినేశ్ ఫోగట్, పునియా భేటీ

పోటీపై త్వరలోనే నిర్ణయమన్న కాంగ్రెస్





వివరాలు 17లో

కేంద్రం మెలిక

ఎస్డీఆర్ఎఫ్ లెక్క ఇస్తేనే వరద నిధులు

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రహోంశాఖ లేఖ

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి

సాగర్ ఎడమ కాల్వ గండి, పంటల పరిశీలన




నవతెలంగాణ-సూర్యాపేట

భారీ వర్షాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టతెగి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి అన్నారు. సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం గ్రామంలో కాల్వకు పడిన గండిని, పంటలను వారు పరిశీలించారు. గండి పడటంతో వందలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా కాల్వకు భారీగా నష్టం కలిగిందన్నారు. పంటలకు తీరని నష్టం కలిగించే అవకాశముందని, వెంటనే కాల్వ మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ మరమ్మతుల గురించి పలుమార్లు గత ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోలేదని విమర్శించారు. దాని ఫలితంగా భారీ వర్షాలకు నడిగూడెంలో కాల్వకు గండి పడిందన్నారు. ప్రభుత్వం ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాలని, తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులను నిరోధించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు తమ సమస్యలను వివరించారు. పంటలు నీట మునిగి పెద్దఎత్తున నష్టపోవడం, ప్రభుత్వం ...17లో



ప్రభుత్వం మెడకు పదేండ్ల బిల్లులు

సర్కారుకు మరమ్మతుల సవాల్..
అప్పటి బిల్లులిస్తేనే రిపేర్లంటున్న కాంట్రాక్టర్లు
పెండింగ్‌లో రూ.20 వేల కోట్లు
ఉన్నతస్థాయిలో ఇప్పటికే పలుమార్లు చర్చలు
అయినా మెత్తబడని కాంట్రాక్టర్లు
సీఎం నిర్ణయమే ఫైనల్ 7లో..



ఫిబ్రవరిలో మరో డీఎస్సీ!

నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్
విద్యాశాఖ కసరత్తు 10లో..

ఎస్సీ గురుకులంలో 2 వేల మంది పార్ట్‌టైం ఉద్యోగుల తొలగింపు

రెగ్యులర్ సిబ్బంది నియామకంతో నిర్ణయం
ఎస్సీ గురుకుల కార్యదర్శి కార్యాలయం వద్ద సిబ్బంది ధర్నా
తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలి : సీఎంకు హరీశ్‌రావు లేఖ
గురుకులాలను శిథిలం చేసే కుట్ర : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ 6లో..



హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే జైలుకే

హెచ్చరించిన కమిషనర్ ఐజీ ఏవీ.రంగనాథ్
దమ్మాయిగూడ, అంబేద్కర్ నగర్‌లో నిర్మాణాల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైడ్రా పేరుతో డబ్బుల వసూళ్లు చేస్తే జైలుకు పంపిస్తామని కమిషనర్ ఐజీ ఏవీ.రంగనాథ్ హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను హైడ్రా...17లో

బుడమేరుకు మరో గండి

- పూడ్చే పనులకు ఆటంకం
- వర్షాల హెచ్చరికతో బాధితుల్లో ఆందోళన



అమరావతి : విజయవాడ ప్రజానీకానికి విలయాన్ని చూపించిన బుడమేరుకు బుధవారం మరో మరో గండి పడింది. దీంతో మొత్తం నాలుగు గండ్లు పడ్డట్లైంది. మరోవైపు బుడమేరు పరివాహక ప్రాంతంలోని ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, మైలవరం, జి.కొండూరు మండలాల్లో వర్షాలు పడడంతో వరద ఉధృతి కొంత పెరిగింది. మంగళవారం సుమారు వెయ్యి క్యూసెక్కులకు పడిపోయిన బుడమేరు ప్రవాహం ఎగువ ప్రాంతాల్లో వర్షాల కారణంగా బుధవారం రాత్రి ఏడు గంటలకు 5,527 క్యూసెక్కులకు పెరిగింది. ఇది గండ్లు పూడ్చే పనులకు ఆటంకంగా మారింది. గతంలో కొండపల్లి శాంతినగర్-కవులూరు మధ్య మూడు చోట్ల గండ్లు పడ్డాయి. వీటిలో కొండపల్లి శాంతినగర్ వైపు గట్టును పూడ్చారు. మళ్లీ ఇదే ప్రాంతంలో బుధవారం గండిపడింది. దీనినీ పూడ్చారు. కవులూరు వైపు పడిన గండిని ప్రస్తుతం పూడుస్తున్నారు. ఇప్పటికే మొదటి గండిని, తాజా గండిని పూడ్చారు. మిగతా రెండు గండ్లు పూడ్చే పనులు జరుగుతున్నాయి. పెరుగుతున్న వరద ప్రవాహంతో ఈ పనులకు ఆటకం కలుగుతోంది. మరోవైపు గురు, శుక్ర వారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలతో వరద బాధితుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలోని ముంపు ప్రాంతాలతో పాటు, ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల ప్రజలను, విజయవాడ దిగువన ఉన్న కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం మోపర్రు, నందివాడ మండలం పుట్టగుంట, కుదరవల్లి, రామాపురం, అరిపిరాల తదితర గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

బంధువులు, స్నేహితుల ఇళ్లలో తలదాచుకుంటున్న బాధితులు

బుడమేరు వరద తగ్గుముఖం పట్టడంతో విజయవాడ అజిత్‌సింగ్ నగర్ ప్రాంతంలోని బాధితులు బతుకు జీవుడా అంటూ అక్కడ నుండి బయటకు వస్తున్నారు. నాలుగు రోజులపాటు వరదలో చిక్కుకుపోయి బిక్కుబిక్కుమంటూ గడిపిన ప్రజలు ఎట్టకేలకు మోకాలిలోతు నీళ్లలోనే నడుచుకుంటూ వచ్చి, తమ బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు.

చుట్టూ ఇంకా నీరు, బురద ఉన్నా తమ ఇళ్లు, ఇళ్లలోని సామాన్లను వదిలి పెట్టిరాలేక, ఒకవేళ బయటకు వెళ్తే ఏమవుతుందోననే భయంతో మరికొంతమంది అక్కడే ఉండిపోయారు. వరద బాధితులు ఆహారం, మంచినీటి కోసం నేటికీ అవస్థలు పడాల్సి వస్తోంది. అధికారం యంత్రాంగం పంపిణీ చేస్తున్న ఆహారం, మంచినీరు శివారు ప్రాంతాలకు, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు చేరడంలేదు. అధికారుల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సింగ్‌నగర్‌లోని కొన్ని ప్రాంతాలు, వన్‌టౌన్ సితారా, విద్యాధరపురం తదితర ప్రాంతాల్లో అధికారులు విద్యుత్ సరఫరాను తాజాగా పునరుద్ధరించారు.

గండ్లను పరిశీలించిన మంత్రులు లోకేష్, నిమ్మల

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్-కవులూరు వద్ద బుడమేరుకు పడిన గండ్లను బుధవారం రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, నిమ్మల రామానాయుడు పరిశీలించారు. కొద్దిసేపు పనులను పర్యవేక్షించారు. ఎన్ని కోట్ల రూపాయిలు ఖర్చయినా గండ్లను త్వరగా పూడ్చాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని తనకు వివరించాలని సూచించారు. గండ్లు పూడ్చివేత పనులు పూర్తయ్యే వరకు వాటిని పర్యవేక్షించాలని మంత్రి నిమ్మలను కోరారు. ముందుగా మంత్రి లోకేష్... బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లను పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు.

వదంతులు నమ్మొద్దు : కలెక్టర్

బుడమేరుకు మళ్లీ వరదంటూ వస్తున్న వదంతులను నమ్మొద్దని, ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం ఆమె ఒక ప్రకటన చేస్తూ బుడమేరులో ప్రమాదకర స్థాయిలో నీరు లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద నియంత్రణకు పటిష్ట కార్యాచరణతో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఒకవేళ మళ్లీ వరద వచ్చే పరిస్థితి ఉంటే ముందే సమాచారమిచ్చి అప్రమత్తం చేస్తామని తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వరద తగ్గిందని పేర్కొన్నారు.

ముందే హెచ్చరించలేదేం..?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్
- వరదపీడిత ప్రాంతంలో పర్యటన

అమరావతి : బుడమేరు వరదల గురించి ప్రజానీకాన్ని ముందుగానే ఎందుకు హెచ్చరించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారంఆయన విజయవాడలో వరదప్రభావిత ప్రాంతమైన రాజరాజేశ్వరి పేటలో పర్యటించారు. వరద సాయం అందుతున్న తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అలసత్వంతోనే ఈ విధ్వంసం జరిగిందని, చంద్రబాబునాయుడు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వర్షాలు, వరదలకు సంబంధించి వాతావరణశాఖ ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ బాధితుల్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏం చేయడం లేదన్నారు. కరకట్టలోని తన ఇళ్లు మునిగిపోవడంతో అక్కడ వుండటం సాధ్యం కాదని కలెక్టర్ కార్యాలయంలో వుంటున్నారని చెప్పారు. ముందస్తు సమాచారం వున్నా ప్రభుత్వం ప్రజలను ఎందుకు అప్రమత్తం చేయలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి ఏనాడూ కనిపించలేదన్నారు. గోదావరికి వరదలొస్తే 40 వేలమందికి గాను 30 వేల మందిని రిలీఫ్ క్యాంప్‌లకు తరలించామ న్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంతా కలిసి ఈ పనిచేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వరద ప్రభావం తగ్గాక ఉత్త చేతులతో పంపకుండా తక్షణ పరిహార సొమ్మును



అందించి పంపించామని గుర్తు చేశారు. తాను చేసిన తప్పులకు అధికారులను బలి చేస్తూ చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణానదికి తమ ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టకుంటే కృష్ణలంక మునిగిపోయేదన్నారు. ఈ వర్షాలు, వరదలతో 32 మంది మరణించారని ఇంకా చాలా మంది అడ్రస్ దొరకడం లేదన్నారు . మృతుల కుటుంబాలకు రూ25 లక్షల పరిహారం అందించాలని, వరదల్లో చిక్కుకున్న ప్రతి ఇంటికి రూ 50 వేలు అందించాలని డిమాండ్ చేశారు.

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా



- రాహుల్ గాంధీ హామీ

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో బుధవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇండియా బ్లాక్ భాగస్వాములతో కలిసి కాంగ్రెస్ పార్టీ, కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూ కాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పిస్తుందని హామీ ఇచ్చారు. "అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ముందుగానే జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని మేం భావించాం. కానీ బిజెపి అందుకు సుముఖంగా లేదు. ఎన్నికలను ముందుగానే నిర్వహించాలని భావించింది." అని రాహుల్ పేర్కొన్నారు. "బిజెపి కోరుకున్నా లేకపోయినా దానితో సంబంధం లేకుండా ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలను కుంటున్నాం. ఇండియా బ్లాక్ దీనిపై కేంద్రంతో పోరాడుతుందని రాహుల్ పేర్కొన్నారు. రాంబన్ జిల్లాలో బనిహాల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సంగ్లాదన్‌లో ఎన్నికల ర్యాలీనుద్దేశించి ఆయన ప్రసంగించారు. 18న ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు వికార్ రసూల్ వనీ ఈ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు.

టెక్సాస్‌లో రోడ్డు ప్రమాదం

నలుగురు భారతీయులు మృతి

టెక్సాస్ : టెక్సాస్‌లో కార్ పూలింగ్ ద్వారా నలుగురు భారతీయులు ప్రయాణిస్తున్న ఎస్‌యువి వాహనాన్ని వెనుక నుండి ట్రక్కు ఢీ కొట్టడంతో కాలి బూడిదయ్యారు. మరణించినవారిలో ముగ్గురు తెలుగు వారు కాగా, ఒకరు తమిళనాడు కు చెందినవారు ఉన్నారు. అమెరికా లోని బెంటస్ విల్లేకు కార్‌పూలింగ్ ఎస్‌యువి కారులో వెళ్తుండగా టెక్సాస్ లోని అన్నా వైట్ స్ట్రీట్ సమీపం లో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు మరో అయిదు వాహనాలను ఢీకొట్టింది. ఎస్‌యువిలో మంటలు చెలరేగడం తో కారులో ఉన్న నలుగురు వ్యక్తులు కాలి బూడిదయ్యారు.

మరణించినవారిలో హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ఆర్యన్ రఘునాథ్ ఓరంపట్టి, అతడి స్నేహితుడు ఫరూక్ షేక్, మరో తెలుగు విద్యార్థి లోకేష్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవ్‌లుగా గుర్తించారు.

మరో వివాదంలో సెబీ చీఫ్

అక్కడ విష సంస్కృతి కొనసాగుతోంది

ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఉద్యోగుల ఫిర్యాదు



న్యూఢిల్లీ : సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌ను ఇప్పట్లో కష్టాలు వీడేలా లేవు. దర్యాప్తు సంస్థ నాయకత్వం విషపూరిత పని సంస్కృతిని పెంచి పోషిస్తోందని గత నెలలో అందులోని ఉద్యోగులు ఆర్థిక మంత్రిత్వ శాఖ దృష్టికి తెచ్చారు. ఇలా ఫిర్యాదు చేయడం అసాధారణమేనని పరిశీలకులు తెలిపారు. 'ఎకనమిక్ టైమ్స్' పత్రిక అందించిన కథనం ప్రకారం గత నెల 6వ తేదీన ఉద్యోగులు ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. 'సెబీ సమావేశాలలో అరవడం, దూషించడం, అందరి ముందూ అవమానించడం సర్వసాధారణమై పోయింది' అని అందులో ఫిర్యాదు చేశారు.

సెబీలో సుమారు వెయ్యి మంది ఏ గ్రేడ్ అధికారులు ఉన్నారు. వీరంతా అసిస్టెంట్ మేనేజర్, ఆపై స్థాయి కలిగిన ఉద్యోగులు. వీరిలో సగం మంది...అంటే ఐదు వందల మంది ఆ లేఖపై సంతకాలు చేశారని ఎకనమిక్ టైమ్స్ పత్రిక తెలిపింది. 'సెబీ అధికారుల సమస్యలు-గౌరవం కోసం అభ్యర్థన' పేరిట రాసిన లేఖలో బచ్ నేతృత్వంలోని సెబీ యాజమాన్యంపై పలు ఆరోపణలు సంధించారు. టీమ్ సభ్యులపై కఠినమైన, ఆశించని భాషను ప్రయోగిస్తారని, సిబ్బందిపై అనుక్షణం నిఘా ఉంటుందని, వాస్తవ దూరమైన లక్ష్యాలను నిర్దేశిస్తారని, సిబ్బందిని తరచూ మారుస్తుంటారని ఫిర్యాదు చేశారు. పని ప్రదేశంలో విషపూరిత సంస్కృతిపై అధికారులు ఫిర్యాదు చేయడం సెబీ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ వైఖరి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని, పని-జీవితం మధ్య సమతూకం దెబ్బతింటోందని వారు ఆ లేఖలో ఎత్తిచూపారు.

ఇదిలావుండగా మాధబి పురి బచ్ పదవీ విరమణ చేసిన తర్వాత ఆమెకు ఎలాంటి జీతం చెల్లించలేదని, ఎసోప్స్‌ను మంజూరు చేయలేదని ఐసీఐసీఐ ఇచ్చిన వివరణను కాంగ్రెస్ ప్రశ్నించింది. ఆమెకు చెల్లించిన సొమ్ము పదవీ విరమణ ప్రయోజనాలకు సంబంధించినదే అయి ఉంటే దాని ఫ్రీక్వెన్సీకి, సొమ్ముకు మధ్య ఏకరూపత ఎందుకు లేదని నిలదీసింది.

తయారీ రంగంలో వెనుకబడింది

బంగ్లా, వియత్నాంలతో పోటీ పడలేకపోతోంది

భారత్‌పై ప్రపంచబ్యాంక్ నివేదిక



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ వేగవంతంగా పురోభివృద్ధి సాధిస్తున్నప్పటికీ అంతర్జాతీయ వాణిజ్యంలో ఆ దేశపు వాటా పెరగడం లేదని ప్రపంచబ్యాంక్ పెదవి విరిచింది. తయారీ రంగంలో ప్రత్యర్థులైన వియత్నాం, బంగ్లాదేశ్‌లు తక్కువ ఖర్చుతో వస్తువులు, సేవలను ఉత్పత్తి చేస్తూ వాటి ఎగుమతి కేంద్రాలుగా మారుతుంటే భారత్ ఆ దేశాలతో పోటీ పడలేకపోతోందని తెలిపింది. భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తున్నప్పటికీ గత దశాబ్ద కాలంలో స్థూల దేశీయోత్పత్తిలో దాని వస్తువులు, సేవల వాణిజ్య వాటా పడిపోతోందని మంగళవారం విడుదల చేసిన నివేదికలో ప్రపంచబ్యాంక్ పేర్కొంది.

దుస్తులు, తోలు, వస్త్రాలు, పాదరక్షలకు సంబంధించిన అంతర్జాతీయ ఎగుమతుల్లో భారత్ వాటా 2013లో 4.5 శాతం ఉంటే 2022లో 3.5 శాతానికి పడిపోయింది. దీనికి భిన్నంగా బంగ్లాదేశ్ ఎగుమతులు 2022లో 5.1 శాతానికి, వియత్నాం ఎగుమతులు 5.9 శాతానికి చేరుకున్నాయని ప్రపంచబ్యాంక్ నివేదిక తెలియజేసింది. భారతీయ ఎగుమతి రంగాలు మూలధనపు ప్రోత్సాహకాలు అందజేస్తున్నప్పటికీ దేశంలోని లక్షలాది నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేక పోతున్నాయి. 2012లో ఎగుమతులకు సంబంధించిన రంగాలు మొత్తం ఉద్యోగాలలో గరిష్టంగా 9.5 శాతం కల్పిస్తే 2020లో 6.5 శాతం మాత్రమే కల్పించాయని ప్రపంచబ్యాంక్ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ ఏడు శాతం అభివృద్ధిని సాధిస్తుందని ప్రపంచబ్యాంక్ అంచనా వేస్తోంది. ఈ వృద్ధి 2025-26, 2026-27లో 6.7 శాతంగా ఉండవచ్చునని తెలిపింది.

పరువు గోవిందా...!

దేశ ప్రతిష్టను దెబ్బతీస్తోన్న మోడీ-అదానీ మైత్రీబంధం

ఇప్పటికే బంగ్లా, లంకల్లో నిరసనలు

వ్యాపారవేత్త అదానీతో ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న స్నేహబంధం జగమెరిగిన సత్యమే. ఈ అనుబంధం అంతర్జాతీయంగా మన దేశ ప్రతిష్టను దిగజారుస్తోంది. అదానీ ప్రాజెక్టులపై శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ఇప్పటికే నిరసనలు మిన్నంటాయి. తాజాగా కెన్యాలోనూ కార్మిక సంఘాలు ఆందోళన బాట పట్టాయి. రాజధాని నైరోబీలోని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసే కాంట్రాక్టును అదానీకి అప్పగించబోతున్నారంటూ వస్తున్న వార్తలపై అక్కడి ప్రజలు మండి పడుతున్నారు. కెన్యాలో రేగిన నిరసన సెగ మన దేశాన్ని కూడా తాకవచ్చునని కాంగ్రెస్ హెచ్చరిస్తోంది.



న్యూఢిల్లీ : కెన్యాలోని నైరోబీ విమానాశ్రయ నిర్వహణను అదానీ గ్రూప్ చేపట్టబోతోందన్న వార్తలపై ఆ దేశంలో చెలరేగుతున్న నిరసనలను కాంగ్రెస్ పార్టీ ప్రస్తావించింది. ఆ నిరసనలు భారత్‌పై కెన్యా ప్రజల ఆగ్రహానికి దారితీయవచ్చునని హెచ్చరించింది. కెన్యా రాజధాని నైరోబీలోని విమానాశ్రయ నిర్వహణను గౌతమ్ అదానీ నేతృత్వంలోని గ్రూప్ చేపట్టబోతోందంటూ వస్తున్న వార్తలపై కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ చెప్పారు. నైరోబీలో నిరసనలు మన దేశానికి ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన తెలిపారు. 'అదానీ గ్రూప్ ఛైర్‌పర్సన్ గౌతమ్ అదానీతో ప్రధాని నరేంద్ర మోడీకి ఉన్న స్నేహబంధం గురించి ప్రపంచం మొత్తానికీ తెలుసు' అని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో నిరసన ప్రదర్శనలు అంతిమంగా మన దేశానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆగ్రహంగా మారవచ్చునని ఆయన అన్నారు. మన విదేశాంగ విధానం పటిష్టవంతంగా ఉండడం చారిత్రకంగా మనకు బలమని జైరాం రమేష్ చెప్పారు. 'అయితే ఇవాళ అదానీ గ్రూపుతో ప్రధాని కుమ్మక్కు కావడంతో ఆ బలం సన్నగిల్లుతోంది. అంతర్జాతీయ వేదికలపై మన దేశానికి అసాధారణ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి' అని తెలిపారు.

ఏమిటీ ఒప్పందం?

కెన్యాలోని జోమో కెన్యట్టా అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధికి అక్కడి ప్రభుత్వం అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్‌తో ఒప్పందం చేసుకోబోతోందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గత నెల 19న సమ్మె ప్రారంభించాలని దేశంలోని ప్రధాన విమానయాన కార్మిక సంఘం నిర్ణయించింది. అయితే ఆ తర్వాత సమ్మెను వాయిదా వేసుకుంది. ఒప్పందానికి సంబంధించి తనకు ప్రభుత్వం అందజేసిన పత్రాలను పరిశీలించిన తర్వాతే సమ్మెపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. ఏడు రోజుల పాటు సమ్మె చేస్తానని కార్మిక సంఘం అంతకుముందు హెచ్చరించింది. ఈ ఒప్పందం కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతారని, కెన్యా యేతర కార్మికులు ఉద్యోగావకాశాలు పొందుతారని ఆ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

అబ్బే...అదేమీ లేదు : కెన్యా ప్రభుత్వం

అయితే ప్రభుత్వ వాదన మరోలా ఉంది. తానేమీ విమానాశ్రయాన్ని అమ్మడం లేదని చెబుతోంది. దేశంలోని అతి పెద్ద విమానాశ్రయ ఆధునీకరణ పనుల అప్పగింతపై ఇంకా ఒప్పందం ఏదీ కుదుర్చుకోలేదని తెలిపింది. కెన్యాలో 20 వేల మంది భారతీయులతో పాటు భారత సంతతికి చెందిన సుమారు 80 వేల మంది నివసిస్తున్నారని నైరోబీలోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. అదానీ ఎయిర్‌పోర్ట్ కంపెనీ ఇప్పటికే మన దేశంలో ముంబయి, తిరువనంతపురం, జైపూర్, గౌహతి సహ పలు విమానాశ్రయాలను నిర్వహిస్తోంది.

ప్రతిష్ట దెబ్బతింటోంది

ఇటీవలి సంవత్సరాల్లో అదానీ ప్రాజెక్టులపై బంగ్లాదేశ్, శ్రీలంకలో ఇలాంటి వివాదాలే చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ గుర్తు చేశారు. ఈ వివాదాలు దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించాయని, భారత పేరు ప్రతిష్టలను దెబ్బతీశాయని ఆయన తెలిపారు. జార్ఖండ్‌లో అదానీ పవర్‌కు చెందిన బొగ్గు ప్లాంటు నుండి విద్యుత్ కొనుగోలుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కుదుర్చుకున్నదని, అక్కడ పెద్ద ఎత్తున జరిగిన ఆందోళనకు ఇది కూడా కారణమేనని, ఆ ఆందోళన చివరికి షేక్ హసీనా ప్రభుత్వ పతనానికి దారితీసిందని ఆయన వివరించారు.

ఢాకాతో 'విద్యుత్' వివాదం

బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ కంపెనీ నుండి జరుగుతున్న విద్యుత్ ఎగుమతులు చాలా కాలంగా వివాదానికి కేంద్రంగా మారాయి. అదానీ కంపెనీ నుండి బంగ్లాదేశ్ అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తోంది. దీనిపై అక్కడి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సహేతుకంగా లేని ఒప్పందంపై దురుద్దేశపూరితంగా సంతకాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో 2017లో హసీనా నేతృత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ దేశానికి అదానీ గ్రూప్ సంస్థ విద్యుత్‌ను విక్రయించే ఒప్పందంపై సంతకాలు జరిగాయి. 2015 ఆగస్టులో బంగ్లాదేశ్, అదానీ గ్రూప్ మధ్య ఎంఓయూ కుదిరింది. ప్రధాని నరేంద్ర మోడీ ఢాకాలో పర్యటించిన కొద్ది కాలానికే ఇది జరగడం గమనార్హం. అదానీ గ్రూప్, హసీనా ప్రభుత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ప్రధాని మోడీకి ప్రత్యక్షంగా సంబంధం ఉన్నదా అని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి.

అయితే ఒప్పందాన్ని సవరించాలంటూ గత సంవత్సరం బంగ్లా పవర్ డెవలప్‌మెంట్ బోర్డు అదానీ కంపెనీకి లేఖ రాసింది.

ఆయన కోసం...

గత నెలలో హసీనా ప్రభుత్వం పతనమైన కొద్ది రోజుల తర్వాత విద్యుత్ ఎగుమతులకు సంబంధించి మోడీ ప్రభుత్వం తన మార్గదర్శకాలను సవరించింది. బంగ్లాదేశ్‌కు విక్రయించాల్సిన విద్యుత్‌ను మన దేశంలో అమ్ముకునేందుకు అదానీ పవర్‌కు వెసులుబాటు కల్పించింది. బంగ్లాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగా అక్కడికి విద్యుత్ సరఫరాలో అవాంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ సమస్య నుండి అదానీ పవర్‌ను గట్టెక్కించేందుకే ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందన్న విమర్శలు విన్పించాయి.

లంకతో 'ఇంధన' వివాదం

శ్రీలంకలోని మన్నార్ జిల్లాలో అదానీకి చెందిన పునరుద్పాదక ఇంధన ప్రాజెక్టులు కూడా వివాదంలో చిక్కుకున్నాయి. 2022లో లంక ప్రభుత్వంపై పెద్ద ఎత్తున చెలరేగిన నిరసనలకు ఈ వివాదం కూడా కారణమే. అదానీ గ్రూపునకు విద్యుత్ ప్రాజెక్టు కట్టబెట్టాలని 2022లో అప్పటి శ్రీలంక అధ్యక్షుడు గొటబాయ రాజపక్సపై మోడీ ఒత్తిడి తెచ్చారని లంక సీనియర్ అధికారి ఒకరు ఆరోపించారు. అయితే ఆ తర్వాత ఆయన ఆ ప్రకటనను ఉపసంహరించుకున్నారు. ఆరోపణలను శ్రీలంక అధికారులు కూడా తోసిపుచ్చారు.

ఇజ్రాయిల్‌కు ఆయుధాల ఎగుమతులు ఆపండి

కేంద్రానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సుప్రీంలో పిల్

న్యూఢిల్లీ : గాజాలో దాడులు కొనసాగుతున్న సమయంలో ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఇతర మిలటరీ పరికరాలు ఎగుమతి చేయడానికి భారత కంపెనీలకు ఇచ్చిన లైసెన్సులు, అనుమతులు రద్దు చేయాలని, కొత్త అనుమతులు లేదా లైసెన్సుల జారీని నిలిపి వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంలో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. రిటైర్డ్ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, మేథావులు, సామాజిక కార్యకర్తలు మొత్తంగా 11మంది ప్రముఖులు బుధవారం ఈ విషయమై సుప్రీంను ఆశ్రయించారు. న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, చెరియల్ డిసౌజాలు ఈ పిటిషన్ వేశారు. అంతర్జాతీయ చట్టాల కింద భారత్‌కు గల బాధ్యతలు, విధులను ఉల్లంఘించేలా, రాజ్యాంగంలోని 51సి అధికరణ కింద జీవించే హక్కు, సమానత్వపు హక్కులను అతిక్రమించేలా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా జరుగుతోందని ఆ పిటిషన్ పేర్కొంది. ఇలా అనుమతులు పొందిన కంపెనీల్లో అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్, రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ కంపెనీ, ఇంకా ఇతర ప్రైవేటు కంపెనీలు వున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ పాశవికంగా దాడులు కొనసాగిస్తున్న సమయంలో కూడా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఎగుమతి చేయడానికి భారతదేశంలో మూడు కంపెనీలకు అనుమతులు ఇచ్చారని ఆ పిటిషన్ పేర్కొంది. ద్వంద్వ ప్రయోజనాలకు ముఖ్యంగా మిలటరీ ప్రయోజనాలకు ఉపయోగించేందుకు ఆయుధాలు ఎగుమతి చేయడానికి అధికారం వున్న డిజిఎఫ్‌టి (విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్), డిడిపి(రక్షణ ఉత్పత్తి విభాగం) ఈ రెండింటిలో ఏదో ఒక దాన్నుండి లైసెన్సులు పొందారని ఆ పిటిషన్ పేర్కొంది. ఇజ్రాయిల్‌కు ఇప్పటికే ఎగుమతి అయిన ఆయుధాలను మారణ కాండకు ఉపయోగించకుండా వుండేలా, అంతర్జాతీయ మానవతా చట్టాలను అతిక్రమించకుండా వుండేలా చర్యలు తీసుకోవడానికి భారత్ తక్షణమే కృషి చేయాలని ఆ పిటిషన్ కోరింది.

మధ్యప్రదేశ్‌లో దారుణం

- మహిళపై సామూహిక లైంగికదాడి
- నగ్నంగా డ్యాన్స్ చేయాలంటూ బలవంతం

- బెల్టుతో ఇష్టం వచ్చినట్టు కొట్టిన దుర్మార్గులు
- ఐదుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- హైకోర్టు ఆదేశాలిచ్చిన 19 రోజులకు చర్యలు
- నిందితుల్లో ఒకరికి బీజేపీతో సంబంధాలు
- ఎఫ్ఐఆర్ దాఖలులో ఆలస్యానికి అధికార పార్టీ ఒత్తిడే కారణం
- ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపణలు



న్యూఢిల్లీ : దేశంలో చట్టాలు మారినా, నేరస్థులకు శిక్షలు పడినా దేశంలో మహిళలపై దారుణ ఘటనలు మాత్రం ఆగటం లేదు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఒక మహిళపై ఐదుగురు సామూహిక లైంగికదాడికి ఒడిగట్టారు. బాధితురాలిని నగ్నంగా డ్యాన్స్ చేయాలంటూ బలవంతం చేశారు. ఈ ఏడాది జూన్‌లో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన ఎఫ్ఐఆర్ ఇప్పుడు నమోదైంది. మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కదిలారు. సదరు బాధితురాలి ఫిర్యాదును 90 రోజుల్లోగా పరిష్కరించాలని న్యాయస్థానం ఆదేశించిన 19 రోజుల తర్వాత పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయటం గమనార్హం. సాక్ష్యాల ఆధారంగా ఈ కేసులో తగిన న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) అభినయ్ విశ్వకర్మ అన్నారు.

జూన్ 11న నిందితులు తనపై దారుణానికి ఒడిగట్టారని బాధితురాలు కనడియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందితులు తనను బలవంతంగా ఒక గోడౌన్‌కు తీసుకెళ్లారనీ, వారు అక్కడ తనపై పాశవిక చర్యకు దిగారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నది. తనను బెల్టుతో కొట్టారనీ, దాదాపు అర్ధగంట పాటు నగ్నంగా డ్యాన్స్ చేయాలంటూ బలవంతం చేశారని ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు వివరించింది. ఈ కేసు ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతున్నది. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య మాటల దాడి జరుగుతున్నది. ఎఫ్ఐఆర్ దాఖలు ఆలస్యానికి బీజేపీ నుంచి వచ్చిన ఒత్తిడే కారణమని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నీలభ్ శుక్లా ఆరోపించారు. నిందితుల్లో ఒకరికి బీజేపీతో సంబంధాలున్నాయని తెలిపారు.

అయితే, నిందితు లెవరైనా బాధితురాలికి బీజేపీ ప్రభుత్వంలో తప్పక న్యాయం జరుగుతుందని అధికార పార్టీ స్పందించింది. మణిపూర్, యూపీ, మధ్యప్రదేశ్.. ఇలా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై దారుణాలు పెరిగిపోతున్నాయని సామాజికవేత్తలు, మహిళా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేరాలను అదుపు చేసి, మహిళలకు భద్రతను కల్పించటంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలను కట్టడి చేయటంలో విఫలమవుతున్న బీజేపీ ప్రభుత్వాలు.. 'బేటీ బచావో, బేటీ పడావో' అని సందేశాలు ఇవ్వటం వరకు మాత్రమే పరిమితమవుతున్నాయని అంటున్నారు.

రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

మిగులు విద్యుత్ ఆదాయం వారికే...వంటగ్యాస్ బదులు సోలార్ సిలిండర్

వినూత్న ఆలోచనలు చేయండి : విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ అధికారుల్ని ఆదేశించారు. దీనికోసం కొండారెడ్డిపల్లెను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని, అక్కడి ఫలితాలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్‌శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, ఉత్తర, దక్షిణ డిస్కంల సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతుల్ని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. వారి అవసరాలకు ఉచితంగా కరెంటును వాడుకున్న తర్వాత, మిగులు విద్యుత్‌ను డిస్కంలు తీసుకొని, ఆ ఆదాయాన్ని రైతులకే ఇవ్వాలని చెప్పారు. అలాగే వంటగ్యాస్ సిలిండర్ స్థానంలో సోలార్ గ్యాస్ సిలిండర్ వినియోగం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని కోరారు. ఇప్పటికే సోలార్ కుక్కర్లు, సోలార్ ఓవెన్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. నీటిని వేడి చేయడానికి సోలార్ సిలిండర్లు వినియోగిస్తున్నారనీ, అలాంటప్పుడు వంటకు ఎందుకు వినియోగించుకోకూడదని ప్రశ్నించారు. దీనివల్ల ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన, పోషక విలువలు ఉన్న ఆహారం అందుతుందని చెప్పారు. దీని సాధ్యాసాధ్యాలపై తక్షణం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిపై మహిళా సంఘాలకు శిక్షణ అందించి వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు ప్రోత్సహించాలని చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ బిజినెస్ హబ్‌గా మారబోతున్నదనీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దీనికోసం ఐటీ, పరిశ్రమల శాఖలతో సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమేణా సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ, వివిధ ప్రభుత్వ శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుదుత్పత్తికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుదుత్పత్తికి చర్యలు చేపట్టాలనీ, ఏటా 40వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సంస్థల్లో దుబారాను తగ్గించాలని సూచించారు. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారచర్యలు చేపట్టాలనీ, నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ సరఫరా విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోవద్దని హెచ్చరించారు.



పునరుద్ధరణ వేగవంతం చేయండి

విద్యుత్‌శాఖ మంత్రి భట్టి

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన సచివాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద ముంపు ప్రాంతాల్లో జరిగిన నష్టం, వాటి పునరుద్ధరణ పనులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది సాహసోపేతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో భద్రతా చర్యల విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి, త్వరగా నివేదిక ఇవ్వాలని కోరారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పెన్షన్ నిల్

హిమాచల్‌ప్రదేశ్‌లో బిల్లుకు ఆమోదం

సిమ్లా: పార్టీ ఫిరాయింపులపై హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీలు మారిన ఎమ్మెల్యేలకు పెన్షన్ సదుపాయాన్ని నిలిపివేయనుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ బుధవారం ఆమోదం తెలిపింది. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న ఎమ్మెల్యేలకు ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫిరాయింపులను అరికట్టేందుకు హిమాచల్‌ప్రదేశ్ శాసనసభ (సభ్యుల పింఛన్లు, అలవెన్సులు) సవరణ బిల్లు - 2024ను రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం బుధవారం ఓటింగ్ నిర్వహించి ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. "ఏదైనా ఒక సమయంలో ఫిరాయింపు నిరోధక చట్టం కింద అనర్హత వేటును ఎదుర్కొన్న శాసనసభ్యులు ఇకపై పింఛను పొందే వెసులుబాటు ఉండదు" అని ఈ బిల్లులో పేర్కొన్నారు.

హిమాచల్‌ప్రదేశ్ చట్టాల ప్రకారం.. ఐదేళ్ల కాలం పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన వారికి నెలకు రూ.36వేల పింఛను ఇస్తున్నారు. ఐదేళ్లకు మించి పదవీకాలం ఉన్న ఎమ్మెల్యేలకు ప్రతి ఏడాదికి రూ.వెయ్యి చొప్పున అదనంగా పెన్షన్ అందజేస్తున్నారు.

రైల్వే ట్రాక్‌మెన్‌కు ఆదరణ కరవు..

రాహుల్ గాంధీ విమర్శ



న్యూఢిల్లీ: భారతీయ రైల్వేల్లో అత్యంత నిరాదరణకు గురవుతున్న ఉద్యోగులు ట్రాక్‌మెన్ అని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. వీరు కష్టపడి పనిచేయడం వల్లే కోట్ల మంది సురక్షితంగా రైళ్లలో ప్రయాణం చేయగలుగుతున్నారని చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు. ఇటీవల ఢిల్లీ కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌మెన్‌తో తాను ముచ్చటించినప్పటి వీడియోనూ ఆయన పోస్ట్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఈ శ్రమజీవులు నిత్యం 35 కిలోల సాధన సంపత్తిని మోసుకుంటూ 8-10 కిలోమీటర్ల దూరంపాటు పట్టాల వెంబడి నడక సాగిస్తారని చెప్పారు. "మెరుగైన పోస్టుల సాధన కోసం డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసే అవకాశం రైల్వేలో ఇతర ఉద్యోగులకు ఉంటోంది. ట్రాక్‌మెన్‌కు ఆ వెసులుబాటు కల్పించడంలేదు. ప్రమాదాల కారణంగా ఏటా దాదాపు 550 మంది ట్రాక్‌మెన్ ప్రాణాలు కోల్పోతున్నారు. వీరి భద్రతకు సరైన ఏర్పాట్లు చేయకపోవడమే ఇందుకు కారణం. వారి ప్రధాన డిమాండ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలకించాల్సిందే" అని రాహుల్ పేర్కొన్నారు.

వైద్యులకు మెరుగైన భద్రత కల్పించాలి

కేంద్ర రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలి:

గవర్నర్‌కు నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యులకు ఆస్పత్రుల్లో మెరుగైన భద్రతా చర్యలు కల్పించాల్సిన అవసరముందని నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ (ఎన్ఎంవో) కోరింది. కేంద్ర రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఎన్ఎంవో అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు గుండ్లూరు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు రామకృష్ణ కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యుల సంరక్షణ, భద్రతకు ముప్పు పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం ఘటన ఆందోళనకరమని తెలిపారు.

వైద్య వృత్తిలో ఉన్న వారిని రక్షించడానికి మెరుగైన రక్షణ చర్యలు తీసుకోవాలనీ, సమగ్ర చట్టం తేవాలని కోరారు. సుప్రీంకోర్టు పరిస్థితిని గమనించి పది మంది సభ్యులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఆరోగ్య భద్రతపై రాష్ట్ర టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆస్పత్రుల్లో పటిష్టమైన సెక్యూరిటీలను నియమించాలని సూచించారు. భద్రతా ఆడిట్‌లను నిర్వహించాలని తెలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని కోరారు. మెడికోలకు చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్యులపై హింసాత్మక చర్యలకు పాల్పడినపుడు నిందితులపై విచారణను వేగవంతం చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాచైతన్య ప్రచారాలను నిర్వహించాలని సూచించారు.

అన్నదానం ఆకలిని తీరిస్తే.. అక్షర జ్ఞానం
అజ్ఞానాన్ని తొలగిస్తుంది -సర్వేపల్లి రాధాకృష్ణన్

సంపాదకీయం

కేంద్రం సాయమేది!?



భారీవర్షాలు తెలుగు రాష్ట్రాలను వణికించాయి. మరోసారి తెలంగాణ ఆగమాగమైంది. వ్యవస్థలన్నీ స్తంభించాయి. బాధితుల ఆక్రందనలు మిన్నంటాయి. గతం నుంచి సర్కారు గుణపాఠాలు నేర్వక, మళ్లీ బాధితులు సామాన్య ప్రజలే అయ్యారు. ఇప్పుడూ నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లోనూ ఇలాంటి విపత్తులే రాష్ట్రాన్ని కబలిస్తాయి. 22 జిల్లాల్లోని 173 మండలాలు వరద బురదలో తేలియాడుతుండటం చేదునిజం. కాంగ్రెస్ సర్కారు తక్షణ సాయం కింద రూ.5500 కోట్లు ఇవ్వాలని మోడీ సర్కారును కోరింది. విషయం తెలిసి ఆగమేఘాల మీద తెలుగు ముఖ్య మంత్రులతో మాట్లాడిన మన ప్రధాని, మాటలకే పరిమితమయ్యారు. సాయం కోసం ఇరు రాష్ట్రాలు చేతులు చాచి ఆరు రోజులవుతున్నా, దమ్మిడి విదల్చలేదు.

నిరంతరం నీతివాక్యాలు చెప్పే నాగ్‌పూర్ వారసులకు వరద బాధితుల ఆర్తనాదాలు వినిపించడం లేదేమో! దక్షిణ, ఉత్తర, ఈశాన్య భారతంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు అసోం, మిజోరం, త్రిపుర, గుజరాత్,మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ ఇటీవల వర్షాలు, వరదలకు అతలాకుతలమయ్యాయి. ఒక్క గుజరాత్‌కు మాత్రమే యుద్ధప్రాతిపదికన ఇంటర్ మినిస్టీరియల్ కేంద్ర బృందాన్ని (ఐఎంసీటీ) పంపిన మోడీ, మిగతా రాష్ట్రాలను అలక్ష్యం చేస్తున్నారు. కొండ చరియలు విరిగిపడి భారీ విపత్తునకు లోనైన కేరళకు వెళ్లిన ప్రధాని మోడీ, తక్షణ సాయం కింద రూ.వెయ్యి కోట్లు ఇవ్వాలన్న సీఎం పినరయ్ విజయన్ విజ్ఞప్తిని పెడ చెవినపెట్టారు. కోవిడ్‌తో పాటు కనివిని ఎరగని రీతిలో వరదలను పక్కాగా ఎదుర్కొన్న సీపీఐ(ఎం) పాలిత రాష్ట్రం కేరళం. గల్ఫ్ నుంచి కేరళకు వచ్చిన రూ.700 కోట్లను మానవత్వాన్ని మరిచి కేవలం రాజకీయాల కోసమే అడ్డుకున్న ఘనత బీజేపీదే.

సమాఖ్య వ్యవస్థను తుంగలో తొక్కిన కేంద్ర సర్కారు విధానాలను అడ్డుకోవాల్సినవే. రాష్ట్రాల నుంచి వరద నష్టాల నివేదికలు అందిన తర్వాతే ఐఎంసీటీ బృందాలు గతంలో బాధిత ప్రాంతాలకు వెళ్లేవి. కొత్త చట్టం మేరకు విపత్తు జరిగిన వెంటనే రాష్ట్రాల్లో పర్యటించి, అక్కడికక్కడ పరిస్థితులు, నష్టాలను అంచనా వేసి కేంద్రానికి నివేదిక లివ్వాలి. ఇప్పుడా హడావిడి కేవలం గుజరాత్‌లో తప్ప మరే రాష్ట్రంలోనూ కనిపించదు. తెలంగాణ సీఎం రేవంత్ లేఖ రాసినా, ఒక్క ఐఎంసీటీ బృందం రాష్ట్రం గడపతొక్కక పోవడం 'మోషా'ల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తున్నది. అలాగే గుజరాత్‌లో ప్రధాని మోడీ స్వయంగా అక్కడి ముఖ్య మంత్రిలా వరద పరిస్థితులను సమీక్షిస్తూ పర్యవేక్షిస్తున్నారు. మరి రాజ్యాంగం మాటేంటి? అది చెప్పే సమానత్వం సంగతేంటి? అవసరమైతే రాష్ట్రాలకు హెలికాప్టర్లను పంపిస్తామన్న మోడీ మాటలు గాలి కబుర్లే అయ్యాయి. మాటలు కోటలు దాటుతున్నా, చేతలు గడప దాటడం లేదు. ప్రధానికి తరచూ కోరస్ చేప్పే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, అదనపు నిధులను సాధించకుండా ప్రస్తు తం ఉన్న నిధు లను వాడుకోవాలని ఉచిత సలహా పడేయడం విడ్డూరం. ఇదిలావుంటే, వరద పరిస్థితి వివరాలతో పాటు వివిధ రికార్డులు, డాక్యుమెంట్లు పంపాలంటూ కేంద్రం, చాంతాడంతా లేఖను రాష్ట్రానికి పంపడం గమనార్హం.

కన్నీటి సంద్రమైన రాష్ట్రం ముఖచిత్రాన్ని, బాధితుల హాహాకారాలను వినేందుకు, చూసేందుకు మోడీకి మన సొప్పడం లేదు కాబోలు.జాతీయ విపత్తు నిర్వహణా చట్టం,2005తో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ ఏర్పాటయ్యాయి. ఆ చట్టంలోని సెక్షన్ 48(1)(ఏ) ప్రకారం ఈ సంస్థలకు విపత్తుల సమర్థ నిర్వహణకుగాను కనీస నిధులను ఇవ్వ కుండా కేంద్రం నిర్వీర్యం చేస్తున్నది.14వ, 15వ ఆర్థిక సంఘాలూ ప్రకృతి విపత్తుల్లో రాష్ట్రాలకు అండగా నిలబడి ఆర్థికసాయం చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అని నొక్కిచెప్పాయి.80:20 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్రాలు భరించాలని స్పష్టం చేశాయి. మరి ఇది అమలవుతోందా? తాను రూపొందించిన చట్టాన్ని తానే ఉల్లంఘిస్తున్నది.అది బీజేపీకే సిగ్గుచేటు.

కోవిడ్‌లో తెలంగాణ అల్లాడుతూ రూ.11,092 కోట్లు సాయం అర్థిస్తే, కేంద్రం రెండు దఫాలుగా రూ. 673.5 కోట్లిచ్చి చేతులు దులుపుకుంది. 2020లోనూ వరదలకులోనై రూ.9,400 కోట్లు అడిగితే, అప్పుడూ నిరాశే మిగిల్చింది. అదే బీజేపీ పాలిత రాష్ట్రాలకు వేలకోట్లు కుమ్మరించిన మాట వాస్తవం కాదా? ఇది బీజేపీ కుత్సిత రాజకీయాలకు మచ్చుతునక. విపత్తు సమయాల్లో కేంద్ర, రాష్ట్రాలు సమన్వయం చేసుకోవాలి. రాజకీయపార్టీలూ సంయమనం పాటించాలి. అంతా ఉమ్మడిగా ఒక పట్టుపట్టి వరద బాధితులను గట్టెక్కించాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు అంటూ నీతులు చేప్పే బీఆర్‌ఎస్, ఇప్పుడు బురద రాజకీయాలకు తెగబడటం సముచితం కాదు. ప్రజలు, బాధితులు గమనిస్తున్నారు. బాధల్లో ఉన్నవారిని అక్కునచేర్చుకోవాలి. బాధ్యతగా భరోసానివ్వాలి.బాధితుల నిస్సహాయతను అవకాశంగా తీసుకుంటే, అధ:పాతాళానికి తొక్కేరోజులు స్థానిక సంస్థల ఎన్నికల రూపేణా ముందరే ఉన్నాయనే సంగతిని ఇరుపార్టీలూ మరవకూడదు.

విపత్తు సమయాల్లో కేంద్ర, రాష్ట్రాలు సమన్వయం చేసుకోవాలి. రాజకీయపార్టీలూ సంయమనం పాటించాలి. అంతా ఉమ్మడిగా ఒక పట్టుపట్టి వరద బాధితులను గట్టెక్కించాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు అంటూ నీతులు చేప్పే బీఆర్‌ఎస్, ఇప్పుడు బురద రాజకీయాలకు తెగబడటం సముచితం కాదు. ప్రజలు, బాధితులు గమనిస్తున్నారు. బాధల్లో ఉన్నవారిని అక్కునచేర్చుకోవాలి. బాధ్యతగా భరోసానివ్వాలి. బాధితుల నిస్స హాయతను అవ కాశంగా తీసుకుంటే,అధ:పాతాళానికి తొక్కేరోజులు స్థానిక సంస్థల ఎన్నికల రూపేణా ముందరే ఉన్నాయనే సంగతిని ఇరుపార్టీలూ మరవకూడదు.

ఇక్కడ ఎలన్‌మస్క్‌లున్నాయి జాగ్రత్త!



కర్లపాలెం భాస్కరరావు
9676457732

"ఇదిగో మిస్టర్ ప్రైమ్ మినిస్టర్...స్టార్మర్, మన బ్రిటన్ ఈ జాత్యాహంకార, వర్ణవివక్ష అల్లర్ల నుంచి బయటపడాలంటే ముందు నువ్వు ఎలన్‌మస్క్ వెంటపడు. జైల్లో వేయ్." అని గార్డియన్ పత్రికలో ఒక వ్యాసకర్త బ్రిటిష్ ప్రధానికి సలహా ఇచ్చాడు. బ్రిటన్‌లో కొద్ది కాలంగా, మరీ ముఖ్యంగా అక్కడ పార్లమెంట్ ఎన్నికల్లో మితవాదులు ఓడిపోయి లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చి స్టార్మర్ ప్రధానమంత్రి అయిన తర్వాత అనేక నగరాలలో ఈ జాత్యాహంకార, వర్ణ వివక్షత అల్లర్లు చెలరేగాయి.

అయితే ఈ అల్లర్లకు అమెరికాలో ఉండే ఎలన్ మస్క్‌కు సంబంధం ఏమిటి?

"వెనిజులాలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వామపక్ష ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రతిపక్షం, మాదకద్రవ్యాల మాఫియాతో కలిసి ఎలన్ మస్క్ కుట్ర చేస్తున్నాడు. అతని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ను పదిరోజులు వెనిజులా దేశంనుండి బహిష్కరిస్తున్నాను" అని ఆ దేశాధ్యక్షుడు నికొలస్ మదురో అన్నాడు. ఇటీవల జరిగిన వెనిజులా ఎన్నికల్లో మదురో మూడో సారి వామపక్ష అభ్యర్థిగా నిలబడి విజయం సాధించాడు.అయితే, అమెరికా పౌరుడైన ఎలన్‌మస్క్‌కు వెనిజులాలో వామపక్ష నేత మదురో గెలుపు నచ్చకపోవటం ఎందుకు?

ఎలన్ మస్క్ ప్రపంచంలోని అత్యంత ధనికుల్లో రెండోవాడు. టెస్లా కార్ల కంపెనీ అధిపతి. తన వ్యాపార సామ్రాజ్యాన్ని అంతరిక్షానికి కూడా పాకించాలనుకునే తెంపరి. ఈ వ్యాపారవేత్త 2023 జూలైలో పిట్ట గుర్తు ఉన్న 'ట్విట్టర్'ను 44 బిలియన్ డాలర్లకు(అంటే 4400 కోట్ల డాలర్లకు) కొనుక్కున్నాడు. పిట్ట గుర్తును కాస్తా 'ఎక్స్'గా మార్చాడు. ఇది ఎలన్ మస్క్ వ్యాపార విస్తరణలో భాగంగా చేసివుంటే ఇబ్బందేం లేదు. కానీ ట్విట్టర్ ఒక సామాజిక మాధ్యమం. దీని ద్వారా రోజుకి కొన్ని వేలకోట్ల సందేశాలు ప్రపంచమంతటా వెదజల్లబడుతుంటాయి. అందుకు కూడా ఎవరు అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు.

అయితే, ఈ ట్విట్టరే అనేక విద్వేష సందేశాలకు, విధ్వంసకర ఆలోచనలకు వేదిక అయింది. ఈ కారణం చేతనే గార్డియన్ వ్యాసకర్త బ్రిటీష్ ప్రధానికి అటువంటి సలహా ఇవ్వటం జరిగింది. వెనిజులా అధ్యక్షుడు మదురో స్వల్పకాలం అయినా, తన దేశం 'ఎక్స్' నుంచి గెంటడం జరిగింది.వాక్ స్వాతంత్ర్యానికి ఛాంపియన్‌గా మస్క్ చెప్పుకుంటాడు. ట్విట్టర్‌ను ఆ పద్ధతిలోనే నడుపుతానని అంటాడు. కానీ, ఎలన్ మస్క్ ఎటువంటివవాడు? ద్వేషం, వర్ణవివక్షత, జాత్యాహంకారం, మితవాదం, మతవాదం, విప్లవప్రతిఘాతం, కార్మికవర్గ వ్యతిరేకత ఒకే చోట పోగేసి తయారు చేసిన మానవరూపానికి నకలు అని చెప్తే సరిపోతుంది.

ట్విట్టర్‌ను స్వాధీనం చేసుకున్న వెంటనే అందులో పనిచేసే 9500 మంది ఉద్యోగులకు హెచ్చరికలు జారీ చేసాడు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేయాలి, లేని పక్షంలో ఉద్వాసన తప్పదనీ, తన దగ్గర కొలువు చేయటం ఆషామాషి కాదని ఎలన్‌మస్క్ బహిరంగంగానే ప్రకటించాడు. అయితే, ఉద్యోగుల పనితీరును పరిశీలించ కుండానే, కేవలం ఈమెయిల్ ద్వారా అందులో నుంచి 8వేల మందికి ఉద్వాసనపలికాడు. తన దగ్గరే కాదు, ప్రపంచంలోని కార్మికులం దరూ వారానికి 80గంటలు పని చేయాలంటాడు. ఈ విషయంలో ఇన్ఫోసిస్ నారాయణమూర్తికి మస్క్ అన్న అనిపించాడు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం పనిగంటలు 14కు పెంచాలని ప్రయత్నించి, ప్రజల నుంచి వ్యతిరేకత రావటంతో వెనక్కి తగ్గటం మనం చూశాం.అంతేకాదు, ఎలన్‌మస్క్ వాక్ స్వాతంత్ర్యం చెప్పే హితబోధ కొంగజపం లాంటిది.మస్క్ దృష్టిలో వాక్ స్వాతంత్ర్యం అంటే విద్వేష ప్రచారాన్ని యథేచ్ఛగా సాగనివ్వటమే.

ట్విట్టర్ పిట్టగుర్తుగా ఉన్నప్పుడే విద్వేష సందేశాలను కొన్ని గ్రూపులు, వ్యక్తులు పోస్టు చేస్తుండేవారు, పంచుకుంటుండేవారు. అయితే వాటి మీద ఎంతో కొంత తనిఖీ ఉండి, ఆ పోస్టులను తొలగించడం, అటువంటి విద్వేష సందేశాలు గుప్పించేవారిని ట్విట్టర్ నుంచి సస్పెండ్ చేయడమో, లేక నిషేధించ డమో జరిగేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఉదాహరణకు, ట్విట్టర్ ఎలన్ మస్క్ కిందకు రాకముందు బ్రిటన్‌లో శరణార్థులుగా వచ్చినవారిని వ్యతిరేకిస్తూ, వర్ణ వివక్షతను ప్రోత్సహిస్తూ విద్వేష సందేశాలు పెట్టే హాప్ కిన్స్, టమ్మి రాబిన్సన్ అనే ఇద్దరిని ట్విట్టర్ శాశ్వతంగా నిషేధించింది. కానీ, తర్వాత ఆ ఇద్దరినీ ట్విట్టర్ తన అధీనంలోకి వచ్చిన తరువాత ఎలన్‌మస్క్ ఆ ఇద్దరిపై నిషేధం తొలగించి పోస్టులు పెట్టటానికి అనుమతించాడు. ఆ ఇద్దరు ఇప్పుడు మస్క్‌కి ట్విట్టర్‌లో కృతజ్ఞతలు చెప్పటమే కాకుండా, తమ విద్వేష సందేశాలు పోస్ట్ చేయటం మరింత ఉధృతం చేశారు.

వాస్తవంలో నిజం ఎప్పుడూ ద్వేషాన్ని పెంచదు, ఆలోచన కలిగిస్తుంది. అయితే ప్రజల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలనుకునే వారికి అబద్ధాలు, అర్థసత్యాలు, వక్రీకరణల అవసరం వుంది. 'తాను తవ్విన గోతిలో తానే పడ్డట్టు' ఎలన్ మస్క్‌కి సైతం ఈ అనుభవం కలగకపోలేదు. కళ్లెం లేని లాంటివి ట్విట్టర్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్‌లు.

బ్రిటన్‌లో, కడుపు చేతపట్టుకొని శరణార్థులుగా వచ్చిన వారిపై, శరీరరంగు బేధం వున్నవారిపై, ముస్లిం మైనార్టీలపై మితవాద గ్రూపులు దాడులు చేస్తున్నాయి. అటువంటి వారిని అరెస్టు చేసి ఫాక్ లాండ్‌లోని ఖైదీల శిబిరానికి తరలించనున్నారని బ్రిటన్ టెలిగ్రాఫ్ పత్రిక ఒక వార్తగా రాసింది. కానీ నిజానికి అది ఒక అబద్ధపు వార్త. అటువంటి వార్తను తాము ప్రచురించనేలేదని, అదొక ఫేక్ అని టెలిగ్రాఫ్ పత్రిక పేర్కొంది. ఇందులో నిజం ఏమిటంటే టెలిగ్రాఫ్ పత్రికలోనే పనిచేసే సీనియర్ జర్నలిస్టు ఆ పత్రిక స్టైల్‌లోనే ఈ వార్తను దుర్బుద్ధితో తయారుచేసి ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ఈ ఫేక్‌ను మస్క్ షేర్ చేశాడు. 20కోట్ల మంది ఫాలోవర్స్ కలిగివున్న ఎలన్ మస్క్ తప్పు గ్రహించి, దాన్ని 30 నిమిషాల తర్వాత తొలగించే లోపలే అది 20 లక్షల మందికి చేరింది. జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే ఎలన్ మాస్క్ ఎందుకు ఈ వార్తను షేర్ చేశాడు? ఎందుకంటే అది తన వైఖరికి అనుకూలంగా ఉంది కాబట్టి. బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి రావటం మస్క్‌కి ఇష్టం లేదు. పనిగట్టుగని బ్రిటన్ లేబర్ పార్టీ ప్రభుత్వంపై ఎలన్‌మస్క్ దుష్ప్రచారానికి దిగుతున్నాడు. మితవాదులకు కొమ్ముకాస్తూ 'బ్రిటన్‌లో అంతర్యుద్ధం తప్పదు' అంటూ మస్క్ ట్వీట్ చేశాడంటే ఏమనుకోవాలి?

అమెరికా ఎన్నికల్లో కూడా ట్రంప్‌కు మద్దతుగా మస్క్ ట్విట్టర్‌ని వాడుతున్నాడు. కమలా హారిస్‌కు వ్యతిరేకంగా కత్తికట్టి రంగంలోకి దిగాడు. ధరల పెరుగుదలపై, వలసలపై, సొంతింళ్ల కోసం మధ్యతరగతి పడుతున్న బాధలపై, ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులపై ఆమె సానుభూతి చూపించడం పాపమైంది. ఆమె కమ్యూనిస్ట్ అనే ప్రచారంతో మొదలు పెట్టి, అసందర్భంగా ఆమె పుట్టుపూర్వోత్తరాల గురించి మాట్లాడే వారికి ట్విట్టర్‌ను వేదిక చేశాడు. ఆమెకు మద్దతుగా వుండే ఓటర్లను ట్రంపు వైపు లాగడానికి శాయశక్తుల కృషి చేస్తున్నాడు. 2020 అమెరికా ఎన్నికల్లో ఇదే ట్రంప్ పరాజయ పరాభవాన్ని భరించలేక ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడానికి 'క్యాపిటల్ హిల్స్' మీదకి తన సానుభూతిపరులను ఎగదోసిన విషయాన్ని 'ప్రజాస్వామ్య వాది' ఎలన్ మస్క్ సానుకూలంగా మరచిపోయాడు.



అమెరికా ఎన్నికల్లో కూడా ట్రంప్‌కు మద్దతుగా మస్క్ ట్విట్టర్‌ని వాడుతున్నాడు. కమలా హారిస్‌కు వ్యతిరేకంగా కత్తికట్టి రంగంలోకి దిగాడు. ధరల పెరుగుదలపై, వలసలపై, సొంతింళ్ల కోసం మధ్యతరగతి పడుతున్న బాధలపై, ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న దాడులపై ఆమె సానుభూతి చూపించడం పాపమైంది. ఆమె కమ్యూనిస్ట్ అనే ప్రచారంతో మొదలుపెట్టి, అసందర్భంగా ఆమె పుట్టుపూర్వోత్తరాల గురించి మాట్లాడే వారికి ట్విట్టర్‌ను వేదిక చేశాడు. ఆమెకు మద్దతుగా వుండే ఓటర్లను ట్రంపు వైపు లాగడానికి శాయశక్తుల కృషి చేస్తున్నాడు. 2020 అమెరికా ఎన్నికల్లో ఇదే ట్రంప్ పరాజయ పరాభవాన్ని భరించలేక ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడానికి 'క్యాపిటల్ హిల్స్' మీదకి తన సానుభూతిపరులను ఎగదోసిన విషయాన్ని 'ప్రజాస్వామ్యవాది' ఎలన్ మస్క్ సానుకూలంగా మరచిపోయాడు.

బ్రెజిల్ విషయంలోనూ ఎలన్‌మస్క్‌ది ఇదే వైఖరి. 2022 ఎన్నికలలో బ్రెజిల్ ప్రజలు,అధికారమదంతో నిరంకుశంగా పాలించిన బోల్స్ నారోను ఓడించి వామపక్షానికి చెందిన లూలా డా సిల్వాను గెలిపించుకున్నారు. పరిపాలనలో బోల్స్‌నారో చేసిన ఘోర తప్పిదాలపై అనేక కేసులు అక్కడి సుప్రీంకోర్టు ముందు విచారణలో వున్నాయి. వాటిల్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులను వేధించి, బెదిరించిన కేసులు కూడా వున్నాయి. ట్విట్టర్ 'ఎక్స్'లో బోల్స్‌నారో అనుచరులు అనేక అబద్ధాలు ప్రచారంలో పెట్టి ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుండటంతో దాదాపు అటువంటి 200 ట్విట్టర్ అకౌంట్లు మూసివేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఎలన్ మస్క్ బేఖాతరు చేయటమే కాక, కోర్టు ఆదేశాలను పట్టించుకోనని బహిరంగంగా ప్రకటించాడు. దాంతో సుప్రీంకోర్టు జడ్జి అలెగ్జాండర్ డి మోరిస్ ట్విట్టర్ బ్రెజిల్ సార్వభౌమాధికారాన్ని అగౌరవపరుస్తున్నదని, విద్వేషాలు రగిల్చే సందేశాలు వ్యాప్తి చేస్తున్నదని, అందుచేత 24 గంటలలో కోర్టు ఆదేశాలను అమలు చేయాలని లేనిపక్షంలో ట్విట్టర్ తరుపున బ్రెజిల్‌లో వున్న లీగల్ ప్రతినిధిని అరెస్టు చేయటానికి ఆదేశిస్తానని హెచ్చరించాడు. దాంతో తప్పని పరిస్థితులలో బ్రెజిల్‌లో వున్న ట్విట్టర్ కార్యాలయాన్ని మూసివేస్తున్నానని, అయినా బ్రెజిల్ ప్రజలకు ట్విట్టర్ సేవలు కొనసాగిస్తానని ప్రకటించాడు. అంతేకాక సుప్రీం కోర్టు జడ్జి మోరిస్‌పై కూడా 'ఎక్స్'లో దాడి చేశాడు.అంటే ట్విట్టర్ బ్రెజిల్ న్యాయ పరిధిలోకి రాకుండా చూసుకుంటూ, మరోవైపు ప్రభుత్వం పై రెచ్చగొట్టే సందేశాలు ప్రజలకు అందించటం మానడన్నమాట. ఈ అతి తెలివిని గమనించిన బ్రెజిల్ సుప్రీంకోర్ట్ 24 గంటల్లో ట్విట్టర్ న్యాయ ప్రతినిధిని నియమించాలని, లేనిపక్షంలో ట్విట్టర్ సేవలు మొత్తం బంద్ చేసుకోవాలని హెచ్చరించింది.

జర్మనీలోని బ్రాండెన్ బర్గ్‌లో టెస్లా కార్ల ఫ్యాక్టరీని విస్తరణకు 813 ఎకరాల్లో ఐదు లక్షల చెట్లను నరికించి, పర్యావరణానికి ప్రమాదం తెచ్చిపెట్టాడు ఎలన్ మస్క్. దీనిని వ్యతిరేకించిన పర్యావరణ కార్యకర్తలు ఫ్యాక్టరీ ఎదుట నిరసనకు దిగారు. ఫ్యాక్టరీలోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించారు. ఆ సందర్భంలో ఎలన్‌మస్క్ ఇచ్చిన ట్వీట్ ఏమిటో తెలుసా?" పోలీసులు అంత తేలికగా వామపక్ష నిరసనకారులను ఎందుకు వదిలేశారు? " అని. దీనిని బట్టి ఎలన్ మస్క్ ఎటువంటి వ్యక్తో, 'ఎక్స్'తో సహా సోషల్ మీడియా ఎవరికోసమో అర్థం చేసుకోవచ్చు.


మనదేశంలో కూడా మైనార్టీ వ్యతిరేక మతతత్వ విద్వేష ప్రచారాలకు 'ఎక్స్' వేదికగా వున్న తెలిసిందే. ట్విట్టర్ దీనికి ఉపయోగపడుతుంటే, వాట్సాప్ గ్రూపులు మతోన్మాదులను రోడ్లమీద పోగేసి, మైనార్టీ మతస్తులను వేధించటానికి ఉపయోగ పడుతున్నది. ఈ సోషల్ మీడియాను ప్రజలు, దేశభక్తులు, అభ్యుదయవాదులు అప్రమత్తతతో గమనించాల్సిన అవసరం ఏర్పడ్డది. ముఖ్యంగా మనదేశంలో మితవాద, మతవాద రాజకీయ పార్టీలు ఐటీ సెల్స్ పేరుమీద విభాగాలను ఏర్పరిచి తమకు అనుకూలంగా ఉండే భావోద్రేకాలను రెచ్చగొట్టి సమాజంలో సామరస్యానికి శాంతికి విఘాతం కలిగిస్తున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రాబోయే రోజుల్లో ప్రపంచానికి పెనుముప్పుగా తయారు కాబోతున్నదని సాంకేతిక శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తుండగా, సోషల్ మీడియా ఇప్పటికే ఆ ప్రమాదాన్ని తెచ్చి పెట్టింది. గుత్త పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నంతవరకు ఈ సామాజిక మాధ్యమాలు సామాన్య ప్రజలకు కొద్దిగా కూడా ఉపయోగపడవు అనేది సత్యం. నిజానికి ప్రింట్ వార్తాపత్రికలకు సోషల్ మీడియా ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదు, కాబోదు.

మనదేశంలో కూడా మైనార్టీ వ్యతిరేక మతతత్వ విద్వేష ప్రచారాలకు 'ఎక్స్' వేదికగా వున్న తెలిసిందే. ట్విట్టర్ దీనికి ఉపయోగపడుతుంటే, వాట్సాప్ గ్రూపులు మతోన్మాదులను రోడ్లమీద పోగేసి , మైనార్టీ మతస్తులను వేధించటానికి ఉపయోగపడుతున్నది. ఈ సోషల్ మీడియాను ప్రజలు, దేశభక్తులు, అభ్యుదయవాదులు అప్రమత్తతతో గమనించాల్సిన అవసరం ఏర్పడ్డది. ముఖ్యంగా మనదేశంలో మితవాద, మతవాద రాజకీయ పార్టీలు ఐటీ సెల్స్ పేరుమీద విభాగాలను ఏర్పరిచి తమకు అనుకూలంగా ఉండే భావోద్రేకాలను రెచ్చగొట్టి సమాజంలో సామ రస్యానికి శాంతికి విఘాతం కలిగిస్తున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రాబోయే రోజుల్లో ప్రపంచానికి పెనుముప్పుగా తయారు కాబోతున్నదని సాంకేతిక శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తుండగా, సోషల్ మీడియా ఇప్పటికే ఆ ప్రమాదాన్ని తెచ్చి పెట్టింది.

అయ్యో..సారూ..!

అక్కడ చినుకు చుక్క
కన్నీటి చుక్కని
తనలో కలిపేసుకుంది
కొన్ని జీవితాలను
సంద్రంలో నెట్టేసింది
పట్నం చెరువైనాక
గుండె తరుక్కుపోయింది
అయ్యో సారూ
కాస్త ఒడ్డుకేయండ్రి

ఇండ్లన్నీ తారుమారై
వీధులన్నీ వాగులై
విధి వెక్కిరించింది
చెట్టు కొమ్మలే
ఆపన్నహస్తాలయ్యాక
నాడి ఆడటం మొదలెట్టింది



ఆకలి మంటల్లో
పేగులు కాలిపోతాంటే
శరీర బడలిక
సదలిపోతాంది సారూ

కూకున్న కాడనే
ముడుచుక్కూర్చున్నాం
పిల్ల పాప ముసలి ముతకా
తెగిపోయిన బంధాలన్నీ
తారుమారైనాక
ఉదరపు కోతల బాధలో
ఆకలి చచ్చిపోయింది
బదుగు జీవనాలన్నీ
బురద మడుగుల్లో
ఇరుక్కుపోయినాక
కునుకు కరువైంది సారూ

అయ్యో సారూ
మునిగిన మేడలకేసి చూస్తూ
మూర్ఛపోకండ్రి
కూలిన పేద మిద్దెల గోడు
ఆకలి రోదన పోరుని
కూసింతైనా సూడండ్రి
గట్టున పడేయండ్రి

- నరెద్దుల రాజారెడ్డి
సెల్: 9666016636

పౌర సమాజం-గురువు ప్రాధాన్యత



కె.వేణుగోపాల్
9866514577

సెప్టెంబర్ 5 వస్తున్నదంటే ఉపాధ్యాయులకు అవార్డుల ప్రకటనలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల హడావిడి మొదలవుతుంది. ముందుగానే ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం కనికరించి అవార్డిచ్చి గౌరవిస్తుంది. సెప్టెంబర్5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురుపూజో త్సవంగా జరుపుకుంటున్నాం. జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జయంతులను కూడా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరపాలని డిమాండ్ మన సమాజంలో నాటినుంచి ఉన్నదే. గురు పూర్ణిమనాడు గురువులను గౌరవించే సంప్రదాయం మనది! సమాజంలో అందరికన్నా ఎక్కువగా గురువులు గౌరవనీయులని, పూజ్యనీయులని ఆరోజు చెబుతుంటారు. ఈ గౌరవం, అవార్డులు ఆయా రోజులకే పరిమితం కావాలా? లేక నిరంతరం గురువుకు గౌరవనీయ స్థానం లభించేలా చూసే విధానాలు కూడా ఉండాలా? అనేది ప్రధాన ప్రశ్న! అవార్డులివ్వడమే గౌరవమా, లేక గౌరవమైన స్థానం కల్పించే పద్ధతులూ అనుసరించాలా? గురువు ఎప్పటికీ పూజనీయంగా, గౌరవనీ యంగా ఉండే విధానాలు అమలు కావాలా? ఇది నేడు అమల వుతుందా? భవిష్యత్తులోనైనా ఆ దిశగా పాలకవర్గం పయని స్తుందా? తరగతి గదుల్లో అనేక సందేహాలకు సమాధానాలు చెప్పే గురువుల మెడల్లనే సవాల్ చేస్తున్న ప్రశ్నలివి!

స్వతంత్రంగా ఉన్న స్థానం నుండి రాజ్యానికి వేతనజీవిగా మారిపోయిన పరిస్థితులలో "బతకలేక బడిపంతులు" అనే నానుడి నుంచి "బతుకు నేర్పే బడి పంతులు"గా మారడానికి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఉపాధ్యాయులు సంఘటిత పడ్డారు, ఉద్యమించారు. వారి వేతన వ్యవస్థలో కొన్ని మార్పులు వచ్చి, సంఘంలో గౌరవనీ యుడిగా జీవించడానికి, కావలసిన ఆర్థిక స్తోమత రావడానికి చాలా సంఘర్షించాడు గురువు. మనదేశంలో సెప్టెంబర్ ఐదును గురుపూజోత్సవం గాను, ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్5ను ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించి గురువులను ఒకరోజు గౌరవిస్తున్నారు. పాలకులంతా ఏ దేశంలోనైనా ఒకే విధంగా ఉంటారనేది అనుభవం. పెట్టుబడిదారీ వ్యవస్థలో పాల కులు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలే వారి విద్యా విధానాలను నిర్దేశిస్తాయని ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధ్యాయుల భవిష్యత్తు పాలకుల ఆర్థిక విధానాలు నిర్ణయిస్తాయని నేటి ఉపాధ్యాయుల ఆందోళనలు స్పష్టం చేస్తున్నాయి.

"ముడిలోహం లాంటి శిష్యుడ్ని బంగారంగా మార్చగల పరసువేది గురువు. అందువల్లే "ఏ దేశ భవితవ్యమైన తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంది" అని ఆరు దశాబ్దాల కిందటే డా. డి.ఎస్ కొఠారి తన నివేదికలో ప్రస్తావించారు. గురువుకు సమాజంలో గౌరవ స్థానం రావడానికి అన్ని వృత్తుల వారి కన్నా అధిక వేతనాన్ని ఇచ్చి గౌరవించాలని, మెరుగైన పదోన్నతి అవకాశాలు కల్పించాలని సిఫార్సు చేశారు. దీని వల్ల ప్రతిభావంతులైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకుంటుందని, అటువంటి బోధకులతోనే ఉత్తమ జాతి నిర్మాణం అవుతుందన్నారు. ఇంత విలువైన మాటలు ఆనాడే ఆయన ఎందుకు చెప్పారు? గురువు బాధ్యత సమాజంలో వెలకట్టలేనిది కాబట్టి. మంచి సమాజం, నడవడిక, అభివృద్ధి జరగాలంటే అది గురువులతోనే సాధ్యం.ఉపాధ్యాయులను సమాజం గౌరవించాలంటే, ఉన్నతమైన సాంఘిక హోదా దక్కాలంటే వారికి చెల్లించే వేతనాలు కూడా అత్యున్నతంగా ఉండాలి, మంచి పని పరిస్థితులు కల్పించాలి. అద్భుతమైన పదోన్నతి సౌకర్యాలు ఉండాలనే కొఠారి సూచనలు అమలు చేయాలి. విద్యారంగానికి బడ్జెట్లో అధిక ప్రాధాన్యతగా కేటాయింపులు జరగాలి. ప్రభుత్వం బాధ్యత వహించి పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని, ఉన్నత విద్యను ఉచితంగా అందించాలి. అదే ఉపాధ్యాయులకు అందించే నిజమైన సన్మానం, గౌరవం కాగలదు.

మూడు దశాబ్దాలుగా సరళీకరణ ఆర్థిక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలనే షరతులతో ఉపాధ్యాయ నియామకాలపై నిర్లక్ష్యం చూపుతున్నాయి. విద్యారంగానికి నిధుల కేటాయింపులు తగ్గిస్తున్నాయి. ప్రభు త్వాలు సంక్షేమ బాటను వదలి, వ్యాపారం, లాభాల దృక్పథంతో పనిచేయడంతో రాజ్యాంగం నిర్దేశించిన విద్యా లక్ష్యాలను సాధించలేక పోతున్నామనేది వాస్తవం. అదే సమయంలో తక్కువ వేతనాలకు ఉపాధ్యాయులను నియమించే సరికొత్త విధానానికి తెరలేపింది. పాఠశాలల్లో విద్యావాలంటీర్లు, కాంట్రాక్టు టీచర్లు,



ఔట్‌సోర్సింగ్ టీచర్లు , పీరియడ్ వారి టీచర్లు ఉండగా, ఉన్నత విద్యాసంస్థల్లో కాంట్రాక్టు లెక్చరర్లు, అకా డమిక్ కన్సల్టెంట్ల పేరుతో ఉపాధ్యాయులు పనిచేస్తుంటే చరిత్ర పునరావృతమై మళ్లీ "బతకలేక బడిపంతులు" అవుతున్నారు.

ఐఐటి, ఎన్ఐటి, కేంద్రీయ విశ్వవిద్యాలయాల వంటి అత్యుత్తమ విద్యాసంస్థల్లో 60-70శాతం ఖాళీలు ఉండడమే కాకుండా, వేతనాలు సవరించాలని వారు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో గురువుల స్థానమెక్కడ? అత్యుత్తమ విద్యాసంస్థల పరిస్థితి ఇట్లుంటే, సాధా రణ విద్యాసంస్థల పట్ల ప్రభుత్వాల వైఖరి, అవలంబిస్తున్న విధానాలు ఎటువంటివి? ఇది గురువులను గౌరవించే విధానాలేనా? ప్రపంచ వాణిజ్య సంస్థ విద్యను అమ్మక వస్తువుగా చేస్తున్న ఒప్పందంపై ఇండియాతో పాటు ఇతర దేశాలు సంతకాలు చేశాయి. పెట్టుబడిదారుల ఆలోచన అయిన పదభావన, అంతర్జాతీయ ఒడంబడికలు, యునెస్కో, అంతర్జాతీయ కార్మిక సంస్థల ఒప్పందాలకు విరుద్ధం. అంతేకాదు, పూజ్యనీయుడైన గురువు స్థానంలో డిజిటల్ బోధనలను, నూతన విద్యావిధానాన్ని ముందుకు తెస్తోంది. ఆన్‌లైన్ బోధనను గురువుగా మార్చే విద్యావిధానం ఉపాధ్యాయుడి ఉనికికే ప్రమాదంగా పరిణమిస్తున్నది. ఈ పరిస్థి తుల్లో గురువుస్థానం ఎక్కడ ఉండబోతుంది? ఉపాధ్యా యులకు మెరుగైన వేతన వ్యవస్థ ఉద్యోగ భద్రత ద్వారానే సమాజంలో వారికి ఉన్నత స్థాయి లభిస్తుందనే విషయాన్ని కేంద్రం ముందుకు తెస్తున్న నూతన విద్యావిధానం గుర్తించకపోవడం బాధాకరం.

1960లో అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌ఓ), యునెస్కో ఉపాధ్యాయుల అంతస్తు, వృత్తిపై ఆమోదించిన తీర్మానాల ప్రకారం జీవించే హక్కుగా విద్యను బాలలకు అందించే బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములైన ఉపాధ్యాయులకు విధి నిర్వహణలో బాధ్యతలను, హక్కులను నిర్దేశించింది. ముఖ్యంగా వారి సాంఘిక అంతస్తు సమాజంలోని తర వర్గాల కంటే ఉన్నతంగా ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. అయితే మూడు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా పాలకులు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతో ప్రభుత్వ నిర్వహణలో ఉన్న విద్యాసంస్థలు నిరాదరణకు గురవుతున్నాయి. నిధుల తగ్గింపుతో ఉపాధ్యాయుల వేతనాలపై ప్రభావం పడుతోంది. తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయ వర్గం ఉనికిలోకి వస్తోంది. అనేక దేశాల్లో ఉపాధ్యాయులు ఆందోళనలతో పాలకుల విధానాల్ని వ్యతిరేకిస్తున్నారు.

అంతర్జాతీయ ద్రవ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో ప్రపంచ వాణిజ్య సంస్థ జ్ఞానాన్ని వ్యాపారం చేయదగ్గ సరుకుగా గుర్తించే వాదన ముందుకు తెచ్చింది. సేవల వాణిజ్యంలో విద్యను ఒక అంశంగా చేర్చి వాణిజ్యసరుకుగా మారుస్తోంది. ఫలితంగా విద్యార్థి కొనుగోలుదారుడుగాను, ఉపాధ్యాయుడు అమ్మకందారుడుగా మారిన పరిస్థితిలో విద్యార్థిలోని సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యతగల గురువుకు, విద్యార్థికి మధ్య ఉన్న గురు శిష్య సంబంధాలు మారిపోయి, సమాచారాన్ని మార్పిడి చేసే వ్యాపార సంబంధాలుగా అవతరిస్తున్నాయి. సామాజిక అభివృద్ధి కోసం, రాజ్యాంగ లక్షణాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడానికి విద్య అనే అర్థం మారి నైపుణ్యం కలిగిన శ్రమజీవులను తయారు చేసే పాత్రకు గురువు నెట్టబడుతున్నాడు. ఈ క్రమంలోనే రెండు దశాబ్దాలుగా విద్యారంగంపై ఖర్చులు తగ్గించి, తక్కువ అర్హతలు గల, శిక్షణలేని, తక్కువ వేతనం చెల్లించే బోధకులను రెగ్యులర్ ఉపాధ్యాయుల స్థానంలో నియమించడం జరుగుతోంది. బహుళ తరగతి బోధనను ఒక విధానంగా ప్రవేశపెట్టడంతో గురువుకున్న అమూర్తమైన స్థానం దిగజార్చబడుతోంది. ఇది విద్యారంగంతో పాటు విద్యార్థుల్ని, ఉపాధ్యాయుల్ని, తల్లిదండ్రులను కూడా ఒకరకంగా ప్రమాదపుటంచున నిలబెడుతోంది. ఇది మారాల్సిన అవసరమున్నది. ఇది మారాలంటే ప్రభుత్వాల ధోరణి మారాలి. పాలకుల విధానాలు మారాలంటే ప్రశ్నించే చైతన్యం సమాజంలో పెరగాలి. అప్పుడే సెప్టెంబర్ ఐదును నిజమైన 'గురుపూజోత్సవం'గా నిర్వహించుకోగలం.

అంతర్జాతీయ ద్రవ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో ప్రపంచ వాణిజ్య సంస్థ జ్ఞానాన్ని వ్యాపారం చేయదగ్గ సరుకుగా గుర్తించే వాదన ముందుకు తెచ్చింది. సేవల వాణిజ్యంలో విద్యను ఒక అంశంగా చేర్చి వాణిజ్యసరుకుగా మారుస్తోంది. ఫలితంగా విద్యార్థి కొనుగోలుదారుడుగాను, ఉపాధ్యాయుడు అమ్మకందారుడుగా మారిన పరిస్థితిలో విద్యార్థిలోని సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యతగల గురువుకు, విద్యార్థికి మధ్య ఉన్న గురు శిష్య సంబంధాలు మారిపోయి, సమాచారాన్ని మార్పిడి చేసే వ్యాపార సంబంధాలుగా అవతరిస్తున్నాయి. సామాజిక అభివృద్ధి కోసం, రాజ్యాంగ లక్షణాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడానికి విద్య అనే అర్థం మారి నైపుణ్యం కలిగిన శ్రమజీవులను తయారు చేసే పాత్రకు గురువు నెట్టబడుతున్నాడు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులందరికీ ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని సీఎం పేర్కొన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టడంలో, రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర అని గుర్తు చేశారు. అలాంటి గురువులను ప్రజాప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తున్నదని తెలిపారు. సమాజంలో సమున్నత పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల కోసం 15 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించామని వివరించారు. ఉపాధ్యాయ బదిలీలు చేపట్టడం, నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగుపర్చడం కోసం అనేక నిర్ణయాలను తీసుకున్నదని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయ సమాజం విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు.

నిరాశ్రయులకు చేయూతనిద్దాం

- 9న విరాళాల సేకరణ : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదల్లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వందలాది కుటుంబాలకు చేయూతనిద్దామని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ప్రాణనష్టంతో పాటు తీవ్రంగా ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు. వీరిని ఆదుకునేందుకు అన్ని జిల్లాల కమిటీలు, రాష్ట్ర, స్థానిక యూనియన్ కమిటీలు సెప్టెంబర్ 9న ఒక రోజు పని ప్రదేశాల్లో, ఇంటింటికి తిరిగి బంధువులు, మిత్రుల నుంచి విరాళాలు సేకరించాలని పిలుపునిచ్చారు. సేకరించిన విరాళాలను రాష్ట్ర కేంద్రానికి చేర్చాలని సూచించారు. సీఐటీయూ నాయకత్వం, కార్యకర్తలు, యూనియన్ సభ్యులు ప్రత్యక్షంగా సహాయ చర్యల్లో పాల్గొనాలని కోరారు.

నేడు హైదరాబాద్‌లో గురుపూజోత్సవం

- సాయంత్రం 4 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహణ
- ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి
- ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు 113 మంది ఎంపిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ విద్యా కమిషనర్ శృతి ఓజా, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభాధ్యక్షులు గా వ్యవహరించనున్న ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు ప్రత్యేక అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024కు 113 మందిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు 47 మంది, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు 11 మంది, డిగ్రీ కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు 55 మంది కలిపి 113 ఉన్నారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారికి గురుపూజోత్సవం సందర్భంగా అవార్డులను ప్రదానం చేస్తారు. వారిని సన్మానించడంతోపాటు రూ.10 వేల నగదు, ప్రశంసాపత్రం, శాలువా, బంగారుపూత పూసిన రజత పతకాన్ని అందజేస్తారు.

ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శి నిర్బంధం

- భూసేకరణకు అధికారులు వస్తున్నా సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతుల ఆగ్రహం




నవతెలంగాణ-న్యాల్‌కల్

భూసేకరణకు అధికారులు వస్తున్నా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీడీఓ సురేష్, గ్రామ కార్యదర్శి జైసింగ్‌ను రైతులు నిర్బంధించారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని డప్పూర్‌లో బుధవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఫార్మాసిటీకి ఎట్టి పరిస్థితుల్లోనూ తమ భూములు ఇచ్చేది లేదని డప్పురులో డప్పూర్, మల్గి, వడ్డీ గ్రామ రైతులు వరుసగా మూడోరోజు ఆందోళనకు దిగారు. అయితే అధికారులు భూ సేకరణ కోసం వస్తున్నా తమకు ఎందుకు చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అక్కడే ఉన్న ఎంపీడీవో, సెక్రటరీని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి.. ఆ కార్యాలయానికి తాళం వేశారు. బలవంతపు భూసేకరణ వెంటనే విరమించుకోవాలని నినదించారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా ఘటనా స్థలానికి సీఐ హనుమంతు చేరుకుని.. రైతులతో మాట్లాడి శాంతింపజేశారు. కార్యాలయ తాళం తీయించి అధికారులను బయటికి తీసుకొచ్చారు. ఈ నిరసనలో భూనిర్వాసితులు, పలువురు రైతులు మాజీ సర్పంచ్ రవికుమార్, మారుతీ యాదవ్, శివరాజ్, కిరణ్ గౌడ్, అరుణ్, రాజు గౌడ్, రైతులు ఉన్నారు.

సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్ల మూసివేత

- ఎగువ నుంచి తగ్గిన వరద ప్రవాహం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహం తగ్గడంతో బుధవారం నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను ఎన్ఎస్పీ అధికారులు మూసేశారు. ఉదయం 6 గంటల వరకు 26 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగగా.. ఆ తర్వాత 9గంటలకు ఒక్కసారిగా వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ గేట్లను ఎన్ఎస్పీ అధికారులు తగ్గించుకుంటూ పూర్తిగా మూసేశారు. శ్రీశైలం జలాశయం నుంచి 39,694 క్యూసెక్కుల వరద నీరు సాగర్ జలాశయానికి వస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.80 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతానికి 304.4680 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,516 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 7778 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, లోలెవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 39,694 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మావోయిస్టు అగ్రనేత మృతి

- రూ.25 లక్షల రివార్డు ఉన్న ఏసోబు..


(ఫైల్)

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు చత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దు దండకారణ్యంలో బుధవారం పోలీసులు, మావోయిస్టులకు మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత, పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్, ఏ.దాదా, రణదేవ్ దాదా మృతి చెందారు. ఇతను కేంద్ర కమిటీ సభ్యునిగా, కేంద్ర మిలిటరీ ఇన్‌చార్జిగా, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ బోర్డర్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఏసోబు తలపై రూ.25 లక్షల రివార్డు ఉందని దంతేవాడ పోలీసులు తెలిపారు. ఏసోబు.. తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన అగ్రనేత అని దంతేవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ప్రకటించారు.

ఎల్ఎండీ రిజర్వాయర్‌కు భారీ వరద

- 17 టీఎంసీలు దాటిన నీటి నిల్వ
- ఏ క్షణమైనా గేట్లు తెరిచే అవకాశం..
- నిజాంసాగర్ గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ - తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ) జలకళను సంతరించు కుంది. మూడ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టు ప్రధాన వనరులైన మోయతుమ్మెద వాగు, మిడ్ మానేరు, మూలవాగులతో పాటు పలు ప్రాజెక్టుల నుంచి వరద నీరు వచ్చి చేరడంతో రిజర్వాయర్ నిండుకుండను తలపిస్తోంది. ఎల్ఎండీ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 24.030 టీఎంసీలు కాగా.. 15రోజుల కిందటి వరకు ఐదు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతోంది. బుధవారం సాయంత్రానికి వర్షం ద్వారా 33,832 క్యూసెక్కుల నీరు, మిడ్ మానేరు నుంచి 3300 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి వస్తోంది. రిజర్వాయర్‌లోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరడంతో అప్రమత్తమైన అధికారులు ఏ క్షణమైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తామని ప్రకటన జారీ చేశారు. ఇప్పటికే దిగువ ప్రాంతాల వారికి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం సాయంత్రానికి కూడా ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో అలాగే కొనసాగితే గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా ప్రాజెక్టులో నీటి నిలువ 22 టీఎంసీలకు చేరితేనే నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

నిజాంసాగర్..

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్ట్ నీటితో నిండింది. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వస్తుండంతో ప్రాజెక్ట్ వద్ద జలకళ సంతరించుకుంది. కొన్ని సంవత్సరాల అనంతరం నిజాంసాగర్ నిండటంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి 26వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా గేట్లు ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులకుగాను ప్రస్తుతం 1404 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 17 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటినిల్వ 16 టీఎంసీలుగా ఉంది.

వేడుకలొద్దు.. సాయం చేద్దాం

- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రస్తుత వర్షాల నేపథ్యంలో తాను జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్టు టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సందర్శించి సహాయక చర్యల్లో పాల్గొందామని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. బాధితులకు న్యాయం చేయడానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా పని చేద్దామని సూచించారు.

ఐకేపీ వీఓఏలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐకేపీ వీఓఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎస్వీకేలో ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామనీ, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిందని గుర్తుచేశారు. మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను వీఓఏలు విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. వీఓఏలకు సెర్ప్ నుంచి కేవలం ఐదువేల రూపాయల గౌరవ వేతనం మాత్రమే అందుతున్నదనీ, దాంతో ఒక కుటుంబం ఎలా గడుస్తుంది? అని ప్రశ్నించారు. వీఓఏల మీద ఏపీఎంలు, సీసీలు ఒత్తిడులకు గురి చేస్తూ పని భారం మోపుతు న్నారని వాపోయారు. గ్రేడింగ్ పేరుతో జీతాలు రాకుండా ఆపేస్తున్నారనీ, ఇది సరైంది కాదని చెప్పారు. సెర్ప్‌తో సంబంధం లేని పనులు వారితో చేయించవద్దనీ, వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఓఏలు రాజకీయంగా చైతన్యమై తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ, ఉపాధ్యక్షులు ఎం.నగేశ్, ఆఫీసు బేరర్లు టి.సుమలత, వెంకటయ్య, వసీయాబేగం, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలకు కేంద్రం తక్షణమే వరదసాయం చేయాలి

- వరదలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి
- సాయమందించడంలో అలసత్వం తగదు : ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారీ వర్షాలు, వరదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాణనష్టం, పంటనష్టం, పనినష్టం, ఆస్తినష్టం అపారంగా జరిగిందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే వరద సహాయం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. విపత్తు నిర్వహణ నిధులున్నా కేంద్రం వరద సాయం అందించడంలో అలసత్వం వహిస్తోందని, వెంటనే నిధులు విడుదల చేయాలని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఏపీ, తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్ర బృందాలను వెంటనే తెలుగు రాష్ట్రాలకు పంపించి, జరిగిన నష్టంపై అంచనా వేసి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో ప్రధాన మంత్రి సహాయ నిధికి కోట్ల రూపాయల విరాళాలు వచ్చాయని, వాటిని రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళలోని వయనాడ్ విపత్తు, ఏపీ, తెలంగాణలో విపత్తులను పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కోరినట్టుగా జాతీయ విపత్తులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోల్పోయిన వ్యవసాయ, ఇతర పేద కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 50 వేలు, 50 కిలోల బియ్యం, నిత్యావసరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన వరి పంటకు ఎకరాకు రూ.25 వేలు, పత్తి వంటి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50 వేలు సాయమివ్వాలని కోరారు. చనిపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ. 50 లక్షల సాయం అందించాలని డిమాండ్ చేశారు. చిన్న వ్యాపారులు, ఇల్లు కోల్పోయిన వారు, ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు అకాల వర్షాలతో ఇబ్బంది పడుతుంటే కిషన్ రెడ్డి రాజకీయాలు మాట్లాడుతున్నారని, కిషన్ రెడ్డి వరదలను విపత్తుగా చూడకుండా రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. విపత్తు సంభవిస్తే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏపీ, తెలంగాణలో పర్యటించలేదు గాని, మత ఘర్షణలు రెచ్చగొట్టేందుకు తెలంగాణలో విమోచన దినం పేరుతో అమిత్ షా పర్యటన చేయడం దారుణమని దుయ్యబట్టారు.

30న చలో హైదరాబాద్

- కాంట్రాక్ట్, నాన్ పర్మినెంట్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు తీర్మానం
- చట్టబద్ధ హక్కుల కోసం నెలాఖరు వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో క్యాంపెయిన్
- కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ సర్కార్ : పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్ట్, నాన్ పర్మినెంట్ ఉద్యోగుల చట్టబద్ధ హక్కుల సాధనకు ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు అధ్యక్షతన కాంట్రాక్ట్, నాన్ పర్మినెంట్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన మోడీ సర్కార్ లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోకపోతే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ కనీస వేతనాలు పెంచకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లలో కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 28న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడి చేపట్టాలని సదస్సు తీర్మానించింది. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ సదస్సు తీర్మానం ప్రవేశ పెట్టగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, కోశాధికారి వంగూరి రాములు, కార్యదర్శులు బి.మల్లేశ్, పద్మశ్రీ, ఎ.ముత్యంరావు, బి.మధు, జె.చంద్రశేఖర్ ,ఎం.వెంకటేష్, కూరపాటి రమేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సుధాకర్, వై.సోమన్న, ఎ.సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇంచు కబ్జా ఉన్నా కూల్చేయండి

- మంత్రుల ఫంక్షన్ హాళ్లు, విల్లాలే ఆక్రమణలు : మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మంలో తాను ఇంచు భూమి ఆక్రమణలో ఉన్నా... దాన్ని కూల్చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సవాల్ విసిరారు. మంత్రులే ఆక్రమణలు చేసి ఫంక్షన్ హాళ్లు, విల్లాలు నిర్మించుకున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మున్నేరుకు వరద ఎక్కడి నుంచి వస్తుందో తెలియకుండా సీఎం రేవంత్ రెడ్డి తనపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్నేరు పరివాహకంలో రాజీవ్ గృహకల్ప, జలగం నగర్ కాలనీలు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. తాను హాస్పిటల్ నిర్మించి 25 ఏండ్లయిందనీ, ఒక్క చుక్క నీరు రాలేదని తెలిపారు. తన హాస్పిటల్‌కు, మున్నేరుకు సంబంధం లేదని స్పష్టం చేశారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్ కావాలని తాను రూ.650 కోట్లు మంజూరు చేయించినా... దాన్ని ఎందుకు కట్టడం లేదని ప్రశ్నించారు. ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులు ప్రజల దృష్టి మళ్లించేందుకే తమపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. హైడ్రాను మంత్రుల ఫంక్షన్ హాళ్లు, విల్లాలతో మొదలు పెట్టాలని ఆయన సూచించారు. ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనుషులే మాపై దాడి చేశారని ఆరోపించారు.

మున్నేరు వరద బాధితులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ సిబ్బందికి చేయూత



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మున్నేరు వరదతో ఇండ్లు మునిగి ఆర్థికంగా నష్టపోయిన నవతెలంగాణ సిబ్బందికి సంస్థ, సీపీఐ(ఎం), బోడేపూడి విజ్ఞాన కేంద్రం(బీవీకే) ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక చేయూత అందించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని జలగంనగర్‌లో నివాసం ఉంటున్న నవతెలంగాణ దినపత్రిక డెస్క్ ఇన్‌చార్జి బండారు వీరేష్, పోలేపల్లి గ్రామపంచాయతీ కరుణగిరిలో నివాసం ఉంటున్న ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న ఖమ్మం రూరల్ డివిజన్ ఏడీవీటీ ఇన్‌చార్జి గుమ్మడి నర్సయ్యలకు ఒక్కొక్కరికి రూ.10వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. మున్నేరు వరదల వల్ల ఆర్థికంగా నష్టపోయిన నవతెలంగాణ కుటుంబ సభ్యులకు సంస్థ అండగా ఉంటుందని ఖమ్మం మేనేజర్ ఎస్‌డీ.జావీద్ తెలిపారు. భవిష్యత్తులో కూడా చేయూత అందిస్తామని చెప్పారు. నవతెలంగాణ సిబ్బందికి ఆర్థిక సహాయం అందించిన సీపీఐ(ఎం), బీవీకే ట్రస్ట్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ అకౌంటెంట్ శివారెడ్డి, రికవరీ అండ్ సర్క్యులేషన్ ఇన్‌చార్జి ఇరుగు వెంకటేశ్వర్లు, ఖమ్మం ఏడీవీటీ ఇన్‌చార్జి వీరారెడ్డి, రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జైనూర్‌లో ఉద్రిక్తత

- ఆదివాసీ మహిళపై దాడి ఘటనలో బంద్‌కు ఆదివాసీ సంఘాల పిలుపు
- వాహనాలు, ఇల్లు దగ్ధం
- మండలంలో 144 సెక్షన్

నవతెలంగాణ-ఆదిలాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండల పరిధిలో రాఖీ పౌర్ణమి నాడు ఆదివాసీ మహిళపై ఓ ఆటో డ్రైవర్ లైంగికదాడికి ప్రయత్నించి.. ప్రతిఘటించడంతో దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ బుధవారం ఆదివాసీ సంఘాలు చేపట్టిన బంద్ ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటన గత నెల 31వ తేదీన జరగ్గా.. ఆలస్యంగా మంగళవారం వెలుగులోకొచ్చింది. పోలీసులు కేసు నమోదు చేశారు. దాడి చేసిన ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం బాధితురాలు హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఘటనను నిరసిస్తూ బంద్ చేపట్టగా.. జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నిందితుని ఇంటిపై ఆదివాసీ నాయకులు దాడి చేసి ఇంటిని తగలబెట్టారు. పరిస్థితి చేయి దాటిపోకుండా ఎస్పీ డివి.శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, జైనూరు సీఐ రమేష్ ప్రయత్నాలు చేశారు. జైనూరు మండల కేంద్రంలోని పలు దుకాణాలతో పాటు మార్కెట్ ప్రాంతంలోని దుకాణాలను, వాహనాలను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఎక్కడికక్కడా ఇరు గ్రూపుల నాయకులను అదుపులోకి తీసుకుంటున్నారు.

భేష్...

- విద్యుత్ అధికారులకు సీఎమ్‌డీ ప్రశంస
- సూర్యాపేటలో క్షేత్రస్థాయి పర్యటన



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అత్యంత విపత్కర పరిస్థితుల్లో విద్యుత్ ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ ప్రసంసించారు. బుధవారంనాడాయన సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. అక్కడ విద్యుత్ సంస్థకు భారీ నష్టం జరిగిందని చెప్పారు. 2,127 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయనీ, 319 ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోయాయనీ, నాలుగు సబ్‌స్టేషన్లు ముంపునకు గురయ్యాయని తెలిపారు. ఐనా తమ సిబ్బంది భారీ వర్షాలను కూడా లెక్కచేయకుండా యుద్ధప్రాతిపదికన సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమైందని తెలిపారు. కోదాడలో వరద ప్రభావంతో దెబ్బతిన్న రామాపురం, ఎంటీ గూడెం సబ్ స్టేషన్లు, ఇతర విద్యుత్ నెట్‌వర్క్ ప్రాంతాలను పరిశీలించారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో 33 కేవీకి చెందిన 15 పోల్స్, 11 కేవీకి చెందిన 1,074, ఎల్టీ కేటగిరికి చెందిన 1,038 పోల్స్‌తో పాటు 319 ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయని వివరించారు. సీఎండీ పాటు రూరల జోన్ చీఫ్ ఇంజినీర్ పీ బిక్షపతి, సూపరింటెండింగ్ ఇంజినీర్ ఫ్రాంక్లిన్, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ గురుకులంలో 2 వేల మంది పార్ట్‌టైం ఉద్యోగుల తొలగింపు

రెగ్యులర్ సిబ్బంది నియామకంతో నిర్ణయం

- ఎస్సీ గురుకుల కార్యదర్శి కార్యాలయం వద్ద సిబ్బంది ధర్నా
- తొలగించిన వారిని తిరిగి తీసుకోవాలి : సీఎంకు హరీశ్‌రావు లేఖ
- గురుకులాలను శిథిలం చేసే కుట్ర : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో పనిచేస్తున్న పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలు, పారితోషికం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు ఎస్సీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షిణి గతనెల 31న ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నియామక ప్రక్రియ ద్వారా 2,267 మంది రెగ్యులర్ అధ్యాపకులు, ఇతర సిబ్బంది చేరినందున పార్ట్‌టైం సిబ్బందిని తొలగిస్తున్నట్టు తెలిపారు. ప్రిన్సిపాళ్లు వారిని తొలగించాలని కోరారు. ఆ తర్వాత ఖాళీల వివరాలను పంపించాలని కోరారు. అవసరాన్ని బట్టి కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకాలను చేపడతామని స్పష్టం చేశారు. తొలగింపును నిరసిస్తూ ఎస్సీ గురుకుల కార్యదర్శి కార్యాలయం వద్ద సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏండ్ల తరబడి పనిచేసిన ఉపాధ్యాయులను రోడ్డునపడేసిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెస్ట్, పార్ట్‌టైం టీచర్లు, కోచ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో అక్కడ ఉన్న పోలీసులతో వాగ్వాదం చోటుచేసుకుంది. మరో గేట్ నుంచి ఎస్సీ గురుకుల కార్యదర్శి వెళ్లిపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తొలగించిన వారికి న్యాయం చేయాలి : హరీశ్‌రావు

ఎస్సీ గురుకులంలో తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తొలగించిన వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బుధవారం ఆయన లేఖ రాశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను చెల్లించాలని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్లకు అదనపు ప్రోత్సాహకాలను అందించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు.

కానీ అర్థాంతరంగా తొలగించడం అన్యాయమనీ, దీన్ని తీవ్రంగా ఖండించారు. జీతాలు అడిగిన పాపానికి ఏకంగా తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాపాలన అని అడిగారు. గురుకులాల్లో ఐఐటీ, ఎన్ఐటీ కోచింగ్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

2 వేల మంది నోట్లో మట్టి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఒవంత్‌రెడ్డి ప్రభుత్వం గురుకులాలను శిథిలం చేయాలని కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో అంతర్జాతీయ స్థాయిలో గురుకులాల్లో విద్యార్థులకు విద్య అందేదని గుర్తు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ గురుకులంలో రెండు వేల మంది ఉపాధ్యాయులను తొలగించడం సరైంది కాదన్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా నిబంధనలకు లోబడి నియామకాలు చేపట్టిన వారిని తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు వేల మంది నోట్లో రేవంత్ ప్రభుత్వం మట్టి కొట్టిందని అన్నారు. ఈ నిర్ణయంతో రెండు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారిందన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల్లో గతంలో ఇంజినీర్లు, డాక్టర్లు తయారైతే, ఇప్పుడు మళ్లీ పశువుల కాపర్లుగా మార్చే దుస్థితికి తీసుకొచ్చారని చెప్పారు.

వెయ్యి మంది డాక్టర్లను తయారు చేసిన గౌలిదొడ్డి గురుకులంలో ఉపాధ్యాయులు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందన్నారు. పేద పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రీడా అకాడమిలు మూతపడ్డాయని వివరించారు.

తొలగించిన ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ కుట్ర నుంచి గురుకులాలను కాపాడుకోవాలని కోరారు.

ఎస్సీ గురుకుల కార్యదర్శి నిరంకుశ నిర్ణయం : ఎస్ఎఫ్ఐ

ఎస్సీ గురకుల విద్యాసంస్థలో విద్యాసంవత్సరం మధ్యలో పార్ట్‌టైం ఉపాధ్యాయుల తొలగింపును భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు ఖండించారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల విద్య పట్ల ఎస్సీ గురుకుల కార్యదర్శి నిరంకుశంగా వ్యహరిస్తున్నారని విమర్శించారు. పార్ట్‌టైం ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

INANI SECURITIES LIMITED

Regd. Office: G-15, Raghava Ratna Towers, Chirag Ali Lane, Hyderabad-500001
Ph: 040-23201279, Fax- 040-23203747 Email- info@inanisec.in, compliance@inanisec.in
CIN No. :L67120AP1994PLC017583

NOTICE ON INFORMATION REGARDING 30th ANNUAL GENERAL MEETING OF THE COMPANY TO BE HELD THROUGH VIDEO CONFERENCING/OTHER AUDIO VISUAL MEANS

NOTICE IS HEREBY GIVEN THAT THE 30TH ANNUAL GENERAL MEETING OF THE MEMBERS OF M/S. INANI SECURITIES LIMITED WILL BE HELD ON FRIDAY, THE 27th SEPTEMBER 2024 AT 12.30 PM, THROUGH VIDEO ONFERENCING/OTHER AUDIO-VISUAL MEANS. (OAVM) in compliance with all the applicable provisions of companies Act 2013 and Rules issued there under and SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015 read with Ministry of Corporate Affairs (MCA) and SEBI Circulars issued in 28h December 2022 & 5th January,2023 (Circulars) Respectively to transact the business that will be sent forth in the Notice of the AGM.

In compliance with the above circulars, theelectronic copies of the notice of the AGM and integrated Annual Report for the financial year 2023-2024have be sent to all he shareholders on 03.09.2023 whose email address are registered with the company Depository Participants (DP). The notice of the 30TH Annual Report for the financial year 2023-2024 will also be made available on the company's website www.inanisec.in on the website of the stock exchange where the equity shares of the company are listed ie., BSE Limited at www.bseindia.com, and on the website of Central Depository Services (India) Limited at www.evotingindia.com.

VOTING INFORMATION

Remote e-Voting facility ("Remote e-Voting") is provided to the shareholder to cast their votes on the resolutions which are sent out in the Notice of AGM. Shareholder have the option to either cast their vote using the remote e-Voting facility prior to the AGM or e-Voting during the AGM. Detailed procedure for remote e-Voting /e-Voting during the AGM will be provided in the Notice of the AGM to the shareholder of the Company.

In case of any query, the member may contact the Company at the Registered address given above.

For and on behalf of Board of Director
for **INANI SECURITIES LIMITED**,
PREETI YADAV
Company Secretary, Membership No. 218188

PLACE : HYDERABAD
DATE : 05-09-2024

ప్రభుత్వం మెడకు పదేండ్ల బిల్లులు

సర్కారుకు మరమ్మతుల సవాల్..
అప్పటి బిల్లులిస్తేనే రిపేర్లంటున్న కాంట్రాక్టర్లు
పెండింగ్‌లో రూ.20 వేల కోట్లు
ఉన్నతస్థాయిలో ఇప్పటికే పలుమార్లు చర్చలు
అయినా మెత్తబడని కాంట్రాక్టర్లు
సీఎం నిర్ణయమే ఫైనల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత వారం రోజులుగా రాష్ట్రంలో కుంభవృష్టి కురిసింది. వరద తాకిడి సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రస్తుతానికి వానలు ఆగాయి, వరదలూ తగ్గాయి. హమ్మయ్య... అనుకునేలోనే ప్రభుత్వం ముందుకు మరో సమస్య వచ్చి పడింది. అదే మరమ్మతులు. సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ తోపాటు మరికొన్ని జిల్లాల్లోని జాతీయ, అంతరాష్ట్ర, అంతర్ జిల్లా రహదారులు, మండలాలు, గ్రామాలను కలిపే రోడ్లు, వాటితోపాటు కల్వర్టులు, బ్రిడ్జీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటి మరమ్మతులకు కాంట్రాక్టర్ల పాత బకాయిలు ఆటంకంగా మారాయి. వరదలకు దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు ఇతర నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలంటూ ప్రభుత్వం ఉన్నతాధికారులను ఆదేశించింది. ముఖ్యమంత్రి రేవంత్‌తోపాటు సాగునీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క సైతం ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారు. అనంతరం రిపేర్లు చేయించేందుకు వీలుగా ఆయా శాఖల ఉన్నతాధికారులు సైతం రంగంలోకి దిగారు. అంచనాలు కూడా రూపొందించారు. కాంట్రాక్టర్లతో పలుమార్లు చర్చలు జరిపారు. కానీ అవి ప్రాథమిక దశలో ఉండగానే పీటముడి పడింది. కారణం... గత బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ సివిల్ వర్కులు చేపట్టిన కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో పేరుకుపోవటమే.



వివిధ శాఖలు, రంగాలకు సంబంధించి మొత్తం 4 లక్షల బిల్లులు, రూ.40 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్న సంగతి విదితమే. వీటిలో సగభాగానికి పైగా (రూ.20 వేల కోట్లు) కాంట్రాక్టర్లకు చెందినవే ఉన్నాయని తాజాగా అధికారులు తెలిపారు. వీటిని చెల్లిస్తేనే గానీ తాము ఇప్పుడు రిపేర్లను చేపట్టలేమంటూ గుత్తేదారులు చేతులెత్తేశారు. గతంలో చేసిన పనుల తాలూకూ యంత్రాలు, ఇంజినీర్లు, కూలీలు, ఇతర సిబ్బందికి చెల్లించేందుకు తాము అప్పులు చేశామంటూ కాంట్రాక్టర్లు... అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇంకా చాలా మందికి డబ్బులు చెల్లించాల్సి ఉందనీ, చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని వారు వాపోయినట్టు ఒక ఉన్నతాధికారి చెప్పారు. అందువల్ల పాత బకాయిలు చెల్లించాలంటూ గుత్తేదారులు కోరుతున్నారని ఆయన వివరించారు. మరోవైపు భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రూ.5,438 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో రోడ్లు భవనాల (ఆర్ అండ్ బీ) శాఖకు రూ.2,362 కోట్లు, విద్యుత్, ఇంధన శాఖకు రూ.175 కోట్లు, సాగునీటి పారుదల శాఖకు రూ.629 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు (గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ) రూ.170 కోట్లు, పురపాలక శాఖకు రూ.1,150 కోట్లు, ప్రభుత్వ ఆస్తులకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇవిపోను వైద్యారోగ్య శాఖకు రూ.12 కోట్లు, పశు సంవర్థకశాఖకు రూ.25 కోట్లు నష్టమొచ్చిందని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు ఆయా శాఖల పరిధిలో మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంది. కానీ సందర్భాన్ని ఉపయోగించుకుని కాంట్రాక్టర్లు మొండికేయటంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు, కాంట్రాక్టర్లను బుజ్జగించేందుకు సీనియర్ మంత్రులు రంగంలోకి దిగబోతున్నారని సమాచారం. అయితే వారు చెప్పినా గుత్తేదారులు వింటారా? లేదా? అనుమానం అధికారవర్గాల్లో నెలకొన్నది. ఒకవేళ మంత్రులు స్వయంగా చర్చలు జరిపినా ఏదో ఒక గడువులోగా బకాయిలు చెల్లిస్తామనే హామీని కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో అది సాధ్యం కాని పని. అందువల్ల ముఖ్యమంత్రి రేవంతే స్వయంగా రంగంలోకి దిగి...గుత్తేదారులతో భేటీ అయితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో సీఎం రెండు మూడు రోజుల్లో వారితో చర్చలు జరిపే అవకాశముందని తెలిసింది. ఇదే సమయంలో బకాయిలను ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయిలో చెల్లించలేకపోయినా ఒక్కో కాంట్రాక్టర్‌కు ఎంతోకొంత చెల్లించటం ద్వారా రిపేర్లకు మార్గం సుగమం చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఆఘమేఘాల మీద కొత్తగా టెండర్లను పిలిచి, వచ్చే కాంట్రాక్టర్లకు పెద్ద మొత్తంలో డబ్బులివ్వటం కంటే పాతవారినే బుజ్జగించటం మేలని సర్కారు నిర్ణయించినట్టు వినికిడి.

AION-TECH SOLUTIONS LIMITED

AION-TECH PEOPLE | PROCESS | TECHNOLOGY
(Formerly Known as Goldstone Technologies Limited) CIN : L72200TG1994PLC017211
Regd. Office: 9th Floor, Block I, My Home Hub, Hitech City Madhapur, Hyderabad, Telangana, 500081. CIN; L72200TG1994PLC017211, Tel.+91 40 66284999, Website: www.aiontech.ai E-Mail: cs@aiontech.ai

30వ వార్షిక సర్వసభ్య సమావేశం, పుస్తక ముగింపు మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సమాచారం

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా అయాన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు గోల్డ్‌స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్) యొక్క సభ్యుల యొక్క 30వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") తేదీ:27,సెప్టెంబర్, 2024, శుక్రవారం సాయంత్రం 4-30 గంటలకు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును.

కంపెనీల చట్టం,2013లోని నిబంధనలు మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020, తేది:8,ఏప్రిల్,2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది:13,ఏప్రిల్,2020,జనరల్ సర్క్యులర్ నెం.20/2020, తేది:5,మే,2020,జనరల్ సర్క్యులర్ నెం.02/2021, తేది:13,జనవరి,2021,

జనరల్ సర్క్యులర్ నెం.21/2020, తేది:14,డిసెంబర్,2021,జనరల్ సర్క్యులర్ నెం.02/2022, తేది:5,మే,2022,జనరల్ సర్క్యులర్ నెం.10/2022, తేది:28,డిసెంబర్,2022, జనరల్ సర్క్యులర్ నెం.09/2023,తేది:25,సెప్టెంబర్,2023 మరియు సెబి సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11, తేదీ:15,జనవరి,2021 మరియు సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62, తేదీ:13,మే,2022,సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P/2023/04, తేదీ: 5,జనవరి, 2023 మరియు సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167, తేదీ:7,అక్టోబర్,2023 ప్రకారం (వీటిని ఉమ్మడిగా "ఎంసిఏ సర్క్యులర్స్‌గా రిఫర్ చేయాలి") వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం")ను విసి/ ఓఎవిఎం ద్వారా సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా మరియు ఉమ్మడి వేదికగా ఏజిఎం నిర్వహించబడును.

ఏజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు వార్షిక నివేదికను వాటాదారులందరికీ అనగా ఎవరైతే కంపెనీ/డిపాజిటరీల వద్ద వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకున్నారో వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మరియు సెబి సర్క్యులర్ తేది:12,మే,2020 ప్రకారం 03,సెప్టెంబర్,2024 తేదీన పంపించడం జరిగింది.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91 ప్రకారం సభ్యుల యొక్క రిజిస్టర్ & కంపెనీ యొక్క వాటాల బదిలీ పుస్తకాలు వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహణ నిమిత్తం తేదీ:21,సెప్టెంబర్,2024, శనివారం నుంచి 27,సెప్టెంబర్,2024, శుక్రవారం వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడి ఉంటాయి.

విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరయ్యే సభ్యుల కోసం సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) వారు సదుపాయాన్ని కల్పిస్తున్నారు. సభ్యులంతా www.evotingindia.com వద్ద సందర్శించి కూడా వివరాలను పొందవచ్చును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు సెబి (ఎల్‌ఓఆర్‌డి) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం కంపెనీ తమ సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా ఏజిఎంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్) ద్వారా (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా తమ సభ్యులకు ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఏజిఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మరియు ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేయవచ్చును. ఈమేరకు సిడిఎస్‌ఎల్ అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసింది. సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా:

1) 30వ ఏజిఎం నోటీసులో పొందుపర్చిన అంశాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఏజిఎం నిర్వహించబడును.
2) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం సోమవారం, 23,సెప్టెంబర్,2024 తేదీన ఉదయం గం.9-00కు ప్రారంభమవుతుంది.
3) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం గురువారం, 26,సెప్టెంబర్,2024 తేదీన సాయంత్రం గం.5-00కు ముగిస్తుంది.
4) ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా లేదా 20,సెప్టెంబర్,2024 తేదీన నిర్వహించే ఏజిఎంకు సంబంధించి సభ్యుల యొక్క అర్హత నిర్ధారణకు కటాఫ్ తేదీగా నిర్ణయించబడింది.
5) కంపెనీ యొక్క వాటాలను కల్గివున్న వ్యక్తులు మరియు ఏజిఎం నోటీసు పొందిన తర్వాత సభ్యులుగా మారిన వారంతా helpdesk.evoting@cdslindia.com మెయిల్‌కు అభ్యర్థన పంపించి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
6) సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏజిఎం కొనసాగుతున్న సమయంలో కూడా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ అందుబాటులో ఉంటుంది మరియు సభ్యులు విసి ద్వారా ఎవరైతే హాజరవుతారో మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఎవరైతే తీర్మానంపై ఓటు నమోదు చేయలేదో వారంతా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ నిర్వహించబడుతుంది. ఏజిఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్‌కు హాజరైన వారు ఏజిఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఓటు నమోదు చేసేందుకు అవకాశం కల్పించబడదు. సమావేశం ప్రారంభం కంటే 15 నిమిషాలు ముందుగా ఏజిఎంలో పాల్గొనవచ్చును మరియు సమావేశం ముగిసిన 15నిమిషాల తర్వాత సౌకర్యం నిలిపివేయబడుతుంది.
7) సభ్యులు ఎవరైతే తమ యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా సంబంధిత డిపాజిటరీల వద్ద/కంపెనీ వద్ద /రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద అనగా అర్థీ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి, తద్వారా 30వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసుతో పాటుగా 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక కాపీలను పొందవచ్చును.
8) ఏజిఎం నోటీసు యొక్క కాపీ కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.aiontech.ai లో మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ https://www.evotingindia.com లో అందుబాటులో ఉన్నది.
9) సభ్యులంతా సందేహాల నివృత్తి కోసం దయచేసి తరుచుగా అడిగిన ప్రశ్నలను (ఎఫ్ఏక్యూస్) రిఫర్ చేసుకోవాలి మరియు వాటాదారుల యొక్క ఇ-ఓటింగ్ మాన్యుయేల్ కోసం http://www.evotingindia.com వద్ద సందర్శించి డౌన్‌లోడ్ చేసుకోవాలి లేదా కంపెనీ సెక్రెటరీ& కాంప్లియన్స్ అధికారి, అయాన్-టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్, 9వ అంతస్తు, బ్లాక్-1, మై హోమ్ హబ్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్-500 081, తెలంగాణ, ఇ-మెయిల్: cs@aiontech.ai ఫోన్: +91 40 66284999లో సంప్రదించాలి.

బోర్డు కొరకు మరియు తరఫున
అయాన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్
(ఇంతకుముందు గోల్డ్‌స్టోన్ టెక్నాలజీస్ లిమిటెడ్)
(నిరాలీ రాకేష్ కోటడవాలా)
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం : హైదరాబాద్
తేది:04-09-2024

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి, హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీతలు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టివెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు)& చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	చింతల ఉపేందర్ రెడ్డి/ సుచరిత చింతల/ ఫ్లాట్ నం.ఎఫ్-3, భద్రా నగర్, బాలాజీ రెసిడెన్సీ, ఉప్పల్ డిపో, హైదరాబాద్-500039/ LBHYD00001597937	(లోన్ పత్రాలు/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా) పీర్జాదిగూడ గ్రామం& గ్రామపంచాయతి, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర. వద్దగల సర్వే నం.44లో ప్లాట్ నం.7 పై నిర్మించిన (ఉమ్మడి ఏరియాలు& కార్ పార్కింగ్‌తో కలిపి) 523.00చ.గ.లు లేదా 437.00చ.మీ.లకుగాను 32.00చ.గ.లు లేదా 26.75చ.మీ.ల విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు 710.00చ.అ.ల విస్తీర్ణపు ప్లింత్ ఏరియాతో "అన్విత హెరాల్డ్స్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో అసంపూర్తి ఫ్లాట్ నం.002 మొత్తం. ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ స్పేస్, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్.	30/07/2024 Rs. 10,08,791.00/-	08/10/2023
2.	తేటాలి వెంకట కృష్ణ రెడ్డి/ తేటాలి రాధ/1వ అంతస్తు, ఫ్లాట్ నం.6బి, ఫేజ్-1, సందారపూడి కాలనీ, బోయిన్‌పల్లి, పాత ఏయిర్ పోర్టు రోడ్, హైదరాబాద్-500014/ LBHYD00001282778	పూర్తి ఆస్తి షెడ్యూలు: హస్మత్‌పేట్ గ్రామం, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర. వద్దగల 596చ.గ.ల పూర్తి విస్తీర్ణంతో సర్వే నం.1/2లో ప్లాట్ నం.14 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.13, దక్షిణం: ప్లాట్ నం.15, తూర్పు: ప్లాట్ నం.31, పడమర: రోడ్డు. హస్మత్‌పేట్ గ్రామం, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర. వద్దగల బ్లాక్ నం.2 వద్ద "విక్టరీ అశోక్ రెసిడెన్సీ"గా పేరుగల 80చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 909చ.అ.ల (ఉమ్మడి ఏరియాతో కలిపి) నిర్మాణ ఏరియాతోపాటు (596చ.గ.లు లేదా 498.32చ.మీ.లకుగాను) 30చ.గ.లు లేదా 25.08చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతో సర్వే నం.1/2లో ప్లాట్ నం.14 పై ఐదవ అంతస్తులో అసంపూర్తి ఫ్లాట్ నం.502 మొత్తం షెడ్యూలు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నం.501, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్& ఫ్లాట్ నం.504.	31/07/2024 Rs. 8,58,436.00/-	11/04/2024
3.	సుధాకర్ వర్మ/ చింతపల్లి జయలక్ష్మి/ డి10, ఎస్ఎంఆర్ నిరంజన్ విల్లా, జ్యూపిటర్ కాలనీ, షేక్ రోడ్, సికింద్రాబాద్,హైదరాబాద్-500039/ LBHYD00001503430	(రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా) సాయి సాగర్ ఎంక్లేవ్, హస్మత్‌పేట్ గ్రామం, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, ఆం.ప్ర. యొక్క సర్వే నం.10,11,12 & 16లో ప్లాట్ నం.లు12/పార్ట్, 13, 14/పార్ట్, 23/పార్ట్, 24& 25/పార్ట్ పై (లేఅవుట్ నం.405/70)లో ల్యాండ్ విస్తీర్ణం 171.00చ.గ.లు (లేదా 142.95చ.మీ.లకు సమానమైనది) మరియు 2890.00చ.అ.ల నిర్మాణ ఏరియాతో "మనోహర్ విల్లాస్"గా పేరుగల (గ్రౌండ్ +2వ అంతస్తులు) కలిగియున్న ఇండిపెండెంట్ బంగ్లా నం.12 మొత్తం. మరియు సరిహద్దులు: ఉత్తరం: బంగ్లా నం.17, దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: బంగ్లా నం.11, పడమర: బంగ్లా నం.13.	30/07/2024 Rs. 27,85,614.00/-	01/05/2024
4.	కపిల్ పరుచూరి/ పరుచూరి విజయలక్ష్మి/ 14-10-22, కేరాఫ్ పి. వెంకటేశ్వర్లు, శివాలయం వీధి, మొర్రిస్‌పేట్ తెనాలి, హైదరాబాద్-500073/ LBGTR00006564665	ఆస్తి యొక్క షెడ్యూలు: జిల్లెలగూడ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నం.లు 82/ఏ, 84/ఏ, 85/ఏ& 86/ఏ లో ప్లాట్ నం.లు 24&25 పై నిర్మించిన (పూర్తి ల్యాండ్ విస్తీర్ణం 1900.98చ.గ.లుకుగాను) 46.82చ.మీ.లకు సమానమైన 56చ.గ.ల విస్తీర్ణంతో విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు 100చ.అ.ల కార్ పార్కింగ్ మరియు ఉమ్మడి ఏరియాతోకలిపి 1140చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న "ఎస్.ఎస్. వైట్ హౌస్"గా పిలువబడు భవనములో మొదటి అంతస్తు పై అసంపూర్తి ఫ్లాట్ నం.102 యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: పూర్తి ల్యాండ్‌కు పరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు మరియు పొరుగువారి ల్యాండ్, తూర్పు: ప్లాట్ నం.లు 26 నుండి 31, పడమర: ప్లాట్ నం.లు20 నుండి 23, ఫ్లాట్ నం. 102 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్టు& ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.	30/07/2024 Rs. 37,98,673.00/-	03/05/2024
5.	జంపు పాల్/ కమల్ రౌల్/ ఇ.నం.6-10, అంతస్తు-3, రూమ్1, మంజీరా రోడ్, గంగారం, చందానగర్, హైదరాబాద్-500050/ LBHYD00005468589	(రుణ పత్రాలు/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా) సంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సంగారెడ్డి రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, సంగారెడ్డి వద్ద జెడ్‌పిపి పటాన్‌చెరు వద్ద ఎంపిపి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, గ్రామపంచాయతి ముతంగి పరిధిలో ముతంగి గ్రామం వద్దగల ఆర్‌సిసితో కవరుచేయబడిన రూఫ్, ఆస్తి పూర్తి ప్లింత్ ఏరియా 2164.50చ.అ.లు, మొదటి అంతస్తులో 1082.25చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1082.25చ.అ.లు ప్లింత్ ఏరియాతో 133.5చ.గ.లు లేదా 111.60 చ.మీ.లకు సమానమైనది విస్తీర్ణంతో సర్వే నం.32లో ప్లాట్ నం969 ("బి" పార్ట్‌గా గుర్తించిన) యొక్క దక్షిణం వైపు భాగం పై అసంపూర్తి ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.969/పార్ట్-ఎ, దక్షిణం: ప్లాట్ నం.970, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.946.	30/07/2024 Rs. 39,77,345.00/-	06/05/2024
6.	వంకాని మల్లేశం/ మంజుల వంకాని / ప్లాట్ నెం.2, ఈస్ట్ కాకతీయ నగర్, ఫంక్షన్ హాలు దగ్గర, నాగలక్ష్మి, సికింద్రాబాద్, హైదరాబాద్-500056/ LBHYD00005228529	(రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం& మున్సిపాలిటీ వద్దగల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1330చ.అ.ల నిర్మాణ ఏరియాతో సర్వే నం.లు250, 251, 252 & 253లో 159 చ.గ.లు లేదా 132.92 చమీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.108 పై అసంపూర్తి నివాసిత ఇల్లు మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.53, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.109, పడమర: ప్లాట్ నం.107.	29/07/2024 Rs. 52,47,085.00/-	06/05/2024
7.	ప్రదీప్ ముత్రోజు ఆకుల స్వాతి/ ఇంటి నం.8-1-106/ఏ/125, 2వ అంతస్తు, వినోభ కాలనీ, షేక్ పేట్, హైదరాబాద్-500008/ LBWNL00004901402	(రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు) జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ అర్బన్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధుల్లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ పరిధుల్లో వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమవరం గ్రామం వద్దగల సర్వే నం.597/బి2లో 242.36చ.గ.ల విస్తీర్ణంతో ఓపెన్ ప్లాట్ నం.5 ఆస్తి. ఉత్తరం: సారబుద్ధ ప్రభాకర్ రెడ్డి& ఇతరుల ప్లాటు, దక్షిణం: 60-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.4, పడమర: ప్లాట్ నం.6.	29/07/2024 Rs. 13,94,279.00/-	12/05/2024
8.	ఆషా జ్యోతి మండలపు/ మండలపు విశ్వమోహన్/ 2-58-బి514, జయభేరి ఆరెంజ్ కంట్రీ ఫైనాన్షియల్ జిల్లా, గచ్చిబౌలి, హైదరాబాద్-500032/ LBHYD00003701576	షెడ్యూలు-ఎ: (పూర్తి ల్యాండ్): గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నం.134(పార్ట్) 132(పార్ట్), 110(పార్ట్) 108(పార్ట్), 107 & 104/2 మరియు 136/3లో 19.95 ఎకరాల విస్తీర్ణపు ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్రైవేట్ ల్యాండ్, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. షెడ్యూలు (బి) (ప్రాజెక్ట్ ల్యాండ్): గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నం.107 & 108(పి)లో 7.27ఎకరాల విస్తీర్ణపు ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ప్రైవేట్ ల్యాండ్, దక్షిణం: ప్రైవేట్ ల్యాండ్ ప్రస్తుతమున్న ఫేజ్-4 హెచ్ఐజి ఎ ఇల్లు, 40అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: జయభేరి ల్యాండ్ & 40అ.ల వెడల్పు రోడ్డు, పడమర: బిట్-4, ప్రస్తుత ఫేజ్ 3 ఎంఐజి ఇండ్లు. షెడ్యూలు (సి) (సదరు ఫ్లాట్):రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామం యొక్క సర్వే నం.లు 107 & 108(పి)లో 7.27ఎకరాల విస్తీర్ణపు ల్యాండ్ పై నెలకొల్పబడుచున్న "బొటానిక"(ప్రాజెక్ట్ ఫేజ్-1 పేరుతో లేబెల్‌లో మూడు (3) కార్ పార్కింగ్‌తో 193చ.గ.ల (సదరు ఫ్లాట్) విస్తీర్ణపు ల్యాండ్ యొక్క సరాసరి విడదీయలేని భాగంతోపాటు 7562చ.అ.లు (7127చ.అ.ల నిర్మాణ ఏరియా & 435చ.అ.ల టెర్రెస్ ఏరియా)తో సలేబుల్ ఏరియా (సూపర్ బిల్టప్ ఏరియా), టవర్ బే లారెల్ (టవర్ ఎఫ్) యొక్క అంతస్తు నం.21& 22లో అసంపూర్తి కండోమినియం నం.బే లారెల్ 2201 మొత్తం. సదరు ఫ్లాట్ ప్లాన్ అనుబంధం హెరిటగో పై డెలినేటెడ్‌గా ఎరుపు రంగులో బార్డర్‌తో దానిపై మరియు బట్టెడ్ మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్టు లాబి & మెట్లు, తూర్పు: ఓపెన్ టు స్కై&, పడమర: ఓపెన్ టు స్కై	30/07/2024 Rs. 2,05,99,523.00/-	13/05/2024
9.	పంగ జితేందర్/ పంగ ప్రసన్న/ ఫ్లాట్ నం.4, కోస్టల్ అపార్ట్‌మెంట్స్, మోతీనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, హైదరాబాద్-500018/ TBHYD00006784858	షెడ్యూలు ఆస్తి: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టి.ఎస్. దుండిగల్-గండిమైసమ్మ మండలం, దమ్మర పోచంపల్లి గ్రామం వద్దగల హెచ్ఎండిఏ అనుమతిపొందిన ఎల్.పి.నం.000046/ఎల్ఓ/పిఐజి/హెచ్ఎండిఏ/2017, తేది: 05.07.2017 ఆధారంగా సర్వే నం.లు 80/ఏ/ఏఏ/ఇ1, 81/ఏఏ/1, 81/ఏ, 81/ఏఏ, 82, 84, 85, 86/ఏ, 86/ఏఏ, 87, 86/ఇ, 77/ఏ/ఏఏ/ఇ, 77/ఏ/ఏఏ, 81/ఏఏ/1, 81/ఏ, 84/ఏ, 85/ఏ/ఏఏ & 86/ఏ లో శ్రీనివాస్ చేత అముల్ రెసిడెన్సీ" సూనేప ప్రాజెక్ట్ మరియు సురక్షా గ్రీన్ మీడోస్‌గా పేరుగల లేఅవుట్‌లో ప్లాట్ నం.143 & ప్లాట్ నం.144 పై 45.0చ.గ.లు (పూర్తి విస్తీర్ణం 472.0చ.గ.లకుగాను) 45.0చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని ల్యాండ్ భాగంతో 1500.0చ.అ.లు (ఉమ్మడి ఏరియా& కార్ పార్కింగ్ ఏరియాతోకలిపి) ప్లింత్ ఏరియా కలిగిన రెండవ అంతస్తులో అసంపూర్తి ఫ్లాట్ నం.201 మొత్తం. మరియు సరిహద్దులు: ప్లాట్ నం.143& 144 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.145, దక్షిణం: 40-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు 115 & 116, ఫ్లాట్ నం.201 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	29/07/2024 Rs. 56,74,349.00/-	13/05/2024
10.	శ్రీవిద్య పేరాల / శ్రీనివాస్ రావు పేరాల/ నం. ఇ.నం.2-10-765, ఎస్‌బిహెచ్ కాలనీ, వడ్డేపల్లి × రోడ్, సుబేదారి, వరంగల్-506370/ LBHYD00003714165	షెడ్యూలు-ఎ: ఆస్తి ల్యాండ్ (ఏదైతే నిర్మించిన భవనము ఆవరణలో) గోపన్నపల్లి గ్రామం, శేరిలింగంపల్లి రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి పరిధుల్లో, రంగారెడ్డి జిల్లా, టి.ఎస్ వద్దగల సర్వే నం.37/2లో ఎక.21-00గుంటలు) లేదా 80936.50చ.మీలు లేదా 96800చ.గ.ల పూర్తి ల్యాండ్‌నకుగాను ఎక.20.00గుంటల విస్తీర్ణపు ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.37/1లో ల్యాండ్ భాగం, దక్షిణం: సర్వే నం.37/1లో ల్యాండ్ భాగం, తూర్పు: మణికొండ సరిహద్దు, పడమర: సర్వే నం.37/1లో ల్యాండ్. షెడ్యూలు "బి": ఆస్తి/ఫ్లాట్ (కొనుగోలుదారుకు ఆస్తిని విక్రయించ అంగీకారం జరిగింది) షెడ్యూలు "ఎ" ఆస్తినకుగాను 59చ.గ.లకు సమానమైన విడదీయలేని ల్యాండ్ భాగంతోపాటు "మై హోమ్ విహంగ"గా పేరుగల బహుళ అంతస్తుల నివాస భవనములో రెండు కార్ల పార్కింగ్స్ (బేస్మెంట్-2లో నం.30&31)తోపాటు టవర్ నం.9 యొక్క బ్లాక్ నం.1బిలో 12వ అంతస్తుపై నివాస ఫ్లాట్ నం.1201గల ఉమ్మడి ఏరియాతో కలిపి 2160చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియాతో నివాసిత ఫ్లాట్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	30/07/2024 Rs. 48,65,720.00/-	13/05/2024
11.	శ్రీనివాస్ రావు పేరాల & పేరాల శ్రీదేవి/ ఇంటి నెం.2-10-765, ఎస్‌బిహెచ్ కాలనీ, వడ్డేపల్లి × రోడ్, సుబేదారి, వరంగల్-506370/ LBHYD00005040865	షెడ్యూల్ "ఏ": ఆస్తి స్థలం (పెంచిన బిల్డింగ్ ఆవరణ): గోపన్‌పల్లి గ్రామం, శేరిలింగంపల్లి రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి పరిధిలో రంగారెడ్డి జిల్లా, తెలంగాణలోని సర్వే నెం.37/2లో ఎక 21.00 గుంటలు లేదా 80963.50చ.మీ.లు. లేదా 96800 చ.గ.ల పూర్తి విస్తీర్ణపు భూమిలోని ఎక. 20.00 గుంటలు విస్తీర్ణపు భూమి మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం.37/1లో కొంత భూమి, దక్షిణం: సర్వే నెం.37/1లో కొంత భూమి, తూర్పు: మణికొండ సరిహద్దు, పడమర: సర్వే నెం.37/1 లో భూమి. షెడ్యూల్ "బి" ఆస్తి/ ఫ్లాట్ (దీని ద్వారా ఆస్తి కొనుగోలుదారు/లకి విక్రయించడానికి అంగీకరించబడింది): షెడ్యూల్ "ఏ" ఆస్తిలోని 59 చ.గ.లకు సమానమైన విడదీయలేని స్థల భాగంతో "మై హోమ్ విహంగ" గా తెలిసిన మల్టీస్టోర్డ్ నివాసిత బిల్డింగ్ కాంప్లెక్‌లోని (నెం.30& 31గల బేస్‌మెంట్ నెం.2లోనిది) రెండు కారుపార్కింగ్‌తోపాటుగా టవర్ నెం.9 యొక్కబ్లాక్ నెం.1బి, 12వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.1201 కలిగిన ఉమ్మడి ఏరియాతోకలిపి సూపర్ బిల్టప్ ఏరియా యొక్క 1260చ.అ.ల విస్తీర్ణపు నివాసిత ఫ్లాట్ మొత్తం భాగం మరియు అపార్ట్‌మెంట్ సరిహద్దులుగా ఉంది: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.	30/07/2024 Rs. 31,82,493.00/-	13/05/2024
12.	బస్వద్ దేవదర్శన్ & మీరాబాయి బస్వద్ & బస్వద్ మారుతి / ఫ్లాట్ నం.206 పార్ట్, భవ్యసాయి హై స్కూల్ దగ్గర, గ్రీన్ హిల్స్ కాలనీ, బహదూర్ పల్లి గ్రామం, రంగారెడ్డి-500043/ LBHYD00005850467	(ఆస్తి ల్యాండ్ (ఏదైతే నిర్మించిన భవనం ఆవరణ) బహాదుర్‌పల్లి గ్రామం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టి.ఎస్. వద్దగల సర్వే నం.129 లో 860చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 150చ.గ.లు లేదా 125.40చ.మీ.ల పూర్తి విస్తీర్ణంతో ప్లాట్ నం.7/పార్ట్ (తూర్పు వైపు భాగం)పై ఇంటి నం. 4-24/2/ఏ (పిటిన్ నెం.1232103984) మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: 18' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ల్యాండ్ (ప్లాట్స్), తూర్పు: ప్లాట్ నం.8, పడమర: ప్లాట్ నం.7/పార్ట్.	29/07/2024 Rs. 40,92,795.00/-	30/05/2024
13.	బండి వెంకట శ్రీనివాసులు/ కె. ప్రవీణ్ కుమార్/ 14-82పి & టి.కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500036/ TBHYD00006269843	పి& టి కాలనీ, గడ్డిఅన్నారం గ్రామం & మున్సిపాలిటీ, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా సరూర్‌నగర్ పరిధిలోని సర్వే నెం.252లోనిగల 214.00 చ.గ.లు లేదా 179.00చ.అ.ల విస్తీర్ణంతో, మొత్తం: 1800.00చ.అ.ల పూర్తి విస్తీర్ణంలో 900చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 900చ.అ.ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం.14-82 (పాత నెం.7-10-ఏ) మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం.14-81, దక్షిణం: ఇంటి నెం.14-82/1 (పాత 7-10-ఏ/1), తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 30' వెడల్పు రోడ్డు.	28/06/2024 Rs. 59,52,808.00/-	05/05/2024

నోటీసుకు ప్రత్యామ్నాయంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: సెప్టెంబర్ 05, 2024
ప్రదేశం: హైదరాబాద్

విధేయతతో, అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున.

6న వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేపీ బృందాల పర్యటన : ప్రేమేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఈ నెల ఆరో తేదీన తమ పార్టీకి చెందిన రెండు బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం, కోదాడ ప్రాంతాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డితో పాటు తను పర్యటిస్తానని తెలిపారు. మహబూబాబాద్, ములుగు ప్రాంతాల్లో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే రామారావుతో కూడిన మరో బృందం పర్యటిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని తెలిపారు.

VINEET LABORATORIES LIMITED

Regd Office: SY. No. 11/A3, Saheb Nagar, Kurdu Vill, Chintal Kunta, Eshwaramma Nilayam, L B Nagar, Hyderabad, Telangana-500074, India.
CIN:L24304TG2016PLC112888

8వ వార్షిక సర్వసభ్య సమావేశం (వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల (ఓఎవిఎం) ద్వారా నిర్వహణ మరియు ఇ-ఓటింగ్ సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క 8వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) శుక్రవారం, 27,సెప్టెంబర్,2024 తేదీన శుక్రవారం ఉ.గం.9-00కు (ఐఎస్‌టి) చిరునామా: సర్వే నెం.11/ఏ3, సాహెబ్ నగర్, కుర్దు గ్రామం, చింతలకుంట, ఈశ్వరమ్మ నిలయం, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500074 చిరునామా వద్ద వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ("ఓఎవిఎం") ద్వారా నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును. ఏజిఎం నోటీసుతో పాటుగా 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను ఇ-మెయిల్ ద్వారా పంపించే ప్రక్రియ 04, సెప్టెంబర్,2024 తేదీన పూర్తయింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) వారి ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్స్‌కు సమ్మతిగా జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది:8,ఏప్రిల్,2020, 17/2020, తేది:13,ఏప్రిల్,2020, " కోవిడ్-19 విపత్కర పరిస్థితుల దృష్ట్యా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా సాధారణ మరియు అసాధారణ తీర్మానాలను ప్రవేశపెట్టడం కోసం" జనరల్ సర్క్యులర్ నెం.20/2020, తేది:5,మే,2020,10/2022, తేది:28,డిసెంబర్,2022 మరియు దీని తదనంతరం సర్క్యులర్స్, జనరల్ సర్క్యులర్ నెం.09/2024, తేది:25,సెప్టెంబర్,2023 మరియు సెబి/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167, తేది:07,అక్టోబర్,2023 " వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నిర్వహణ (ఏజిఎం) వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా (విసి) లేదా ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ద్వారా (వీటన్నింటిని కలుపుకొని "ఎంసిఏ సర్క్యులర్"గా పేర్కొనాలి) ప్రకారం విసి లేదా ఓఎవిఎం ద్వారా ఏజిఎం నిర్వహించేందుకు వీలుగా సభ్యుల యొక్క ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా నిర్వహించబడును. ఎంసిఏ సర్క్యులర్స్‌కు సమ్మతిగా మరియు కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎం నిర్వహించబడును. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి") వారి ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79, తేది:12,మే,2020, SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11, తేది:15,జనవరి,2021, సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62, తేది:13,మే,2022,సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P/2023/04, తేది: 5,జనవరి,2023 మరియు సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167,తేది:7,అక్టోబర్,2023 ప్రకారం (వీటిని ఉమ్మడిగా "సెబి సర్క్యులర్స్"గా రిఫర్ చేయాలి) ఏజిఎం నోటీసు మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) లేదా సంబంధిత డిపాజిటరీల (డిపిస్) వద్ద రిజిస్టర్ చేసుకున్నారో వారందరికీ ఎలక్ట్రానిక్ రూపంలో పంపించడం జరిగింది. పైన పేర్కొన్న డాక్యుమెంట్లు కంపెనీ యొక్క వెబ్‌సైట్ http://vineetlabs.co.in/annual-reports-2023-2024 వద్ద మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు www.nseindia.com మరియు సిడిఎస్‌ఎల్ యొక్క వెబ్‌సైట్ (రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కోసం ఏర్పాటు చేయబడిన ఏజెన్సీ మరియు ఏజిఎం కొనసాగుతున్న ఇ-ఓటింగ్ విధానం ద్వారా)అనగా www.evotingindia.comద్వారా నిర్వహించబడును. విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనేందుకు సభ్యులంతా భాగస్వామ్యం కావొచ్చును మరియు వారి యొక్క హాజరును కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 103 ప్రకారం కోరమ్ నిమిత్తం లెక్కించబడును. ఏజిఎం నోటీసులో పాల్గొనేందుకు అవసరమైన సూచనలు ఇవ్వబడినవి.

ఏజిఎం నోటీసులో పొందుపర్చబడిన తీర్మానాలపై ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు వీలుగా సౌలభ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఏజిఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా సభ్యులంతా ఓటు నమోదు చేయవచ్చును లేదా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఓటు నమోదు చేయవచ్చును. ఏజిఎం నోటీసులో రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు ఇవ్వబడినవి.

భౌతిక రూపంలో వాటాలను కల్గివున్న సభ్యులు లేదా డీమెటీరియలైజ్ రూపంలో వాటాలను కల్గివున్న వారు కటాఫ్ తేది:(19, సెప్టెంబర్,2024 నాటికి వారి యొక్క ఓట్లను ఎలక్ట్రానిక్ రూపంలో ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం సిడిఎస్‌ఎల్ ద్వారా ('రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా) నిర్వహించబడును. పుస్తక ముగింపు తేదీలు: సెప్టెంబర్19,2024 నుంచి 27,సెప్టెంబర్,2024 వరకు (రెండు రోజులు కలుపుకొని)

సభ్యులంతా దిగువ విషయాలను గమనించాల్సిందిగా కోరడమైనది:

1. రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఏజియం వద్ద భౌతిక బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఏజియం నోటీసులో ఇవ్వబడిన వ్యాపారంను సమీక్షించవచ్చును.
2. మంగళవారం, 24 సెప్టెంబర్ 2024న ఉ:09:00గం.లకు (ఐఎస్‌టి) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభమగును
3. గురువారం, 26 సెప్టెంబర్, 2024న సా:5:00గం.లకు (ఐఎస్‌టి) ముగిస్తుంది.
4. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు కోసం ఓటు నిర్ధారణ అర్హత కోసం కటాఫ్ తేదీగా 19,సెప్టెంబర్,2024 నిర్ణయించబడింది.
5. రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ సెప్టెంబర్ 26, 2024న సా.5:00గం.ల తరువాత నిలిపివేయబడుతుంది.

కంపెనీ ద్వారా వాటాలను కల్గివున్న సభ్యులు, ఏజిఎం నోటీసు పొందిన తర్వాత మరియు కటాఫ్ తేదీ 26, సెప్టెంబర్,2024 నాటికి వాటాలను కల్గివున్న సభ్యులు helpdesk.evoting @cdslindia.com మెయిల్‌కు పంపించి యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. ఒకవేళ సిడిఎస్‌ఎల్ వద్ద ఇ-ఓటింగ్ కోసం సభ్యులు రిజిస్టర్ అయినట్లయితే ప్రస్తుతమున్న లాగిన్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చును.

సభ్యులు గమనించాల్సింది: ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ సెప్టెంబర్ 26, 2024 తేదీన సా.5:00గం.ల తరువాత సిడిఎస్‌ఎల్ ద్వారా నిలిపివేయబడుతుంది మరియు సభ్యుడి చేత తీర్మానం పై ఒక సారి ఓటువేయబడిన, సభ్యుడు తిరిగి విధంగా దానిని మార్చుకొనుటకు అనుమతించబడదు. బి) ఏజియం వద్ద ఓటింగ్ కొరకు సదుపాయం అందుబాటులో ఉంటుంది మరియు ఆట్టి సభ్యులు ఏజియంలో హాజరవవచ్చును మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాల పై వారి ఓటును వేయని ఎవరైనా మరియు దాని కొరకు బాధపడాల్సిన అవసరం లేదు, వారు ఏజియం వద్ద ఓటువేయుటకు అర్హత కలిగియుంటారు. సి) సభ్యులు ఏజియంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించిన ఎవరైనా సభ్యులు ఏజియంకు హాజరవవచ్చును కాని, ఏజియం వద్ద తిరిగి ఓటు వేయుటకు అనుమతించబడరు. మరియు డి) సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారు మరియు కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించే లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేరు నమోదై ఉన్నవారు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మరియు ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హులు.

డీమెటీరియలైజ్ విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులు రిమోట్‌గా ఓటువేయుట విధానం ఎవరైతే ఏజియం నోటీసులో ఇవ్వబడిన వారి ఇ-మెయిల్ అడ్రెస్ రిజిస్టర్ కాని సభ్యుల కొరకు సమకూర్చబడినవి.

సభ్యులు (1) డీమెటీరియలైజ్ విధానంలో వాటాలు కలిగియుండుట కొరకు మరియు (2) ఎవరైతే వారి ఇ-మెయిల్ చిరునామాను మరియు మొబైల్ నం. రిజిస్టరుచేసుకొని సభ్యులు సదరు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ ఐడీ& ఫోన్ నం.ను నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది. మరియు సభ్యులు కంపెనీ రిజిస్ట్రార్ & వాటా బదిలీ ఏజెంట్, వెంచర్ క్యాపిటల్& కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రై.లి.ని investor.relations@vccipl.com వద్ద ఏజియం నోటీసుతోపాటు 2023-24 వార్షిక రిపోర్టు స్వీకరించుటకు ఆన్‌లైన్‌గా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సూచనలు కాపీని స్వీకరించుటకు సంప్రదించవచ్చును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని సందేహాలు/ సమస్యల విషయంలో, సభ్యులు హెల్ప్& తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు www.evotingindia.com వద్ద డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను సందర్శించాలి లేదా helpdesk.evoting@cdslindia.com కు మెయిల్ చేయాలి లేదా తదుపరి సందేహాల కొరకు శ్రీ రాకేశ్ దాల్వి, సీనియర్ మేనేజర్, (సిడిఎస్‌ఎల్) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ ఎం జోషి మార్గ్, లోయర్ ప్యారెల్ (ఈస్ట్), ముంబయి-400013 లేదా టోల్ ఫ్రీ నెం.1800 22 55 33ను కాల్‌చేయవచ్చును లేదా కంపెనీ యొక్క ఆర్‌టిఏ, వెంచర్ క్యాపిటల్& కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ , "ఆడం", డోర్ నెం.4-50/పి-2/57/4ఎఫ్& 5ఎఫ్, 4వ మరియు 5వ అంతస్తులు, ప్లాట్ నెం.57, జయభేరి ఎన్‌క్లేవ్,ఫేజ్-2, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500032, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. ఫోన్ : 91-40-23818475. ఇమెయిల్: investor.relations@vccipl.com వద్ద సంప్రదించవచ్చును.

For Vineet Laboratories Limited
సం/-
రమేష్ కుమార్ బండారి
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

తేది: 05-09-2024
ప్రదేశం: హైదరాబాద్

POKARNA LIMITED

CIN: L14102TG1991PLC013299,
105, First Floor, Surya Towers, S.P. Road, Secunderabad, Telangana, India – 500003. Tel: + 91 40 2789 7722, 27896361, 2784 4101
Fax: + 91 40 2784 2121, Email: igrc@pokarna.com, Website: www.pokarna.com

వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) నిర్వహించబడున్న 33వ వార్షిక సర్వసభ్య సమావేశం గురించిన వాటాదారులకు సమాచారం ప్రకటన

1) వాటాదారులు గమనించాల్సిందేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల (ఓఏవిఎం) ద్వారా సోమవారం, 30, సెప్టెంబర్, 2024న ఐఎస్‌టి ఉ.11.00గం.లకు పోకర్ణ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క సభ్యుల 33వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించబడును. కోవిడ్-19 ద్వారా నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020,తేది:8,ఏప్రిల్,2020, సర్క్యులర్ నెం.17/2020, 13 ఏప్రిల్, 2020, సర్క్యులర్ నెం.20/2020, తేది:05,మే,2020, సర్క్యులర్ నెం.02/2021,తేది: 13,జనవరి,2021, సర్క్యులర్ నెం. 19/2021, తేది:8 డిసెంబర్, 2021, సర్క్యులర్ నెం.21/2021, తేది: 14,డిసెంబర్,2021, సర్క్యులర్ నెం.2/2022, తేది:5,మే,2022, సర్క్యులర్ నెం.10/2022, తేది:28,డిసెంబర్,2022 మరియు జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది:25,సెప్టెంబర్,2023 (ఉమ్మడిగా "ఎంసిఏ సర్క్యులర్స్"గా పేర్కొనబడును) మరియు సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ సర్క్యులర్స్")చే జారీచేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి1/సిఐఆర్/పి/2020/79 తేది. 12 మే, 2020 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 తేది. 15 జనవరి, 2021, సర్క్యులర్ నెం. సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/పి/సిఐఆర్/2023/4, తేది:05,జనవరి,2023 మరియు సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167, తేది: 07,అక్టోబర్,2023 మరియు వీటితో పాటుగా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సంబంధిత సర్క్యులర్స్ (వీటన్నింటిని కలుపుకొని "సెబి సర్క్యులర్స్"గా పిలుస్తారు) ప్రకారం విసి/ఓఏవిఎం ద్వారా ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా ఏజిఎం నిర్వహించబడును.

2) సమావేశం వేదిక: కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: 105, మొదటి అంతస్తు, సూర్యటవర్స్, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ, ఇండియా-500003. వీసి/ ఓఏవిఎం వసతి ద్వారా మాత్రమే ఏజిఎంలో సభ్యులు హాజరు కావచ్చును మరియు పాల్గొనవచ్చును. ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొను విధానం లేదా ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా వారి ఓటును వినియోగించు విధానం ఏజిఎం నోటీసులో పేర్కొనబడినది. వీసి/ ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరవుతున్న సభ్యులను చట్టంలోని సెక్షన్ 103 క్రింద కోరం నిమిత్తం లెక్కించబడును.

3) బోర్డు రిపోర్టు, ఆడిటర్ల రిపోర్టు మరియు జతచేయుటకు అవసరమైన (అనగా వార్షిక రిపోర్టు 2023-24) ఇతర పత్రాలతోపాటుగా స్టాండ్‌ఎలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక నివేదికలతోసహా ఏజిఎం నోటీసు మరియు ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టును కంపెనీ లేదా డిపాజిటరీ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ)తో నమోదుచేసిన వారి ఇమెయిల్ ఐడిలుగల సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానంలో మాత్రమే పంపబడును. ఏజిఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.pokarna.com, కెఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్), కంపెనీ యొక్క ఆర్‌టిఏ: https://evoting.kfintech.com మరియు స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్స్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com మరియు బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

4) ఒకవేళ మీ ఇమెయిల్ ఐడి కంపెనీ/ ఆర్‌టిఏ/డిపాజిటరీల వద్ద ఇదివరకే నమోదుచేసిన వారికి ఇ-ఓటింగ్ కొరకు లాగిన్ వివరాలు మీ రిజిస్టర్డు ఇమెయిల్ ఐడిపై పంపబడును. అవే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను వీసి/ ఓఏవిఎం ద్వారా ఏజిఎం హాజరుకు కూడాను ఉపయోగించవచ్చును.

5) కంపెనీ/ కెఫిన్‌టెక్/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రెస్‌ను రిజిస్టర్డు చేయని/ అప్‌డేట్ చేయని సభ్యుల విషయంలో, మీ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను జనరేట్ చేయుటకు దిగువ స్టెప్స్‌ను దయచేసి అనుసరించండి.

ఎ) భౌతిక విధానంలో వాటాలను కలిగి మరియు కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రెస్‌ను రిజిస్టర్డు చేయని/ అప్‌డేట్‌చేయని వారు einward.ris@kfintech.com వద్ద ఫోలియో నెంబరు, వాటాదారుల పేరు మరియు పాన్ కార్డు మరియు ఆధార్ కార్డు యొక్క సెల్ఫ్-అటెస్టెడ్ కాపీ వివరాలతో కంపెనీ యొక్క ఆర్‌టిఏ, కెఫిన్‌టెక్‌కు వ్రాయుటచే వాటిని రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవాలి.

బి) డీమెటీరియలైజ్ విధానంలో వాటాలను కలిగిన సభ్యులు మరియు డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)తో వారి ఇమెయిల్ ఐడిలను నమోదుచేయని వారు, వారి డీమాట్ ఖాతాలతో నిర్వహించబడుతున్న డిపితో వారి మెయిల్‌ను రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవాలి.

సి) వెరిఫికేషన్ గడువు తరువాత, మీ నమోదిత ఇమెయిల్ అడ్రెస్‌కు మీ ఇ-ఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను కెఫిన్‌టెక్ పంపిస్తుంది.

6) 31 మార్చి, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ. 2/- (రూపాయలు రెండు మాత్రమే) ముఖ విలువగల ఈక్విటీ వాటాకు 30% (ముప్పై శాతం) (అనగా రూ.0.60 (రూపాయలు అరవై పైసలు మాత్రమే) డివిడెండ్‌ను 16,మే,2024 తేదీన నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సిఫారసు చేసింది, ఏజిఎం వద్ద వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుందని వాటాదారులు గమనించగలరు.

7) 31 మార్చి,2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి డివిడెండ్‌కు సభ్యుల అర్హతను నిర్ధారించేందుకు మరియు ఏజిఎం నిమిత్తం సోమవారం, 23, సెప్టెంబర్,2024 తేదీని 'రికార్డు తేది' గా కంపెనీ నిర్ణయించింది. సమావేశంలో ఒకవేళ డివిడెండ్ ప్రకటిస్తే, రికార్డు తేది నాటికి కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్‌లో పేరుగల సభ్యులకు చెల్లించబడును. డీమెటీరియలైజ్ విధానంలో నిర్వహించిన వాటాలకు సంబంధించి, ఆ తేది నాటికి లబ్ధిదారులైన యజమానులకు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్‌చే సమర్పించిన పేరుగల సభ్యులకు చెల్లించబడును. ఈక్విటీ వాటాలపై డివిడెండ్‌ను సమావేశంలో ప్రకటిస్తే, ఈ సమావేశం తేది నుండి 30 రోజుల్లోపు క్రెడిట్/ డిస్పాచ్ చేయబడును.

8) ఏజిఎం వద్ద వాటాదారులచే ఒకవేళ డివిడెండ్ ఆమోదిస్తే, కంపెనీయొక్క ఆర్‌టిఏ/ డిపిలతో వారి బ్యాంకు ఖాతా వివరాలను అప్‌డేట్‌చేసిన అట్టి వాటాదారులకు వివిధ ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ విధానాల ద్వారా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా చెల్లించబడును. వారి బ్యాంకు ఖాతా వివరాలను అప్‌డేట్‌చేయని అట్టి వాటాదారులకు, డివిడెండ్ వారెంట్లు/ డిమాండ్ డ్రాఫ్టులు/ చెక్కులను వారి సాధారణ చిరునామాలకు పంపబడుతుంది. పేమెంట్ తేదీన వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా డివిడెండ్‌ను స్వీకరించుటకు మరియు స్వీకరించిన డివిడెండ్‌లో జాప్యం నివారించుటకు, ఫిజికల్ విధానంలో నిర్వహించిన వాటాలకు సంబంధించి కెఫిన్‌టెక్‌తో మరియు ఎలక్ట్రానిక్ రూపంలో నిర్వహించినవాటాల విషయంలో వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వాటాదారులయొక్క పేరుతో క్యాన్సల్డ్ చెక్ యొక్క కాపీతోపాటుగా వారి బ్యాంకు వివరాలు (అనగా బ్యాంకు& బ్రాంచ్ పేరు, బ్యాంకు ఖాతా వివరాలు, 9 అంకెల ఎంఐసిఆర్ నెంబరు, 11 అంకెల ఐఎఫ్ఎస్ కోడ్ మరియు ఖాతా రకాన్ని) వాటాదారులు అప్‌డేట్ చేసుకోవాలి.

9) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఏజిఎం నిమిత్తం సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు మంగళవారం, 24,సెప్టెంబర్,2024 నుంచి సోమవారం, 30, సెప్టెంబర్, 2024 వరకు (రెండు రోజులతో కలుపుకొని) ఏజిఎం సమావేశం నిమిత్తం మరియు 2023-24 ఆర్థిక సంవత్సరం డివిడెండ్ చెల్లింపు నిమిత్తం మూసివేయబడి ఉంటాయి, ఈమేరకు ఏజిఎం వద్ద వాటాదారుల సమ్మతికి లోబడి ఉంటుంది.

పోకర్ణ లిమిటెడ్ తరఫున మరియు కొరకు
సం/-
ప్రతిమా భాందు గులాంకర్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 05, సెప్టెంబర్,2024

ఐటీకి గ్లోబల్ ఏఐ సదస్సు ఊతం

- నేటి నుంచి హైదరాబాద్‌లో నిర్వహణ
- ప్రపంచం నలుమూలల నుంచి రెండు వేల మంది హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేటి నుంచి రెండ్రోజుల పాటు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరగనున్న గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) సదస్సు తెలంగాణ ఐటీ రంగానికి ఊతమివ్వనుందని భావిస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు, సంస్థల ప్రతినిధులు రెండు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఏఐ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులు, కొత్త ఆవిష్కరణలు, సమాజంపై ప్రభావం, నియంత్రణ, భవిష్యత్ అవకాశాలపై తమ ఆలోచనలను పంచుకుంటారు. నూతన సాంకేతికత పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్ట్‌లను ఈ సదస్సులో ప్రదర్శిస్తారు. రెండు రోజుల ఈవెంట్‌లో ప్రధాన వేదికతో పాటు నాలుగు అదనపు వేదికలు ఏర్పాటు చేశారు. అన్ని వేదికలపై వేర్వేరు అంశాలపై చర్చలు, ఇష్టాగోష్టి సెషన్స్ నిర్వహించే ఏర్పాట్లు చేశారు. హై-ప్రొఫైల్ ప్యానెల్ డిస్కషన్స్, ఇంటరాక్టివ్ సెషన్‌లు ఏర్పాటు చేశారు. ఐటీ రంగంలో ప్రపంచంలో అందరి దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. అనంతరం రాష్ట్రంలో ఏఐ అభివృద్ధి ప్రణాళికపై రోడ్ మ్యాప్‌ను విడుదల చేస్తారు.

వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలి

- మహేష్ భగవత్ కు బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో అడిషనల్ డీజీ మహేష్ భగవత్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, మాధవరం కృష్ణారావు వినతిపత్రం సమర్పించారు. ఈ దాడిని సీఎం కార్యాలయం పర్యవేక్షించిందనీ, దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలకు పోలీసులు అండగా నిలిచారని వారు ఆరోపించారు. దాడులకు పాల్పడ్డ వారి వివరాలను పోలీసులకు అందజేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల సద్వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- మాజీ మంత్రి హరీశ్‌రావు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల సద్వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ ఖాతాలో ఉన్న రూ.1,345.15 కోట్ల నిధులను ఎందుకు వినియోగించుకోలేదని ప్రశ్నించారు. ఈ ఏడాదికి సంబంధించి రూ. 208 కోట్లు సైతం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి జూన్‌లోనే జమ అయ్యాయని తెలిపారు. కేంద్రానికి యుటిలైజేషన్ లెటర్ ఇవ్వక పోవడంతోనే నిధులు మురిగి పోయాయని విమర్శించారు. వరద ప్రభావం పై ఇప్పటివరకు కేంద్రానికి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వ లేదని ఆరోపించారు. .కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లేఖతో ప్రభుత్వ వైఫల్యం బట్టబయలైందని గుర్తు చేశారు. సర్కార్ అవగాహనరాహిత్యం, నిర్లక్ష్యపు పోకడలు రాష్ట్ర ప్రయోజనాలకు పెను శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.

వరద సాయంపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద సాయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. 2022లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన వరదల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి క్లౌడ్-బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన నాయకులు ఇప్పుడు సర్కార్ వైఫల్యమంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. వరదల్లో కారు కొట్టుకుపోయి చనిపోయిన సైంటిస్టు నునావత్ అశ్విని కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి వారికి భరోసా కల్పించామని గుర్తు చేశారు. చనిపోయిన కుటుంబాలను పరామర్శించాలన్న సోయి బీఆర్ఎస్ పెద్దలకు లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. జైలు నుంచి వచ్చిన బిడ్డను ఆశీర్వదించడానికి సమయమున్న కేసీఆర్‌కు, వరద కష్టాల్లో ఉన్న ప్రజలను పరామర్శించడానికి ఎందుకు గడపదాటి రావడం లేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు నేలవిడిచి సాము చేసినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. అమెరికాలో ఉన్న కేటీఆర్, రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియకుండా, ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయాలు మాని వరద బాధితులకు నిజాయితీగా సాయం చేయాలని పొంగులేటి సూచించారు.

నిబంధనల మేరకు చర్యలు

- ఎమ్మెల్యే వీరేశంకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హామీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

శాసనసభ సభ్యుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. సభ్యుల హక్కులకు, గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా శాసనసభ నియమాల ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. తన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై బుధవారం హైదరాబాద్‌లో స్పీకర్‌కు ఎమ్మెల్యే వేముల వీరేశం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వీరేశం తనకు జరిగిన సంఘటనను తనకు వివరించారని తెలిపారు. వారి ఆవేదనను తాను అర్థం చేసుకున్నట్టు చెప్పారు. వెంటనే అధికారులను నుంచి పూర్తి వివరాలు తెప్పించుకుంటానని తెలిపారు.

డీసీపీ, ఏసీపీపై చర్యలు తీసుకోండి

- నా హక్కులకు భంగం కలిగించారు : ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి నల్లగొండ సమీక్ష సమావేశానికి వస్తున్న మంత్రులకు స్వాగతం పలికేందుకు వెళ్లిన తన పట్ల డీసీపీ, ఏసీపీ వ్యవహరించిన తీరు తనను అవమానించేదిగా ఉందనీ, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం స్పీకర్‌ను కోరారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసినంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం మారినా పోలీసుల తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న పోకడలనే పోలీసులు ఇంకా కొనసాగిస్తున్నారన్నారు. నల్లగొండ జిల్లాలో ఒకరిద్దరు పోలీసు అధికారులు ఇంకా గత ప్రభుత్వంలో ఉన్నట్టే ఉందన్నారు. మమ్మల్ని గుర్తు పట్టని వారు మాకు ఎలాంటి రక్షణ కల్పిస్తారు. ప్రొటోకాల్ పాటించని అధికారులను పిలిచి విచారణ చేస్తానని స్పీకర్ చెప్పారన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 94, 90 ప్రకారం తన హక్కులకు భంగం, విధులకు ఆటంకం కలిగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారు వ్యవహరించిన తీరు తనను అవమానించడమే కాదనీ, తనను ఎన్నుకున్న నకిరేకల్ నియోజకవర్గ ప్రజలను కూడా అవమానించడమేనన్నారు. ప్రజాసేవలను రక్షించడం, ప్రొటోకాల్ పాటించడం వారి విధి అన్నారు. గత పాలకుల విధానాలను ఇంకా పోలీస్‌వ్యవస్థ కొనసాగిస్తున్నదనీ, దాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. వారి చర్యలు శత్రువుల ముందు ప్రజాప్రతినిధులను బలహీన పరిచేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

అధికారులతో వరద నిర్వహణ కమిటీలెయ్యండి

కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండండి

- పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించండి
- రికార్డు వర్షపాతం, కబ్జాలే వరదలకు కారణం
- జలాశయాల్లోని అక్రమ కట్టడాల జాబితాను కలెక్టర్లకివ్వండి
- రహదారుల పునరుద్ధరణకు తక్షణ అవసరంగా రూ. 24 కోట్లు మంజూరు : జిల్లా అధికారుల టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి డాక్టర్ సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరదల నిర్వహణ కోసం ప్రతి మండలంలోనూ ఒక కమిటీ వేయాలని అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) సూచించారు. భారీవర్షాలు, వరదల కారణంగా కష్టకాలంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి అండగా నిలవాలని ఆదేశించారు. వారికి ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగు నీటి సరఫరా శాఖలపై ఆ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకార్ రెడ్డి, పీఆర్ ఇంజినీరింగ్ ఈఎన్సీ కనకరత్నంతో కలిసి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల వారీగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టిన పనుల గురించి ఆరా తీశారు. తక్షణం చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. రహదారుల పునరుద్ధరణ కోసం తక్షణ అవసరంగా రూ.24 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.

విపత్తుల సమయంలో ముందస్తుగా అప్రమత్తమయ్యేందుకు ప్రతి మండలంలో ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీలు నియమించాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో ఐదుగురు సభ్యుల కమిటీ మంచి ఫలితాలనిచ్చిందనీ, ఇదే విధంగా అన్ని మండలాల్లో ఎంపీడీవో, ఎస్ఐ, ఎమ్మార్వో స్థానిక అధికారులతో కమిటీలు వేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగులు, కాలువలపై వెలసిన అక్రమ కట్టడాలను గుర్తించి..వాటి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లకు అందచేయాలని నొక్కిచెప్పారు. పెద్దల కబ్జాలతో పేదలు వరదపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాల కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లో తమ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై మరింత దృష్టి సారించాలనీ, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను కచ్చితంగా ఎప్పటికప్పుడు శుద్ధి చేయాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల తాగు నీరు కలుషితమయ్యే ప్రమాదమున్న నేపథ్యంలో క్లోరినేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కష్టకాలంలో చిత్తశుద్ధితో పనిచేసే సిబ్బందిని గుర్తించి ప్రశంసి స్తామనీ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా కొంత మంది ఉద్యోగులు కొత్త కొత్త డిమాండ్లు తెరమీదకు తేవడాన్ని తప్పుబట్టారు. వరద బాధితుల కోసం ఒక రోజు జీతాన్ని ప్రభుత్వ ఉద్యోగులు త్యాగం చేయడాన్ని అభినందించారు. కొన్ని రోజుల పాటు ఉద్యోగులు శ్రమదానం చేయాలని కోరారు. వర్షాలు, వరదల్లో ప్రమాదవశాత్తు మరణించిన వారి జాబితాను ప్రభుత్వానికి అందించాలని సూచించారు. వరదలపై గ్రామాల వారీగా నివేదికలు రూపొందిస్తే వర్షాల సమయంలో జాగ్రత్తలు తీసుకోవచ్చుననీ, వీలైనంత మేరకు నష్టనివారణ చర్యలు చేపట్టవచ్చునని చెప్పారు.

రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ప్రమాణం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిషేక్ మను సింఘ్వీ ప్రమాణం చేశారు. బుధవారం పార్లమెంట్‌లోని తన ఛాంబర్‌లో రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ ఇటీవల ఎగువ సభకు ఎన్నికైన ఐదుగురు సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, ఇతర నేతలు పాల్గొన్నారు. సీనియర్ నేత కే కేశవరావు రాజీనామాతో తెలంగాణ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయ్యింది. ఇదే సమయంలో తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 12 స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి గత నెల 21 వరకు నామినేషన్లకు చివరి తేదీ ఉండగా, ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో గత నెల 28న జరిగిన రాజ్య సభ ఉప ఎన్నికల్లో తెలంగాణ నుంచి సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా చైర్మెన్ జగదీప్ ధన్కర్ సింఘ్వీతో ప్రమాణం చేయించారు. సింఘ్వీ రాజ్యసభ సభ్యులుగా 2026 ఏప్రిల్ వరకు కొనసాగనున్నారు. ఇక సింఘ్వీనే కాకుండా... మిగిలిన 11 స్థానాలకు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు. ఇప్పటికే పలువురు ఎంపీలుగా బాధ్యతలు స్వీకరించగా... తాజాగా బీజేపీ నుంచి నలుగురు బీజేపి సభ్యులు ప్రమాణం చేశారు. ఇందులో రమేశ్వర్ తేలి (అస్సాం), కిరణ్ చౌదరి(హర్యానా), జార్జ్ కురియన్(మధ్య ప్రదేశ్), డి మోహన్ పాటిల్(మహారాష్ట్ర) ఉన్నారు.

విద్యుత్ శాఖలో సామాజిక న్యాయాన్ని పాటించండి

ఎంపీ ఆర్.కృష్ణయ్య

- విద్యుత్ సౌధ వద్ద మహాధర్నా



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యుత్ శాఖలో ఏ తరగతికీ అన్యాయం జరగకుండా సామాజిక న్యాయాన్ని పాటించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విద్యుత్ ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌధాలో బుధవారం తెలంగాణ విద్యుత్ బీసీ అండ్ ఓసీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య హాజరై ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ... ఒక సామాజిక తరగతికి అన్యాయం జరుగుతుందంటే మరో తరగతికి అధికంగా దక్కుందని భావించాల్సి వస్తుందన్నారు. ఉన్నత విద్యావంతులు పని చేసే విద్యుత్ శాఖలోనే ఇలా జరిగితే ఇతర శాఖల్లో మరింత ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు ఓసీలకు సైతం న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో ఉన్నతాధికారులంతా ఐఏఎస్‌లే ఉన్నందున.. ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ఓబీసీ చైర్మెన్ కుమారస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పడి పది నెలలైనా తాము మౌనంగా ఉండటానికి ప్రధాన కారణం ప్రభుత్వంపై పూర్తి భరోసానేనన్నారు. ఇప్పుడు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఈ మహాధర్నా చేపట్టలేదని, తమ ఐక్యతను తెలియజేయడానికే అని వివరించారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో షరతులతో కల్పిస్తున్న ఉద్యోగోన్నతులపై ప్రభుత్వం వెంటనే హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా జుడీషియల్ కమిషనర్‌తో విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, కన్వీనర్ వెంకన్నగౌడ్, కో కన్వీనర్ భాను ప్రకాష్, 33 జిల్లాల విద్యుత్ ఉద్యోగులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత మహిళ కుటుంబానికి అండగా ఉంటాం

- మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆసిఫాబాద్ జిల్లాలో ఆటో డ్రైవర్ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధిత మహిళ కుటుంబానికి అండగా ఉంటామని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో బాధిత మహిళను సీతక్క పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యమందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఆస్పత్రి నుంచి సంబంధిత జిల్లా ఎస్పీతో మాట్లాడారు. దాడి ఘటన వెలుగులోనికి రాగానే నిందితున్ని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. జైనూరు ఆదివాసీ యువత సంయమనంతో ఉండాలని కోరారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

రఘుకు పరామర్శ

కాలేయ వ్యాధికి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముద్రబోయిన రఘును మంత్రి సీతక్క పరామర్శించారు. ములుగు జిల్లా, ఏటూరు నాగారాం మండలం, షాపెల్లి గ్రామానికి చెందిన రఘుకు అందిస్తున్న చికిత్సను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందిని ఆమె కోరారు.

ఉద్యోగాల భర్తీలో ఎస్సీ వర్గీకరణ పాటించండి

- లేకపోతే నియామకాలు నిలిపేయండి : టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డికి మంద కృష్ణ మాదిగ వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

టీజీపీఎస్సీ భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారం చేపట్టాలి లేదా వర్గీకరణ అమలుల్లోకి వచ్చే వరకు ఆ నియామ కాలను నిలిపివేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కోరారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లో టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డికి ఆయన వినతిపత్రం సమర్పించారు. వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరగడంతో వర్గీకరణ కోసం ఉద్యమం మొదలైందని తెలిపారు. ఈ నేపథ్యం లో ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ సుప్రీం కోర్టు రాష్ట్రాలను ఆదేశించిందని పేర్కొన్నారు. దీంతో మాదిగ విద్యార్థుల్లో ఆశలు రేకెత్తాయని తెలిపారు. ప్రస్తుతం పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లోనే మాదిగలకు న్యాయం జరగకపోతే ఇంకెప్పుడూ జరగదని ఆయన వివరించారు.

గురువు పాత్ర సమాజంలో వెలకట్టలేనిది: కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థికి దశ, దిశను చూపించే గురువు పాత్ర సమాజంలో వెలకట్ట లేనిదని అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం (సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి) సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. చదువు మాత్రమే అన్ని రకాల అణచివేతలు, నిర్బంధాల నుంచి స్వేచ్ఛను ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. సమర్థుడైన గురువు మాత్రమే తనలాంటి సమర్థులైన గురువులను తయారుచేయగలడనీ, దేశగమనాన్ని మార్చగల శక్తి అలాంటి వారికే ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పేందుకుగాను విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి : ఏలేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మజ్లిస్‌కు భయపడి విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని విమర్శించారు. అప్పట్లో తెలంగాణ నుంచి కర్నాటక, మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీ చేశారు కానీ ఓవైసీకి భయపడి మంత్రి పదవి ఇవ్వడం లేదని విమర్శించారు. నాలుగురోజులు రాష్ట్రంలో కురిసిన వర్షాల కారణంగా హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలతో పలు ప్రాంతాల్లో భారీ ఆస్తినష్టం, అక్కడక్కడా ప్రాణనష్టం జరగడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో జరిగిన పంట నష్టం, దెబ్బతిన్న రోడ్లు, రైల్వే లైన్ల గురించి కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సీఎంతో స్వయంగా ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాట్లాడారనీ, రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నష్ట అంచనాల నివేదిక ఆధారంగా కేంద్రం తగు సాయం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రెండు కేంద్ర బృందాలు ఏరియల్ సర్వే చేసి కేంద్రానికి నివేదిక అందిస్తాయని చెప్పారు. త్వరలో బీజేపీ బృందాలు రాష్ట్రంలో పర్యటిస్తాయన్నారు.

గాజాలో 24గంటల్లో 42మంది మృతి

- మొదటి దశ పోలియో డ్రైవ్ పూర్తి
- కాల్పుల విరమణపై అమెరికా నిజాయితీగా వ్యవహరించాలన్న హమాస్



గాజా : గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో గత 24గంటల్లో 42మంది పాలస్తీనియన్లు మరణించారు. 107మంది గాయపడ్డారు. బురెజి, మఘజి శరణార్ధ శిబిరాల్లో పెద్ద ఎత్తున పేలుళ్ళు వినిపిస్తుండగానే డేర్ ఎల్ బాలాహ్ నగరంలో పాలస్తీనా చిన్నారులకు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగింది. పోలియో వ్యాక్సిన్లు వేయాల్సి వున్నందున మానవతా దృక్పథంతో కాల్పులకు విరామం ప్రకటించాలని కోరినా ఇజ్రాయిల్ అందుకు అంగీకరించకపోవడంతో ఈ రెండు శిబిరాల్లో దాడులు కొనసాగాయి. మరోపక్క వెస్ట్ బ్యాంక్‌పై మిలటరీ సాగిస్తున్న దాడులు 8వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు చిన్నారులతో సహా 33మంది పాలస్తీనియన్లు మరణించగా, 130మంది గాయపడ్డారు. ఎక్కువ మరణాలు జెనిన్ నగరంలో చోటు చేసుకున్నాయి. నామా కాలేజీలో తల దాచుకున్న శరణార్ధులపై దాడులు జరగడంతో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారు. డజన్ల సంఖ్యలో బాధితులు శిధిలాల కింద కూరుకుపోయారు. దాదాపుగా గత 11మాసాలుగా కొనసాగుతున్న దాడుల్లో 40,861మంది మరణించగా, 94,398మంది గాయపడ్డారు.

వారం రోజుల పాటు సాగిన రఫా ఆపరేషన్‌లో 200మంది పాలస్తీనియన్లను హతమార్చినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. రఫాలో తాల్ అజ్ సుల్తాన్ ఏరియాలో డజన్ల సంఖ్యలో ఆయుధాలను కనుగొన్నారు. ఇళ్ళల్లో కూడా కొన్ని ఆయుధాలను కనుగొన్నామని మిలటరీ తెలిపింది. నుస్రత్ శరణార్ధ శిబిరంలో ఒక ఇంటిపై జరిగిన వైమానిక దాడిలో పలువురు మరణించారని మీడియా వార్తలు తెలిపాయి. ఈ శిబిరంపై బుధవారమే రెండు దాడులు జరిగాయి.

ఇదిలావుండగా, కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి కొత్త ప్రతిపాదనలపై ఎలాంటి సమాచారం లేదని హమాస్ తెలిపింది. అమెరికా నుండి తమకు కొత్త ప్రతిపాదనపై అధికారికంగా ఎలాంటి సమాచారం ఎవరూ ఇవ్వలేదని హమాస్ ప్రతినిధి ఒసామా హమ్‌దాన్ తెలిపారు. అసలు అమెరికా నిజాయితీగానే ఈ విషయంలో వ్యవహరిస్తోందా లేదా రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని పైపైకి మాట్లాడుతోందా అని ఆయన ప్రశ్నించారు. ఇక మరిన్ని చర్చలు జరపాలని అనుకోవడం లేదని హమ్‌దాన్ అన్నారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రతీసారీ తమకు నమ్మక ద్రోహం చేస్తోందని అన్నారు. మేలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదననే ఆమోదించాల్సిందిగా అమెరికా నిజాయితీగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని కోరారు.

సెంట్రల్ గాజాలో మొదటి దశ పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయిందని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. 1,87,000మంది చిన్నారులకు మొదటి డోసులు వేసినట్లు పేర్కొంది. ఏ ఒక్క చిన్నారిని మిస్ అవకుండా వుండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం మరో మూడు రోజుల పాటు నాలుగు నిర్దిష్ట ప్రాంతాల్లో వ్యాక్సిన్లు వేయనున్నట్లు ఎక్స్ పోస్టులో పేర్కొంది. తర్వాత దక్షిణ గాజాలో ఈ డ్రైవ్ చేపట్టనున్నారు.

మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కల్పించాలి

- అమెరికావ్యాప్తంగా 10వేల మంది కార్మికుల సమ్మె



వాషింగ్టన్ : మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కావాలని, మరింతమంది సిబ్బంది నియామకం జరగాలని కోరుతూ అమెరికావ్యాప్తంగా ఆదివారం ఉదయం నుండి 10వేల మందికి పైగా హెూటల్ కార్మికులు సమ్మెకు దిగారు. అమెరికావ్యాప్తంగా కార్మిక లోకం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో 'ఒక ఉద్యోగం సరిపోతుంది' అనే నినాదంతో హెూటల్ కార్మికులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. బోస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో, శాండియాగో, శాన్‌జోస్, సియాటిల్, గ్రీన్‌విచ్‌లతో సహా 9 నగరాల్లోని హెూటళ్ళ కార్మికులందరూ సమ్మె చేస్తున్నారు. సోమవారం ఉదయం బాల్టిమోర్‌లో మరో 200మంది తమ విధులను బహిష్కరించారు. 'మా కుటుంబాలను పోషించలేని వేతనాలను మేం వ్యతిరేకిస్తున్నాం. ఇది అవమానకరం, ఇక్కడితో దీన్ని ఆపాలి' అంటూ వారు నినాదాలు చేశారు. హిల్టన్, హయత్, మారియట్‌లతో సహా ప్రముఖ హెూటళ్ళ కార్మికులు కూడా సమ్మెకు దిగారు. ఇటీవలి సంవత్సరాల్లో హెూటళ్ళ ఆదాయం బాగా పెరిగింది. రికార్డు స్థాయిల్లో లాభాలను ఆర్జిస్తున్నారు. కానీ కార్మికుల వెతలు మాత్రం తీరడం లేదు. పెరిగిన వ్యాపారం వల్ల కలిగే లాభాలేవీ తాము కనీసం చూడను కూడా చూడడం లేదని వారు వాపోతున్నారు. కోవిడ్ సమయంలో కోత విధించిన జీతాలే ఇప్పటికీ కొనసాగిస్తుండడం విచారకరమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. 2019 నుండి 2022 నాటికి సిబ్బంది 13శాతం తగ్గిపోయారు. బతకాలంటే వారానికి 70 నుండి 80 గంటల పాటు పనిచేయాల్సి వస్తోందని, కనీసం పిల్లలను కూడా చూసుకోవడానికి వుండడం లేదని అల్‌ఫ్రెడో అనే కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తున్న హెూటళ్ళ సర్వీసులను ఉపయోగించుకోవద్దని వర్కర్లు అతిథులను కోరుతున్నారు.

సిల్వర్ సచిన్



- షాట్‌పుట్‌లో ఖిలారికి రజతం

పారిస్ 2024 పారాలింపిక్స్

నవతెలంగాణ-పారిస్

సచిన్ ఖిలారి.. 34 ఏండ్ల వయసులో పారాలింపిక్స్ అరంగేట్రంలోనే పతకం సాధించాడు. వరల్డ్ చాంపియన్‌గా పారిస్ పారాలింపిక్స్ బరిలో నిలిచిన సచిన్ మెన్స్ షాట్‌పుట్ ఎఫ్46 విభాగంలో రజత పతకం సొంతం చేసుకున్నాడు. షాట్‌పుట్ ఫైనల్లో ఇనుప గుండును 16.32 మీటర్ల దూరం విసిరిన సచిన్ ఖిలారి పారాలింపిక్స్ సిల్వర్ మెడల్‌ను ముద్దాడాడు. ఈ పతకంతో పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 21కు చేరింది. టోక్యో పారాలింపిక్స్‌లో అత్యధికంగా 19 పతకాలు సాధించిన భారత్.. పారిస్ 2024లో ఏడో రోజు పోటీల్లోనే ఆల్‌టైమ్ రికార్డును అధిగమించింది. గతంలో ఎన్నడూ చూడని విధంగా భారత్ వరుస రోజుల్లో వరుసగా 8, 5 పతకాలతో అద్భుత ప్రదర్శన కనబరిచిన సంగతి తెలిసిందే.

పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 విభాగం పసిడి వేటలో డిఫెండింగ్ చాంపియన్, కెనడా పారా అథ్లెట్ గ్రెగ్ స్టెవార్ట్, భారత పారా అథ్లెట్ సచిన్ ఖిలారి మధ్య ప్రధానంగా పోటీ కనిపించింది. ఈ ఇద్దరు సీజన్‌లో నిలకడగా 16 మీటర్ల సవాల్‌ను అధిగమించారు. ఫైనల్లోనూ ఆరు ప్రయత్నాల్లోనూ పలుమార్లు 16 మీటర్ల లైన్‌ను దాటారు. గ్రెగ్ స్టెవార్ట్ 16.38 మీటర్ల దూరంతో సచిన్‌ను వెనక్కి నెట్టాడు. 16.32 మీటర్ల దూరంతో సచిన్ ఖిలారి రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు. క్రోయేషియా పారా అథ్లెట్ లూకా బాకోవిచ్ 16.27 మీటర్లతో కాంస్య పతకం దక్కించుకున్నాడు. ఇదే విభాగంలో పోటీపడిన మరో ఇద్దరు భారత పారా అథ్లెట్లు రోహిత్ కుమార్, మహ్మద్ యాసిర్‌లు మెడల్ పోడియంకు చేరువ కాలేకపోయారు. రోహిత్ కుమార్ 14.10 మీటర్ల త్రోతో తొమ్మిదో స్థానంలో నిలువగా.. మహ్మద్ యాసిర్ 14.21 మీటర్ల త్రోతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.



ఫైనల్లో పోటీ తీవ్రంగా కనిపించింది. ప్రపంచ రికార్డు సాధించిన జోషువ (అమెరికా), ప్రపంచ చాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత కెర్విన్ (దక్షిణాఫ్రికా) సైతం బరిలో నిలిచారు. సచిన్, స్టెవార్ట్‌లకు నిలకడగా పోటీ ఇచ్చారు. రెండో ప్రయత్నంలోనే ఇనుప గుండును 16.32 మీటర్ల దూరం విసిరిన సచిన్.. పసిడి ఫేవరేట్‌గా నిలిచాడు. 2023, 2024 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పసిడి సాధించినన సచిన్ అదే ఉత్సాహంలో పారిస్‌లోనూ స్వర్ణంపై కన్నేశాడు. హాంగ్జౌ ఆసియా పారా గేమ్స్‌లోనూ సచిన్ గోల్డ్ మెడల్ సాధించాడు. కానీ పారిస్‌లో సచిన్ స్వర్ణానికి స్టెవార్ట్ అడ్డుగా నిలిచాడు. మూడో ప్రయత్నంలోనే సచిన్‌ను దాటేసిన గ్రెగ్.. నాల్గో ప్రయత్నంలో మరింత మెరుగయ్యాడు. మహారాష్ట్రకు చెందిన సచిన్ 9 ఏండ్ల వయసులోనే సైకిల్ ప్రమాదంతో వైకల్యం బారిన పడ్డాడు. కాలేజ్ రోజుల్లో జావెలిన్ త్రోలో పోటీపడిన సచిన్ జాతీయ స్థాయిలో పతకాలు సైతం సాధించాడు. 2019లో భుజం గాయంతో జావెలియన్‌ను వదిలేశాడు. కోచ్ సత్య నారాయణ సూచనతో షాట్‌పుట్‌లో సాధన చేసిన సచిన్ తొలి ప్రయత్నంలోనే పారాలింపిక్స్ పతక విజేతగా నిలిచాడు.

జ్వెరెవ్ ఔట్

టేలర్ ఫ్రిట్జ్ చేతిలో ఓటమి
యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



న్యూయార్క్(అమెరికా) : యు.ఎస్ ఓపెన్‌లో మరో స్టార్ ఆటగాడికి షాక్ తగిలింది. మెన్స్ సింగిల్స్‌లో నాల్గో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) క్వార్టర్‌ఫైనల్లో ఓటమి పాలయ్యాడు. వరల్డ్ నం.12 టేలర్ ఫ్రిట్జ్ 7-6(7-2), 6-4, 7-6(7-3)తో వరల్డ్ నం.4 జర్మనీ స్టార్‌ను చిత్తు చేశాడు. మూడున్నర గంటల పాటు సాగిన క్వార్టర్స్ పోరులో టేలర్ 12 ఏస్‌లు కొట్టగా.. జ్వెరెవ్ 14 ఏస్‌లు సంధించాడు. టేలర్, జ్వెరెవ్ చెరో రెండు బ్రేక్ పాయింట్లు సాధించారు. కానీ కీలక రెండు టైబ్రేకర్‌లను నెగ్గిన టేలర్ సెమీఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. జ్వెరెవ్ 52 విన్నర్లతో మెరిసినా.. పాయింట్ల పరంగా 139-134తో టేలర్ పైచేయి సాధించాడు. మరో క్వార్టర్‌ఫైనల్లో గ్రిగర్ దిమిత్రోవ్ గాయంతో పోటీ నుంచి తప్పుకున్నాడు. 3-6, 7-6(7-5), 3-6, 1-4తో వెనుకంజలో నిలిచిన సమయంలో దిమిత్రోవ్ ఫిట్‌నెస్ సమస్యతో వాకోవర్ ఇచ్చాడు. దీంతో ఫ్రాన్సెస్ (అమెరికా) సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. శనివారం జరిగే తొలి సెమీస్‌లో అమెరికా ఆటగాళ్లు టేలర్, ఫ్రాన్సెస్ ఢీకొట్టనున్నారు.

మహిళల సింగిల్స్‌లో అమెరికా స్టార్ ఎమ్మా నవారో సెమీస్‌కు చేరుకుంది. 6-2, 7-5తో వరుస సెట్లలో పౌలా బడోసా (స్పెయిన్)పై ఎమ్మా విజయం సాధించింది. చైనా అమ్మాయి జెంగ్‌పై 6-1, 6-2తో గెలుపొంది సబలెంక సైతం సెమీఫైనల్లో కాలుమోపింది.

ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన సినిమా



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్.

ఈనెల 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. నాని మాట్లాడుతూ,'సినిమా చూశాను. నేను ఈమధ్య కాలంలో నేను చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా ఇది. ప్రతి అమ్మ, ప్రతి నాన్న, వాళ్ళ పిల్లలని తీసుకు వెళ్ళాల్సిన సినిమా. అందరికీ పర్సనల్‌గా కనెక్ట్ అవుతుంది. ఒకరోజు స్కూల్ మిస్ అయినా పర్వాలేదు. ఆ రోజు స్కూల్‌లో నేర్చుకున్నదానికంటే ఈ సినిమాలో ఎక్కువ నేర్చుకుంటారు. అరుదుగా వచ్చే మంచి సినిమాలివి. తెలుగు ఆడియన్స్ ఇలాంటి పాజిటివిటి, ఫ్రెష్‌నెస్‌ని చూసినప్పుడు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ఈ సినిమాని కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని తెలిపారు.'ఇది నాని బయోపిక్ అన్నారు కానీ కథ విన్నప్పుడు నా బయోపిక్ కూడా అనుకున్నా.(నవ్వుతూ). నాకు మ్యాథ్స్ అస్సల్ వచ్చేది కాదు. 35 అనేది హ్యూజ్ టాస్క్‌లా ఉండేది. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన సినిమా ఇది' అని సమర్పకుడు, హీరో రానా చెప్పారు.

హీరోయిన్ నివేద థామస్ మాట్లాడుతూ, 'మీరంతా నన్ను తెలుగు అమ్మాయని పిలవడం, ఆ స్థాయి నాకు ఇవ్వడం చిన్న విషయం కాదు. మనస్ఫూర్తిగా అందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ సినిమాని ప్రపంచంలోని అమ్మలందరికీ, పేరెంట్స్ అకింతం చేస్తున్నాను. ఈ సినిమా చూసిన తర్వాత మీ పేరెంట్స్‌కి గట్టిగా హగ్ ఇస్తారు. రానా ఈ కథ విని భాగస్వామి అవ్వడం, నాని సినిమా చూసి చాలా బాగుందని చెప్పడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

విడుదల వాయిదా



దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న సినిమా 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈనెల 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. అయితే వర్షాలు, వరదల కారణంగా సినిమా విడుదలను వాయిదా వేశారు.

ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ, 'ఈనెల 7న ఈ సినిమాతో మీ అందరి ముందుకొద్దామని అనుకున్నాం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వల్ల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా విడుదలను వాయిదా వేస్తున్నాం. నవ్వుల వినోదం పండించే రోజును త్వరలోనే ప్రకటిస్తాం' అని తెలిపారు.

నవచిత్రం

దావూదీ.. సందడి మొదలైంది



జాన్వీ కపూర్, ఎన్టీఆర్

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. బాలీవుడ్ నాయిక జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రం నుంచి 'దావూదీ..' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మ్యూజిక్ ట్రాక్, పాటను తెరకెక్కించిన తీరు చూస్తుంటే పాన్ ఇండియా ఎక్స్‌పీరియన్స్ కలుగుతోంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు.

ఇప్పటికే విడుదలైన ఫియర్ సాంగ్, చుట్టమల్లె.. పాటల మాదిరిగానే ఈ పాట కూడా ఇన్‌స్టంట్ హిట్ అవ్వడం విశేషం. ఈ అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర: పార్ట్ 1'ను తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 27న విడుదల చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



చిరంజీవి



నాగార్జున



మహేష్‌బాబు

వరద బాధితులకు అండగా.. మేము సైతం



రామ్‌చరణ్



ప్రభాస్



అల్లు అర్జున్

గత కొన్నిరోజులుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయారు. వీరికి తెలుగు చిత్ర పరిశ్రమ బాసటగా నిలుస్తోంది. ఈ క్రమంలో **చిరంజీవి, రామ్‌చరణ్** తమ వంతు సాయంగా ఏపీ ప్రభుత్వానికి కోటి రూపాయలు, తెలంగాణ ప్రభుత్వానికి కలిపి కోటి రూపాయలను విరాళంగా ప్రకటించారు.

అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరదల విధ్వంసాన్ని చూసి చలించిపోయిన ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు **పవన్ కళ్యాణ్** భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1 కోటి, ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కి రూ.1 కోటి విరాళం అందించనున్నారు. ఏపీలోని వరద ముంపు బారిన పడ్డ 400 పంచాయతీలకు.. ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు విరాళం అందజేశారు. అలాగే వరద బాధితులని ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సహాయ నిధికి చెరో యాభై లక్షల రూపాయలను **నాగార్జున** విరాళంగా ఇచ్చారు. నేను సైతం అంటూ హీరో **మహేష్‌బాబు** కూడా ఉభయ రాష్ట్రాల వరద బాధితుల కోసం రూ.కోటి రూపాయలను విరాళంగా ప్రకటించారు. హీరో **ప్రభాస్** మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం 2 కోట్ల రూపాయల విరాళాన్ని తనవంతు సాయంగా అందించారు. వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితుల కోసం హీరో **అల్లు అర్జున్** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి కోటి రూపాయల విరాళంగా ఇచ్చారు. వీరి మాదిరిగానే హీరో **సాయిదుర్గ తేజ్** కూడా ఉభయ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు రూ.10 లక్షల చొప్పున తన వంతు సాయం అందించారు.అలాగే విజయవాడలో జనసైనికులు నడిపిస్తున్న అమ్మ ఆశ్రమంతోపాటు ఇతర స్వచ్ఛంద సంస్థలకు రూ. 5 లక్షలను విరాళంగా అందజేశారు. వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, మెడికల్ కిట్స్‌ని బాలీవుడ్ నటుడు **సోనూసూద్** సమకూర్చుతున్నారు.

విభిన్న కథతో శ్లోక



రాగిణి ద్వివేది

రచయిత, దర్శకుడు జనార్ధన మహర్షి స్వీయ దర్శకత్వంలో సర్వేజనా సుఖినో భవంతు ఫిలింస్ పతాకంపై జనార్ధన మహర్షి కుమార్తెలు శ్రావణి, శర్వాణిలు నిర్మాతలుగా తెరకెక్కుతున్న సంస్కృత చిత్రం 'శ్లోక'. హీరోయిన్ రాగిణి ద్వివేది ప్రధానపాత్రలో నటిస్తున్నారు.

రుద్రభూమిలోకి (స్మశానంలోకి) వెళ్ళి ప్రకృతి ఆకృతితో మాట్లాడుతూ ఉండే ప్రత్యేకమైన యువతి పాత్రలో 'శ్లోక' చిత్రంలో రాగిణి కనిపించనున్నారు. నేడు (గురువారం) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని సంస్కృత టీచర్స్‌కి అంకితమిస్తున్నాం అన్నారు చిత్ర దర్శకులు మహర్షి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఇప్పటివరకు సినిమాలోని కీలకమైన రుద్రభూమి సన్నివేశాలను బెంగుళూరు, మైసూర్‌లో జరిగిన షెడ్యూల్స్‌లో తెరకెక్కించాం. రాగిణితో పాటు కీలకమైన అనేక సన్నివేశాలను దేశంలోనే పురాతన మైన అనేక స్మశానాలలో చిత్రీకరించాం. ఈ స్మశానాల ప్రత్యేకత ఏంటో సినిమా చూస్తేనే తెలుస్తుంది. సంస్కృతంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనేక భారతీయ భాషల్లో డబ్బింగ్ చేస్తాం. భారతీయుల గొప్పతనానికి ప్రతీకైన సంస్కృత భాషని మరింత ప్రపంచ ప్రసిద్ధం చేయాలన్నది మా వంతుగా నా లక్ష్యం' అని చెప్పారు.

ఇలాంటి స్పందన రాలేదు



జేక్స్ బెజాయ్


నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబోలో తెరకెక్కి విశేష ప్రేక్షకాదరణ పొందిన చిత్రం 'సరిపోదా శనివారం'. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించారు. ఆగస్ట్ 29న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా సినిమాకి మ్యూజిక్ అందించిన జేక్స్ బెజాయ్ మీడియాతో మాట్లాడుతూ, 'మలయాళం, తమిళం, హిందీ, తెలుగు భాషల్లో ఇప్పటివరకూ అరవైకి పైగా సినిమాలు చేశాను. ఏ సినిమాకి రానంత ప్రేమ, రెస్పాన్స్ ఇప్పుడు ఈ సినిమాతో వచ్చింది. కంటిన్యూగా మెసేజెస్ వస్తున్నానే ఉన్నాయి. అద్భుతంగా ఉందని చెబుతున్నారు. ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది.

దుల్కర్‌తో చేసిన 'కింగ్ ఆఫ్ కొత్త' తర్వాత ఈ సినిమా కథ విన్నాను. చాలా బ్యూటిఫుల్ కమర్షియల్ లైన్ ఇది. ముఖ్యంగా విలన్ క్యారెక్టర్ ఆర్క్ వండర్‌ఫుల్‌గా ఉంది. వివేక్ కన్విక్షన్ నన్ను ఎగ్జైట్ చేసింది. మొదట అనౌన్స్ మెంట్ వీడియోగా అన్ చైన్డ్ ట్రాక్ చేశాం. దానికి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. తర్వాత నాని, సూర్య బర్త్ డేస్‌కి రిలీజైన స్పెషల్ ట్రాక్స్‌కి కూడా అంతే స్పందన రావడంతో దీంతో నా వర్క్ ఇంకా ఈజీ అయ్యింది. గరం గరం, ఉల్లాసం, సరిమప, భగ భగ నెంబర్స్‌కి ట్రిమెండస్ రెస్పాన్స్ వస్తోంది' అని చెప్పారు.

సమాజ చైతన్య 'లాల్ నీల్ స్ఫూర్తి ప్రదాతలు'

భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమే... పుస్తకావిష్కరణలో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సిద్ధాంతాలు, వెళ్లే మార్గాలు వేర్వేరైనా అంతిమలక్ష్యం సమాజ చైతన్యమేనని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్‌కే) ఆధ్వర్యాన బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జీ రాములు రచించిన 'లాల్ నీల్ స్ఫూర్తి ప్రదాతలు' పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. టీపీఎస్‌కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ పుస్తకం పేరు చాలాబాగుందని అన్నారు. దీనిలో పుచ్చలపల్లి సుందరయ్యతో పాటు పలువురితో తనకున్న సాన్నిహిత్యాన్ని, సమాజ అభ్యున్నతికోసం వారి సైద్ధాంతిక ధోరణులను రచయిత రాములు చక్కగా వివరించారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ రూపకల్పనలో అప్పటి సీపీఐ(ఎం) ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి బీవీ రాఘవులు పాత్ర ప్రధానమైందని గుర్తుచేశారు. అప్పుడే లాల్ నీల్ ఐక్యత కోసం కృషి జరిగిందని వివరించారు. ఆ నేపథ్యంలో ఏర్పడిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) రాజకీయంగా విఫలమైనా, సమాజంలో స్ఫూర్తిని నింపిందన్నారు. మార్క్సిజం, అంబేద్కరిజం రెండూ బలహీనవర్గాల పక్షమే అని తెలిపారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ పరిస్థితులు నెలకొని ఉన్నాయని అన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలపై ప్రజలకు ఉన్న భ్రమలు కొద్ది రోజుల్లోనే తొలగిపోతాయనీ, దాన్ని ఆసరా చేసుకొని రాష్ట్రంలో బలపడాలని బీజేపీ భావిస్తున్నదని చెప్పారు. మతోన్మాద బీజేపీని నిలువరించాలంటే ప్రత్యామ్నాయ రాజకీయ కూటమి అవసరం ఉందనీ, దానికోసం సీపీఐ(ఎం) కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ఆర్థిక దోపిడీ అంతం కావాలంటే కులం గోడలు ధ్వంసం కావాలని రచయిత జీ రాములు బలంగా విశ్వసిస్తారని చెప్పారు. సమాజంలో భిన్నాభిప్రాయాలు సహజమనీ, వాటన్నిం టిలోంచే అనుకూలమైన అంశాలపై ఏకాభిప్రాయంతో ముందుకు సాగితే, అనేక సమస్యలు, అపోహలు, అపార్థాలకు సమాధానాలు దొరుకుతాయని అన్నారు. మార్క్సును అధ్యయనం చేస్తేనే అంబేద్కర్ అర్థం అవుతారని అభిప్రాయపడ్డారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ పుస్తక పరిచయం చేస్తూ, భూమి సమస్య, సామాజికాంశాలపై రచయితకు పూర్తి స్పష్టత ఉన్నదని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాల ప్రాధాన్యత, వాటి ప్రోత్సాహాన్ని కూడా ఈ పుస్తకంలో చర్చకు పెట్టారని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య, ప్రొఫెసర్ జీ రాంరెడ్డి, కాకి మాధవరావు, జస్టిస్ చంద్రకుమార్, ఎస్ఆర్ శంకరన్, ఓంకార్, గద్దర్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, డాక్టర్ ప్రసాదరావు వంటి విశిష్ట వ్యక్తులతో స్వీయ అనుభవాలు, వామపక్ష ప్రజాసంఘాలు, నక్సలైట్ పార్టీలు, మార్క్సిస్ట్ పార్టీతో తనకున్న అనుభవాలను నిర్మోహమాటంగా పుస్తకంలో పొందుపర్చారని వివరించారు. ప్రముఖ రచయితలు ప్రొఫెసర్ ననుమాస స్వామి, జిలకర శ్రీనివాస్, కే ఆనందాచారి పుస్తక సమీక్ష చేశారు. రచయిత జీ రాములు స్వీయ స్పందన తెలుపుతూ పుస్తకంలోని వ్యక్తులతో తనకున్న పరిచయాలు, అనుభవాలు పంచుకున్నారు. త్వరలో మరో పుస్తకాన్ని పూర్తిచేసి, పాఠకులకు అందుబాటులోకి తేనున్నానని చెప్పారు. అంతకుముందు తంగిరాల చక్రవర్తి ఆహూతులను వేదికపైకి ఆహ్వానించారు.

కిన్నెరసాని వాగులో చిక్కుకున్న పశువుల కాపరులు

నవతెలంగాణ -బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు- పాల్వంచ మండలాల సరిహద్దు ప్రాంతమైన కిన్నెరసాని వాగులో కొందరు పశువుల కాపరులు చిక్కుకున్నారు. వారికోసం బూర్గంపాడు అధికారుల బృందం సోంపల్లి గ్రామం వద్ద చర్యలు చేపట్టాయి. బుధవారం రాత్రి సమయంలో సోంపల్లి, సంగం గ్రామాల మధ్యనున్న కిన్నెరసాని నది వాగులోని మెట్ట ప్రాంతంలో కొందరు కాపరులు పశువులను మేపుకొని రోజుమాదిరిగానే ఇంటికి వస్తుండగా ఈక్రమంలో కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లు తెరవడంతో వరద పెరిగింది. దాంతో దారిలో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వాగు ఉధృతి తీవ్రంగా ఉండటంతో అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నాలు సఫలం కాలేదు. జిల్లా అధికారులు అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలా రెడ్డి, ఎస్ఐ రాజేష్, అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

పిడుగు పడి రెండు గేదెలు మృత్యువాత





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో మంగళవారం రాత్రి పిడుగులతో కూడిన భారీ వర్షం కురవడంతో రెండు బర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తోటపల్లి గ్రామానికి చెందిన బంక మల్లవ్వ.. తన బర్రెను వ్యవసాయ బావి వద్ద కట్టేయగా.. పిడుగు పడి మృత్యువాతకు గురైంది. ఐదు లీటర్ల పాలు ఇచ్చేదని, దాని విలువ సుమారు రూ. 70వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన సావుల చంద్రయ్య.. తన గేదెను వ్యవసాయ బావి వద్ద కట్టేయగా.. అర్ధరాత్రి పిడుగు పడి మృతిచెందింది. దాని విలువ సుమారు లక్ష రూపాయల ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంఘటనా స్థలాన్ని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న సందర్శించి, రైతును ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఢిల్లీలో 'గంగుల' పొర్లు దండాలు

- ఈడీ కేసుల నుంచి బయటపడేందుకే..
- 'కాడ్రా' వస్తుంది.. తగిన మూల్యం తప్పదు
- కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్‌రావు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రానైట్ వ్యాపారంలో ఈడీ కేసుల నుంచి బయటపడేందుకే స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కేంద్రంలోని బీజేపీతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్వరలోనే కరీంనగర్‌లో కాడ్రా వస్తుందని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. భూ కబ్జాలకు కారణమైన బీఆర్ఎస్ నేతలపై ఖమ్మంలో కడుపు మండిన బాధితులు దాడి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడం తగదని పేర్కొన్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ, అతని అనుచరులు చెరువులు, కుంటలు, నాలాలు, బఫర్ జోన్లను ఆక్రమించడం వల్లే వరదలు ముంచెత్తాయని ఆరోపించారు. కరీంనగర్‌లో కూడా కబ్జాలకు పాల్పడిన వారి భరతం పట్టేందుకు కాడ్రా వస్తుందని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు.

స్కూల్ పిల్లల కిడ్నాప్‌నకు ఆటో డ్రైవర్ యత్నం

- పిల్లలు అరవడంతో కాపాడిన మరో ఆటో డ్రైవర్
- గచ్చిబౌలి పోలీసుల అదుపులో నిందితుడు

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో పిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. ఆటో డ్రైవర్ పిల్లలను కిడ్నాప్ చేసేందుకు యత్నించగా.. పిల్లలు అరవడంతో మరో ఆటోడ్రైవర్ వారిని కాపాడారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ బీ బ్లాక్‌లో రవి రంజన్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. వారి పిల్లలు కొండాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. రోజులాగే బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో ముగ్గురు పిల్లలు ఆటోలో వెళ్తున్నారు. అయితే స్కూల్ వద్ద ఆటో ఆపకుండా వారిని పదునైన ఆయుధంతో బెదిరించి ఆటోను మజీద్‌బండ శ్మశానవాటిక వైపు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. పిల్లలు అనుమానంతో.. ఆటోడ్రైవర్‌ను.. మమ్మల్ని ఎక్కడికి తీసుకువెళ్తున్నావంటూ ప్రశ్నించారు. భయంతో పిల్లలు గట్టిగా అరవడంతో.. పక్కనే వెళుతున్న మరో ఆటో డ్రైవర్ అప్రమత్తమై కిడ్నాపర్‌ను పట్టుకొని సమీపంలోని ట్రాఫిక్ పోలీసులకు అప్పగించాడు. ట్రాఫిక్ కానిస్టేబుల్ నిందితుడు కిరణ్‌తో పాటు పిల్లలను కూడా చందానగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించాడు. ఉదయం 9 గంటలకు చందానగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన చిన్నారులు సాయంత్రం 4.30 గంటల వరకు అక్కడే ఉన్నారు. తమ పిల్లలను ఎవరూ పట్టించుకోలేదని, వారు ఆకలితో అలమటించినా కనీసం తాగేందుకు నీరు కూడా ఇవ్వలేదని పోలీసుల తీరుపై పిల్లల బాబాయ్ రవి రంజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చందానగర్ పోలీసులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని మీడియాకు తెలిపాడు. తీరా సాయంత్రానికి కిడ్నాప్‌కు యత్నించిన స్థలం తమ పరిధిలోకి రాదని సాయంత్రం గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారని, పోలీసులు తమ పిల్లల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ఘటనపై గచ్చిబౌలి సీఐ ఆంజనేయులు స్పందిస్తూ నిందితుడు కిరణ్‌ను అదుపులోకి తీసుకున్నామని, విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

వరదలతో నష్టపోయిన పంటలకు ఎకరానికి..

రూ.25వేల నుంచి రూ.50వేల వరకు నష్టపరిహారమివ్వాలి

- రైతులను ఆదుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో.. ధ్వంసమైన పంటల పరిశీలన



నవతెలంగాణ-గార్ల/మరిపెడ/బయ్యారం

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలతో దెబ్బ తిన్న పంటలకు ప్రభుత్వం అందించే పరిహారం ఎకరానికి రూ.10 వేల నుంచి ఆహార పంటలకు రూ.25 వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలకు, మిర్చి పంటకు రూ.30వేలకు పెంచాలని, అందుకు అవసరమైన నిధులు కేంద్రం నుంచి జాతీయ విపత్తు నిధులు రాబట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని గార్ల, మరిపెడ, బయ్యారం తదితర మండలాల్లో వరదలతో దెబ్బ తిన్న పంటలను తెలంగాణ రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గార్లలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డిపాటి రాజారావు మాట్లాడుతూ.. పాకాల ఏటి పరివాహక ప్రాంతాలు, వరదనీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో పంట పొలాలు కోతకు గురికావడంతో పాటు ఇసుక మేటలు వేశాయని అన్నారు. దాంతో రైతులకు మరింత నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మోటార్లు, పైపు లైన్లు ధ్వంసమయ్యాయని, వ్యవసాయ విద్యుత్ సరఫరా మర్మమతులు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బొబ్బా ఉపేందర్ రెడ్డి, రైతులు తెలగర్ల నవీన్, గడ్డం అశోక్, ఐ.సింహాద్రి, పి.భద్రి, బీ.భావ్ సింగ్, భీముడు తదితరులు పాల్గొన్నారు. ముత్తి తండా గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఏఐకేఎంఎస్ బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు జడ సత్యనారాయణ మాట్లాడుతూ.. మిర్చి పంటకు రూ.30వేలు, పత్తి, వరికి రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో నష్టపోయిన పంటలను సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి గుండగాని మధుసూదన్ పరిశీలించారు. రాష్ట్రంలో సుమారు 5లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, మిరప పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. బయ్యారం మండలంలోని మూలపోచారం, కాచనపల్లి, మొట్లగూడెం, కిష్టాపురం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు. పెద్దచెరువు లోతట్టు గ్రామాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పందిపంపుల వాగు, ఉమ్మలేరు, అలిగేరు, పాకాల ఏరు పరిసర పంటచేలు కోతకు గురై వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫిబ్రవరిలో మరో డీఎస్సీ!

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అభ్యర్థులకు శుభవార్త. నవంబర్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. ఫిబ్రవరిలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తున్నది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా స్పష్టత ఇచ్చిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఏప్రిల్‌లో రాతపరీక్షలుండేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు రాతపరీక్షలకు హాజరయ్యారు. డీఎస్సీ తుది కీ గురువారం విడుదలయ్యే అవకాశమున్నది. త్వరలోనే ఫలితాలు విడుదలవుతాయి. ఈనెలలోనే నియామకాల ప్రక్రియను చేపట్టే అవకాశమున్నది. ఆ తర్వాత ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ, విద్యార్థుల నమోదు ఆధారంగా ఉపాధ్యాయ ఖాళీల వివరాలను సేకరిస్తారు. దాని ఆధారంగా కొత్త డీఎస్సీ నోటిఫికేషన్‌ను రూపకల్పన చేస్తారు.

సుడిగాలి బీభత్సం



(మొదటిపేజీ తరువాయి)

పోషకాహాలు పైననే లభించడంతో వాటి వేర్లు చాలా లోతు వరకు వెళ్లలేదని, అందుకే చెట్లు పడిపోయి ఉంటాయని తెలిపారు. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. భారీ వృక్షాలు సైతం నేలకొరగడాన్ని బట్టి చూస్తే గంటకు 120 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలులే కారణమై ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నట్టు అధికారులు తెలిపారు. జిల్లా ఫారెస్ట్ అధికారి రాహుల్ జావేద్ ఆధ్వర్యంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ)తో కలిసి పరిశీలన జరుపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ కాళేశ్వరం జోన్ బి ప్రభాకర్, సీసీఎఫ్ భద్రాది కొత్తగూడెం జోన్, భీమానాయక్, ములుగు జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఏటూర్‌నాగారం ఎఫ్‌డీఓ రమేష్, తాడ్వాయి ఎఫ్‌డీఓ వజ్రారెడ్డి, ఎఫ్ఆర్ఓలు కోట సత్తయ్య, ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ కష్ణవేణి, పస్రా రేంజ్ బాలరాజు, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లు, బీటా విసర్లు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఒకే ఒక్క గాలివానకు ఇన్ని చెటులెఽ లెఆ నేలకూలాయనేదానిపై శాస్త్రీయ కారనాలను అటవీశాఖ అన్వేషిస్తోంది.

పరిశోధన జరిపించాలి : మంత్రి సీతక్క

ములుగు అడవుల్లో సుడిగాలి వల్ల చెట్లు నెలకొరిగాయని, జిల్లాలో 500 ఎకరాల్లో చెట్లు నేలకొరగడంపై కేంద్రం నుంచి పరిశోధన జరిపించి కారణాలు గుర్తించాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క తెలిపారు. బుధవారం మంత్రి సీతక్క రాష్ట్ర సచివాలయం నుంచి పీసీసీఎఫ్, డీఎఫ్ఓలతో టెలిఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశించామన్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. ఘటన ప్రాంతాన్ని సందర్శించి పీసీసీఎఫ్ నివేదిక సిద్ధం చేస్తారన్నారు. అడవిలో సుడిగాలి వచ్చింది కాబట్టి ప్రాణనష్టం జరగలేదనీ, ఈ సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే పెను విధ్వంసం జరిగేదని వాపోయారు. చెట్లు నేలకూలడంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లను పెంచేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.

హైడ్రా పేరుతో రూ.20 లక్షల చీటింగ్

డికాయ్ ఆపరేషన్‌లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్





నవతెలంగాణ-సంగారెడ్డి

హైడ్రా పేరుతో రూ.20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హాను డికాయ్ ఆపరేషన్‌లో సంగారెడ్డి జిల్లా పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ వెల్లడించారు. ఖమ్మం పట్టణ కేంద్రానికి చెందిన బండ్ల విప్లవ్ సిన్హా... ఏడేండ్లుగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ.. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఖరీదైన ఇండ్లల్లో ఉంటూ విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో అడ్డదారిలో డబ్బులు సంపాదించా లనుకున్నాడు. ఈ నేపథ్యంలో అమీన్‌పూర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించగా.. ఆ ప్రాంతంలో ఎక్కువగా నాన్ లోకల్ వారు ఉండి.. ప్రభుత్వ స్థలాల్లో, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఇండ్ల నిర్మాణాలను చేపట్టినట్టు గమనించాడు. వారిని హైడ్రా పేరుతో బెదిరిస్తే వారి వద్ద నుంచి అధికంగా డబ్బులు వసూలు చేయొచ్చని ప్రణాళికలు వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతని ఇంటికి సోషల్ వర్కర్ ఆక్టివిస్ట్ అని ఫ్లెక్సీ బోర్డు పెట్టుకున్నాడు. అప్పటినుంచి చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, కుంటలకు ఆనుకొని ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఇల్లు కడితే.. ఆ ఇంటి యజమానులు, బిల్డర్ల వద్దకు వెళ్లి బెదిరించి వారి గురించి పేపర్‌లో రాయిస్తానని కలెక్టర్, రెవెన్యూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని భయభ్రాంతులకు గురిచేసి.. డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. ఇదే క్రమంలో అతను నివాసముండే సాయివిల్లాస్, ఫ్యూజన్ స్కూల్ వెనకాల అమీన్‌పూర్ చెరువు నుంచి వచ్చే నాలాకు అనుకొని ఎంసీఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్‌పీ పేరుతో ఒక పెద్ద నిర్మాణ సంస్థ విల్లా నిర్మాణాలు చేస్తున్నది. ఆ ప్రాజెక్టుకు వెళ్లేదారి చెరువు మధ్యలో నుంచి ఉండటంతో విప్లవ్ సిన్హా.. ఆ నిర్మాణ యజమానుల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డాడు. రోడ్డు నాలా ప్రవాహానికి అడ్డు వస్తున్నదని, ఈ ప్రాజెక్టు అక్రమంగా నిర్మిస్తున్నారని చెప్పి వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించాడు. అలాగే, గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్‌పూర్‌కు వచ్చి వెళ్ళిన తరువాత అదేరోజు రాత్రి ఎంసీఓఆర్ ప్రాజెక్టు ఎల్ఎల్‌పీ యజమాని రాజేందర్‌కు వాట్సాప్ ద్వారా నిందితుడు కాల్ చేసి.. ప్రాజెక్టు పక్కనున్న ఇరిగేషన్ నాలా గురించి కలిసి మాట్లాడాలని చెప్పి.. గతనెల 18వ తేదీ మధ్యాహ్నం పిస్తాహౌస్, అశోక్ నగర్ దగ్గర కలుద్దామని మెసేజ్ చేశాడు. అక్కడ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దిగిన ఫొటోస్‌ను నిందితుడు చూపించి.. తాను ఆయనకు చాలా దగ్గరని, అమీన్‌పూర్ గురించి ఏదైనా తననే సంప్రదిస్తాడని చెప్పుకొచ్చాడు. ప్రాజెక్టు జోలికి రావొద్దంటే రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసి.. చివరికి రూ.16 లక్షలు ఇవ్వాలన్నాడు. అనంతరం మళ్లీ గతనెల 25న గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలోని అప్రికస్ కాఫీ హౌస్‌లో బాధితులను నిందితుడు తన పార్టనర్‌తో వచ్చి కలిశాడు. అడిగిన డబ్బులు ఇవ్వకుంటే పేపర్‌లో ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారం చేయిస్తానని, అదే విధంగా హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. దాంతో ఈనెల 3న రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి, మరొక ఇద్దరు కలిసి నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా ఇంటికి వచ్చి అతను అడిగిన డబ్బుల్లో రూ.2 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చారు. ఇదే సమయంలో డికాయ్ ఆపరేషన్‌లో ఉన్న టాస్క్‌ఫోర్స్, అమీన్‌పూర్ పోలీసులు డబ్బుతో సహా నిందితున్ని పట్టుకున్నారు. క్రైమ్ నెంబర్ 563/2024 సెక్షన్ 308 (5) బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్‌కు పంపించారు. ఎవరైనా హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడితే ఆ వ్యక్తుల గురించిన సమాచారాన్ని నేరుగా తన నెంబర్ 8712656777కు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా అయినా సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ మల్లేశం, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎటు చూసినా ఇసుక, రాళ్ల దిబ్బలే..

తొలగించేందుకు ఎకరాకు రూ.50 వేల పైనే ఖర్చు

- 'కోదాడ'లో దిక్కుతోచని స్థితిలో రైతులు

ఎవరి పొలం ఎక్కడో తెలియనంత దయనీయ పరిస్థితి

రైతులను కోలుకోని దెబ్బతీసిన వరదలు



నవతెలంగాణ-మఠంపల్లి

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయి. దాంతోపాటు పొలాల్లో భారీగా ఇసుక మేటలు వేశాయి. ఓ వైపు పంట పోయి.. మరోవైపు ఇసుక మేటల, రాళ్ల దిబ్బల వల్ల రైతులకు తీవ్ర నష్టం ఏర్పడింది. ఏ రైతు పొలం ఎక్కడుందో తెలియనంత దయనీయ పరిస్థితి ఏర్పడింది. అది చూసి రైతుల గుండె తరుక్కుపోతోంది. ఇసుక తొలగించాలంటే ఎకరానికి రూ.30 వేల నుంచి 50 వేల వరకు ఖర్చవుతుంది.. అది రైతులకు భారంగా మారింది. ఈ క్రమంలో ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగించాలని రైతులు కోరుతున్నారు.

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో భారీ వర్షాల వల్ల చెరువుల కట్టలు, కాలువలు తెగి, వేములూరు వాగు ఉప్పొంగి వేలాది ఎకరాల పంటపొలాలు నీటమునిగాయి. ఇప్పుడిప్పుడే వరద తగ్గి పొలాలు బయట పడుతున్నాయి. కానీ, ఎటుచూసినా ఇసుక, రాళ్ల దిబ్బలతో నిండుకొని ఉన్నాయి. ఇసుక మేటలు తొలగించాలంటే ఎకరానికి రూ.30 నుంచి రూ.50 వేలు అవుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. వర్షాలకు జిల్లాలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఎక్కువ నష్టం జరిగింది. నష్టనివారణ చర్యలకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. వేలాది ఎకరాల్లో వరి చేలు నీటమునిగాయి. వందలాది ఎకరాల్లో ఇసుక, రాళ్ల కుప్పలతో మేటలు వేసి అటవీ ప్రాంతాలుగా కనిపిస్తున్నాయి. ఆ దిబ్బలను చూసి రైతులు.. వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయని, ఇక తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. ఎనిమిది దశాబ్దాల కిందట నిర్మించిన బూరుగడ్డ, చౌటపల్లి మఠంపల్లి, బక్కమంతులగూడెం చెరువులు తెగాయి. వరద ప్రవహించే ప్రాంతాల్లో పంటపొలాలు కోతకు గురై పెద్ద పెద్ద కాలువల్లా మారాయి. చుట్టుపక్కల మిగిలిన పొలాలు ఇసుక, రాళ్ల దిబ్బలతో మేటలు వేశాయి. బోర్లు, బావుల మోటార్లు కొట్టుకుపోయాయి. ఆ దృశ్యాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.

వేములూరు వాగు మునుపెన్నడూ లేనివిధంగా ఉప్పొంగింది. నాలుగు కిలోమీటర్ల మేర యాతవాకిల్లా, హనుమంతులగూడెం, వరదాపురం, చెన్నాయపాలెం, మంచ్యాతండా మిగడంపాడు తండాల రైతుల భూములు పూర్తిగా నీట మునిగాయి. ఎవరి పొలం ఎక్కడ ఉందో గుర్తుపట్టే పరిస్థితుల్లో లేకుండా ఇసుక మేటలు వేశాయి. వెంటనే వ్యవసాయ అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు తయారు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వమే మేటలను తొలగించాలి: స్వాముల అంతిరెడ్డి



నాకున్న మూడెకరాల్లో వరి సాగు చేశాను. భారీ వర్షాల వల్ల పొలంలో ఐదడుగులపైన ఇసుక, రాళ్లతో పూర్తిగా మేటవేసింది. రెండేండ్లుగా పంటలు సరిగా పండక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాను. భారీ వర్షాల వల్ల సాగు చేసిన పంటంతా పోయి పొలం పనికిరాకుండా పోయింది. ఇసుక దిబ్బలు, రాళ్ల కుప్పల మేటలను ప్రభుత్వమే తొలగించాలి. తనలాంటి రైతులందరినీ పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలి.

'వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించాలి'



నవతెలంగాణ-మీర్‌పేట్

చెరువులను కబ్జాదారుల నుండి కాపాడుకుంటూ వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు కట్టపై వీధి లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొలుసుకట్టు చెరువులను కబ్జాదారుల నుండి కాపాడేందుకు చెరువులను సుందరీకరణ చేస్తున్నామన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ యం దుర్గా దీపలాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.





ఎడతెరపిలేకుండా కురిసిన భారీ వర్షాలకు కొత్తపేట సత్యానగర్ బృందావన్ కాలనీలోని రోడ్లు బురదమయంగా మారాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాదు ఈ బురద వలన దోమలు వృద్ధి చెంది.. డెంగ్యూ, మలేరియాతో పాటు పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ- కొత్తపేట

ఓటరు జాబితా తయారీకి
రాజకీయ పార్టీలు సహకరించాలి



- కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా తయారు చేయుటకు రాజకీయ పార్టీలు సహకరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీ వరకు క్వాలిఫై తేదీ నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటరు జాబితాలో నమోదుకు అవకాశం కలదని అన్నారు. ఇప్పటి వరకు అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు కాని వారు అర్హత తేదీ నాటికి ఓటరు నమోదు చేసుకునే వెసులుబాటు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించినట్లు కమిషనర్ తెలిపారు. ఓటరు జాబితాలో తప్పుల సవరణ, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ కొరకు, పోలింగ్ స్టేషన్ సరిహద్దులు సరి చేయుటకు బిఎల్ఓలు ఇంటి ఇంటి సర్వే ను అక్టోబర్ 18 వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సమగ్ర డ్రాఫ్ట్ రోల్స్ కోసం, ఓటరు నమోదు, మార్పులు చేర్పులు కోసం ఫారం 1 - 8 తయారి అక్టోబర్ 19 నుండి 28 వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా పబ్లికేషన్ అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్, క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ పరిష్కారం డిసెంబర్ 24 వరకు ఆకాశం కలదు. జనవరి 6 న తుది జాబితాను ప్రచురించబడును. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల ప్రతినిధులు సూచనలను పరిశీలించి తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయడం జరుగుతుందని కమిషనర్ ఆమ్రపాలి అన్నారు.

రోడ్ల విస్తరణ,
ఫ్లైఓవర్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- ఫ్లైఓవర్ నిర్మాణానికి భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- చార్మినార్ జోన్‌లో రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ప్రధాన ట్రాఫిక్ కారిడార్లలో రద్దీ తగ్గించడం, రహదారి భద్రతను మెరుగు పర్చడానికి రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ దృష్టి సారించిందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. అందులో భాగంగా చార్మినార్ జోన్‌లో పట్టణ మౌలిక సదుపాయాలను ప్రాజెక్టులను బుధవారం ఆమె తనిఖీ చేశారు. చార్మినార్ జోన్‌లో పలు ప్రాంతాల్లో ప్రతిపాదిత రోడ్డు విస్తరణ - అభివృద్ధి, ఫ్లై ఓవర్ నిర్మాణాలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ఎలివేటెడ్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు, ఫ్లైఓవర్ ప్రతిపాదనలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆరాంఘర్ నుండి జూ పార్కు వరకు కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆక్రమణలు తొలగించి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు ఇంజనీర్లకు ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్‌ల కోసం వివరణాత్మక ప్రణాళికలు, వ్యయ అంచనాల తయారీని వేగవంతం చేయాలని ఆమ్రపాలి కాటా ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. పట్టణ మౌలిక సదుపాయాలను పెంపొందించడంలో జీహెచ్ఎంసీ నిబద్ధతతో పనిచేస్తుందని, ప్రాజెక్టులు నిర్ణీత గడువులోపు పూర్తి అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీంతో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అర్బన్ మొబిలిటీలో గణనీయమైన మెరుగుదల వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీ.ఈ దేవానంద్, ఎస్.ఈ.దత్తు పంత్, చార్మినార్ జోన్ సిటీ ప్లానర్ మాజీద్, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 2వ డివిజన్ అల్మాస్‌గూడలోని పాత గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జెనిగ పద్మ ఐలయ్య యాదవ్‌తో కలిసి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ కుమార్ గౌడ్, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, దిండు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

అదేవిధంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ బిక్కు నాయక్, కాలనీ కమిటీ సభ్యులు రమాకాంత్, మోహన్ కృష్ణ, రవీందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న బడంగ్‌పేట్‌లోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీ.హెచ్.ప్రసాద్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్ పార్టీకి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త, పాత తేడా లేకుండా కలిసి మెలిసి ఉండాలన్నారు. కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తన కుటుంబ సభ్యులకు, తన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. త్వరలోనే కళాశాలను ప్రత్యేక భవనానికి మార్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలి టెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రంథపాలకుడిగా
డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ ఎంపిక



- కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జోష్న ప్రభ

నవతెలంగాణ- హయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన ఉత్తమ అధ్యాపకుల అవార్డులలో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రంథపాలకులుగా డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జోష్న ప్రభ తెలిపారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల-హయత్‌నగర్‌లో పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నుండి డాక్టర్ ఆనందం ఎంపికైనట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా (గురువారం) 5వ తారీఖున రవీంద్ర భారతిలో ఉత్తమ గ్రంథపాలకుడిగా డాక్టర్.ఆనందం దుర్గాప్రసాద్ అవార్డు తీసుకోబోతున్నట్టు తెలిపారు. గత 11 సంవత్సరాలలో ఆరు సంవత్సరాలు నాగార్జున ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి) నల్గొండలో (2018-2024) దాదాపుగా 63 వేల పుస్తకాలు నిర్వహణ, 55 పత్రికల నిర్వహణ,ఈ బుక్స్ ఈ జర్నల్స్ నిర్వహణ, కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు అన్ని ప్రభుత్వ హాస్టల్లో ఉచితంగా కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. మరొక ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట అటానమస్ లో(2013-2018) కళాశాల గ్రంథపాలకులుగా 53000 పుస్తకాలు, 45 పత్రికలు, ఇన్ఫర్మేషన్ లైబ్రరీ నెట్వర్క్ ద్వారా ఈ బుక్స్ ఈ జర్నల్స్ నిర్వహణ, కళాశాల అనుబంధ హాస్టల్లో ఉచితంగా కెరీర్ గైడెన్స్ పై శిక్షణ విద్యార్థులకు అందించారని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిసోర్స్ పర్సన్‌గా, ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్‌పై అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, గ్రంథాలయ సమాచార సేవ చేసినందుకు రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథపాలకుని అవార్డుకు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ ఎంపికయ్యారని తెలిపారు. అనంతరం డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్‌కు వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కమలానగర్‌లో కార్పొరేటర్ కళ్లెం పర్యటన

నవతెలంగాణ - వనస్థలిపురం

మార్నింగ్ వాక్‌లో భాగంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ డివిజన్‌లోని కమలానగర్‌లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కాలనీలోని పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నగరంలో మరో 24 గంటల పాటు మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచిందని తెలిపారు.



డివిజన్‌లోని కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ ట్రోల్ ఫ్రీ నెంబర్స్ 040-21111111, 9000113667 (డీఆర్ఎఫ్)ను సంప్రదించాలని సూచించారు. ఈ పర్యటనలో కాలనీ అధ్యక్షులు టీవీ రావు, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులకు బుధవారం డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవ మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ మట్టి గణపతులను ఒకవైపు, కలర్ గణపతులను మరొక వైపు నిమజ్జనం చేయాలని సూచించారు. వేరు వేరుగా కరిగిన బంక మట్టిని విగ్రహాలు చేసేందుకు జీహెచ్ఎంసీ తిరిగి కుమ్మరి కళాకారులకు అందించాలని కోరారు. అలా చేయడం వలన రాబోయే సంవత్సరాల్లో బంక మట్టి కొరతను నివారించవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంఘాల అధ్యక్షులు, వివిధ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

22వ డివిజన్‌కు
వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ లిక్కి మమత కృష్ణారెడ్డి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం







నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ 22వ డివిజన్ పరిధిలో ఉన్న వరద ముంపు కాలనీలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ఎస్ఎన్‌డీపీ ప్రత్యేక నిధులతో నాలా ద్వారా శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని కార్పొరేటర్ లిక్కి మమత కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్పొరేటర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాల నీలు ఎలాంటి వరద ముం పునకు గురికాలేదని హర్షం వ్యక్తం చేశారు. అందుకే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆమె చిత్రపటానికి పాలా భిషేకం చేసినట్టు తెలిపారు. 2000 - 2021 సంవ త్సరంలో డివిజన్ పరిధిలో ఉన్న శివ నారాయణపురం, సాయి ప్రభు సాయి టౌన్షిప్, సాయిరాం కాలనీ వాసులు దశాబ్దల కాలం (సుమారు 20 సంవత్సరాలు) నుండి భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద ముంపునకు గురై ఆస్తి నష్టంతో పాటు, అనేక ప్రమాదాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 2020, 2022 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా లోతట్టు ప్రాంతమైన శివ నారాయణపురం, సాయి ప్రభు కాలనీలో నివాసం ఉండే ప్రజల ఇండ్లు దాదాపు 15 వరకు ఇండ్ల ప్రహరీ గోడలు కూలిపోవడం జరిగిందని గుర్తుచేశారు. వీటితోపాటు వాహనాలు కొట్టుకపోవడం, నిత్యవసర వస్తువులతో పాటు ఇండ్లలోని సామాగ్రి పూర్తిగా పాడుకావడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను స్వయంగా పరిశీలించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 2020లో వరద ముంపునకు నష్టపోయిన 333 కుటుంబాలకు ఇంటికి రూ.10వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం ఇప్పించారని చెప్పారు. మరోసారి 2022లో వరదలు రావడం వలన దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణం కోసం రూ.62 కోట్లతో నాలాల నిర్మాణ పనులకు బడంగ్‌పేట్ మున్సిపాలిటీ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శివనారాయణపురం కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి కృష్ణవేణి స్కూల్ వరకు, సాయి ప్రభు కాలనీ (వెంకటేశ్వర కాలనీ) నుండి కృష్ణవేణి స్కూల్ మెయిన్ రోడ్డు వరకు నాలా నిర్మించి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కురిసిన భారీ వర్షాలకు నాలా నిర్మాణ పనులు పూర్తి కావడం వలన రోడ్డుపై నీరు పారడం లేదని, గతంలో నెలల తరబడి రోడ్లపై నీరు ప్రవహించేదని, ఇప్పుడు ఈ సమస్య పూర్తిగా లేనందున కాలనీవాసులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతతో పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకోవడం జరిగిందన్నారు. క్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బుధవారం జీహెచ్ఎంసీ ఏఈ నరేందర్ తేజతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. లెవెల్స్ సరి చూసుకుంటూ రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మీనారాయణ, కా3లనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వరుణ్ సాయి, కృష్ణ , పాపారావు, పార్టీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ జీ.రామలింగం
- కళాకారులతో ప్రచారం



నవతెలంగాణ-బోడుప్పల్

వర్షా కాలంలో వచ్చే అంటు వ్యాధులు, విషజ్వ రాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ జీ.రామలింగం అన్నారు. అంటువ్యాధులపై కార్పొరేషన్ పరిధిలో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ఆదేశాల మేరకు కళాకారులతో బుధవారం కళాకారులు జాత నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ జాతలో అంటు వ్యాధులు, విష జ్వరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ అర్వీ నాగేంద్రబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఎస్.రెడ్డి, కమలాకర్, వినోద్‌తో పాటు కళాజాత టీం లీడర్ అర్జునరావు, డప్పు బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మీడియానికి ప్రత్యేక స్కూల్ భవనం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఉర్దు, ఇంగ్లీష్ కలిసి ఒకే భవనంలో ఉండడం వల్ల ఒకే తరగతి గదిలో రెండు, మూడు క్లాసులు నిర్వహించడం ఇబ్బందిగా ఉందని, మౌలాలిలో ఉన్న ప్రభుత్వ స్థలాలలో లేదా వాక్ఫ్ స్థలాలలో తెలుగు మీడియానికి ప్రత్యేక స్కూల్ భవనం నిర్మించాలని బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్ కుమార్‌కు మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓల్డ్ సఫిల్ గూడ ప్రాథమిక పాఠశాల కేవలం 250 గజాలలో ఉందన్నారు. మెయిన్ రోడ్డు మీద స్కూలు ఉండడంతో వాహనాలతో పిల్లలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆ పాఠశాలకు మౌలాలిలోని ప్రభుత్వ స్థలంలో నూతన భవనం కట్టించాలని కోరారు. కాగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరిన సహాయాన్ని వెంటనే చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కలెక్టర్‌ను ఆదేశించారు.

కమ్యూనిటీ హాళ్ల స్థలాన్ని రక్షించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్‌పేట్, కైలాసగిరి బస్తీలల్లోని కమ్యూనిటీ హాళ్ల స్థలం కబ్జాకు గురికాకుండా రక్షించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఓల్డ్ మీర్‌పేట్ కాలనీకి చెందిన 450 గజాల కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జా చేసేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ నిధులు మంజూరైనందున వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం చేయాలన్నారు. కైలాసగిరి బస్తీలోని కమ్యూనిటీ హాల్ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గతంలోనే రూ.80లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రెండు కమ్యూనిటీహాళ్ల నిర్మాణం పూర్తయితే బస్తీలలోని ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

డ్రయినేజీ అవుట్ లెట్ పరిష్కారానికి కృషి చేస్తా



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

డ్రయినేజీ అవుట్ లేట్ పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ కృప విల్లాస్‌లో కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని, కొత్త పైపు లైన్ ఏర్పాటు చేసి డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, బీఆర్‌ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మధుకర్ నాయుడు, సంతోష్, భద్రయ్య, బస్వరాజు, సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-హైదరాబాద్

పేదింటి యువతుల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది, అందులో భాగంగానే కల్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను అందజేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు అన్నారు. బుధవారం శామీర్‌పేట్ మండల పరిషత్తు కార్యాలయంలో ఉమ్మడి శామీర్ పేట్ మండలానికి మంజూరైన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 186 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్‌రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ అనితలాలి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు జహీరుద్దీన్, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్ యాదవ్, ఎల్లూభాయి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎంసీపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు యాదవ్, శామీర్‌పేట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు సురేష్, రాజు యాదవ్, సొసైటీ వైస్ చైర్మెన్ ఐలయ్య యాదవ్, నాయకులు పన్నాల వీరారెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

జేకే కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ జమ్మిగడ్డ పరిధిలోని జేకే కాలనీలోని ఇండ్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మంద ముల పరమేశ్వర్‌రెడ్డిని కోరారు. బుధవారం జేకే కాలనీవాసులు ఉప్పల్‌లో పరమేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలో రోడ్లు, డ్రయినేజీ, మంచినీటి సమస్యలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని పరమేశ్వర్‌రెడ్డికి వినతి ఇచ్చామని తెలిపారు. తన దృష్టికి తెచ్చిన సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, రమేష్ వంశరాజ్, వెంకటేష్, నర్సింహా లు, భిక్షపతి, జంపన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ మొదటి డివిజన్ అయోధ్య కాలనీ నూతన కార్యవర్గాన్ని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కాలనీల అభివృద్ధి కోసం సంక్షేమ సంఘాలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, అనిల్, రమణా రెడ్డి, ఎండీ. కైసర్, వెంకటయ్య, రాంకిషన్ రావు, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య, క్రాంతి రెడ్డి, దేవేందర్ గౌడ్, కార్పొరేటర్ సుభాష్ నాయక్, నాయకులు పప్పుల అంజి రెడ్డి, అల్వాల దేవేందర్ గౌడ్, బుచ్చి యాదవ్, తవిటి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- దమ్మాయిగూడ చెరువు పరిశీలన



నవతెలంగాణ-కీసర

చెరువుల ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. బుధవారం దమ్మాయిగూడలోని చెరువును అధికారులతో కలిసి పరిశీలించారు. దమ్మాయిగూడ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల నుంచి చెరువును మూడు వైపుల ఆక్రమించుకుని అక్రమంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. చెరువులో ఇండ్ల నిర్మాణం అక్రమంగా జరిగినట్లు నిర్ధారణ అయితే ఇంటి యజమానులకు నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చెరువులో ప్లాట్లు చేసి విక్రయించారని కమిషనర్ దృష్టికి రావటంతో ప్లాట్లు చేసి విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అనంతరం చెరువు పక్కన కార్మిక నగర్ వద్ద చెరువులో కొంతభాగాన్ని ఆక్రమించి మట్టితో నింపి చదును చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఆక్రమణదారుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువు ఆక్రమణలతో కొద్దిపాటి వర్షాలకే చెరువు నిండి ఓవర్ ఫ్లోతో కావడంతో పలు కాలనీలు జలమయం అవుతున్నాయని చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ రమేష్ గౌడ్ హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పర్యటనలో హైడ్రా అధికారులు, రెవెన్యూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్ నాగమణి, టీపీఓ శ్రీదేవి, మేనేజర్ వెంకటేశం, అధికారులు కాలనీ అధ్యక్షులు గోగుల రామకృష్ణ సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

చిన్మయి స్కూల్ రోడ్డులో అక్రమ కట్టడాలు పరిశీలన



నవతెలంగాణ నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ మిర్జాలగూడలోని చిన్మయి స్కూల్ రోడ్డు హుడా మాస్టర్ ప్లాన్ రోడ్డు 66 అడుగులు ఉండగా అది కొంతమేరకు రోడ్డుకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలతో పాటు, నాలా పైన అక్రమ నిర్మాణాలు చేపట్టారని మిర్జాలగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్ ఆధ్వర్యంలో హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే హైడ్రా కమిషనర్ స్పందించి బుధవారం మిర్జాలగూడలోని చిన్మయి స్కూల్ ఏరియాలో నిర్మించిన అక్రమ కట్టడాలను, నాలాపై చేపట్టిన కట్టడాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అక్రమ కట్టడాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను హెచ్చరించారు. అక్రమ కట్టడాలపై వారం రోజులలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్జాలగూడ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీరామ్ యాదవ్, ఉపాధ్యక్షులు పెరుమాల్, కోశాధికారి రంనాథ్, కార్యదర్శులు డేనియల్, బాలోజీ, జి రాజేందర్ యాదవ్, అఖిల్, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

- చెరువులు, ఫామ్ హౌస్‌ల పరిశీలన



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చెరువు, డంపింగ్ యార్డు, ప్రభుత్వ భూమిలో ఫామ్ హౌస్‌ల నిర్మాణాలను హైడ్రా కమిషనర్ రంగనాథన్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ రాంకీ కంపెనీ దాదాపు 45 ఎకరాల చెరువును కబ్జా చేసి కంపెనీ స్వలాభాల కోసం ఉపయోగిస్తుందన్న ఫిర్యాదులు అందాయన్నారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే రసాయన నీటిని తమ పొలాల్లోకి వస్తున్నాయని హరిదాసుపల్లి గ్రామస్తులు తెలపడంతో డంపింగ్ యార్డ్ రసాయన వ్యర్థాలను పరిశీలించారు. అంబేద్కర్ నగర్ లోని చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను పరిశీలించారు. ప్రభుత్వ భూములపై ఎంక్వయిరీ చేసి రికార్డులను పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బాలాజీ నగర్‌లోని మాజీ మేయర్ మేకల కావ్యకు సంబంధించిన ఫామ్ హౌస్ ప్రభుత్వ భూమి 465, 466, 467 సర్వేనెంబర్లలో అక్రమంగా నిర్మించారని ఫిర్యాదు అందడంతో ఫామ్ హౌస్‌ను పరిశీలించి రెండు మూడు రోజులలో తగు చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఎమ్మార్వో సుచరిత, జవహర్ నగర్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ స్రవంతి, మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం





నవ తెలంగాణ - జవహర్ నగర్

రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్, బీజేఆర్ నగర్‌తో పాటు పలు లోతట్టు కాలనీలు, బస్తీలు నీట మునిగాయి. ఇండ్లలోకి వరద నీరు చేరడంతో వస్తువులు, ఇతర సామాగ్రి పూర్తిగా వర్షపు నీటికి తడిసిపోయాయి. రహదారిపై మోకాళ్ల లోతుకు పైగా వరద నీరు రావడంతో ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వరద బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వరదలో చిక్కుకున్న పలు కుటుంబాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ రవి, మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బుధవారం గోధుమకుంట గ్రామానికి చెందిన హసీనా బేగం, రుక్సాన బేగంలకు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కీసర మండలాధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి, గోధుమకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి , గోధుమకుంట గ్రామ బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చీర కృష్ణ, కీసర మండల బిఆర్‌ఎస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చీర మహేష్ , వంగేటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

మున్సిపల్ కార్మికులు జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం పారిశుధ్య కార్మికులకు, వాటర్‌మెన్‌లకు, ఎలక్ట్రీషన్లకు, రైయిన్ కోట్స్, రేడియం జాకెట్లు, హ్యాండ్ గ్లోవ్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ .జి రాజేంద్ర కుమార్, 18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు, 19వ వార్డు కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

- మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడుదామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ శివపురిలోని కార్పొరేటర్ కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణపతితో పాటు ప్రతి ఒక్కరికీ జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులను పూజించి, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ విమోచన దినత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంబాబు, శ్రీకాంత్, శివానంద్, వేణు యాదవ్, కాలనీ వాసులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రైమరీ స్కూలులో పిల్లలకు అందజేసే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. భోజనాన్ని నాణ్యత లేకుండా వడ్డిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాములు పాల్గొన్నారు.

పార్క్ అభివృద్ధి పనులు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వినాయకనగర్ డివిజన్‌లోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పార్క్ అభివృద్ధికి కావాల్సిన ప్రతిపాదనలను స్థానిక కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు షేక్ మునీజ్, కార్యదర్శి ఎస్‌విఎస్ సుబ్రహ్మణ్యం, కోశాధికారి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కాలేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్టూడెంట్ తలపై లెక్చరర్ పిడి గుద్దులు గుద్దిన నారాయణ కళాశాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఘట్కేసర్ మండల్ అన్నోజిగూడలో ఉన్న నారాయణ కళాశాలలో లెక్చరర్ దాడి చేయడంతో మూర్ఛపోయి కిందపడ్డ ఇంటర్ ఫస్టియర్ స్టూడెంట్ పరిస్థితి విషమంగా మారిందని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. పీర్జాదిగూడలో టీ స్టాల్ నడుపుతున్న సోమయ్య కుమారుడు మణికుమార్ అన్నోజిగూడ నారాయణ రెసిడెన్షియల్ కాలేజీలో ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్నాడని తెలిపారు. సరిగ్గా చదవట్లేదని విద్యార్థి తలపై లెక్చరర్ క్రాంతి ఆదివారం పిడి గుద్దులు కొట్టడంతో మూర్ఛపోయి కిందపడ్డాడని తెలిపారు. కాలేజీ సిబ్బంది వెంటనే బాధితుడిని నీలిమ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారనీ, పరిస్థితి విషమంగా మారడంతో అక్కడి నుంచి పీర్జాదిగూడ స్పార్క్ హాస్పిటల్‌కు తరలించారనీ, అప్పటికే మాట్లాడలేని స్థితిలో ఉన్న కుమారుడిని ఏమైందని తండ్రి అడగ్గా, టీచర్ కొట్టినట్టు పేపర్‌పై రాసినట్టు తెలిపారు. ప్రస్తుతం మణి పరిస్థితి విషమంగా ఉండగా, ఐసీయూలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని తెలిపారు. కాగా, విద్యార్థిపై దాడి చేసిన నారాయణ కాలేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీల్లో డబ్బుల మీద ఉన్న ప్రేమ విద్యార్థుల చదువులపై లేకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ కాలేజీలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల అరుణ్, మత్రిష్, పృథ్వీ, తదితరులు ఉన్నారు.

పూడూరులో వందేండ్ల చరిత్ర గల చింతచెట్టు తొలగింపు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలోని 100 ఏండ్ల చరిత్ర గల చింత చెట్టును బుధవారం తొలగించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న చింత చెట్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంగి ఒకవైపుకు వంగి ప్రమాదకరంగా మారింది. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలో భాగంగా ఎంఈవో వసంత కుమారి పర్యవేక్షణలోనే తొలగించినట్టుగా హెచ్‌ఎం అప్పలనాయుడు తెలిపారు. కాగా డీఈవో, ఎంఈవో, తహశీల్దార్, గ్రామపంచాయతీల నుండి అన్ని అనుమతులు తీసుకొని తొలగించినట్టుగా చెప్పారు. 100 ఏండ్ల చరిత్ర గల చింతచెట్టును తొలగించడం ఒకవైపు బాధగా ఉన్నా తప్పనిసరి పరిస్థితిలో తీసివేయడం జరిగిందని చెప్పారు. ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు పూర్వ విద్యార్థులు చింతచెట్టు ప్రాంగణంలో తాము ఆడుకున్న తమ మధుర స్మృతులను నెమరేసుకున్నారు.

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫీల్ కాలనీలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి జలమైన ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. సిబ్బంది తో రోడ్డుపై నిలిచిన నీళ్లను తొలగించారు. అనంతరం సిఫిల్ కాలనీ రోడ్డు సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ నవీన్ కుమార్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్, నాయకులు బాబు, కిషోర్, కాలనీవాసులు సోమయ్య, సుదర్శన్, రూప్ చందర్, సూర్యప్రకాష్, సిక్క ప్రభాకర్ గౌడ్, హరిప్రసాద్, శ్రీమన్నారాయణ, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం సెప్టెంబర్ 05, 2024 www.navatelangana.com

పొంగుతున్న డ్రయినేజీ...



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయక నగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో డ్రయినేజీ పొంగుతున్న సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అక్కడి వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి.. వెంటనే పొంగుతున్న డ్రయినేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



జేబీఎం పిల్లల సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషికి ఫలితం లభించింద ని మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి అన్నారు. విద్యా కమిషన్ ఏర్పాటు సందర్భంగా గాంధీ భవన్‌లో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మెన్ మామిడి రిషికేశ్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... పిల్లల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ప్రభుత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పిల్లల సమస్యల మీద సానుకూలంగా స్పందిస్తూ.. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రి మండలికి ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిర్ధారించుకుని వార్తలు రాయాలి



- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- కలెక్టరేట్‌లో 'వార్తలాప్ - వర్క్ షాప్'



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి కూడా చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అనీ, ఆ పథకాలు లబ్దిదారులకు చేరాయా..? లేదా..? అని నిర్ధారించుకుని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన 'వార్తలాప్- వర్క్ షాప్'కు ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమగ్ర సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. పీఐబీ లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తున్నందుకు పీఐబీ బృందాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో..? ఫీడ్ బ్యాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శతి పాటిల్ స్వాగతోపన్యాసం చేస్తూ.. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియాకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు. రచనా జర్నలిజం కాలేజీ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నైతిక విలువలను పాటిస్తూ, ఖచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలన్నారు. వార్తలను రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియాలో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై కూడా మాట్లాడారు. సతేంద్ర గుప్తా మాట్లాడుతూ కృత్రిమ మేధ రోజు రోజుకూ అభివృద్ధి చెందుతోందనీ, ఇది మంచి పరిణామమే కావొచ్చు కానీ, ఈ సాంకేతికతను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండటం కలవర పెడుతోందన్నా రు. కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు అన్నారు. సాంకేతికతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనం దరిపై ఉందన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్, కృష్ణ కాంత్, పీఐబీ అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఈ ఏడాది పర్యావరణంపై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాల్లో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అహగహనా కార్యక్రమాలు టీజీసీపీబీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీల ద్వారా పర్యావరణ సందేశంతో ప్రదర్శన, ప్రింట్, ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు టీజీపీసీబీ సిద్ధమవుతున్నట్టు తెలిపారు. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణపై పాఠశాలలు, కాలేజీల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వత్తిల వారికి మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ, ఆటోల వెనుక పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్‌లలో హోర్డింగ్‌లు, మట్టి గణేష్‌ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై కళాజాత కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు, భక్తులు నడుము బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీపీసీబీ ప్రాంతీయ కార్యాలయ ఏఈఎస్ జి.లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వరద, ముంపు బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వరద ముంపు బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. నగరంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ ప్రాంతం నీటిమంపుకు గురైంది. అప్పటి నుంచి పరిసర కాలనీలన్నీ నీటిలోనే ఉన్నాయని తెలిపారు. దీంతో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో బుధవారం బ్లిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ నాయకులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాధితులకు పలు పరీక్షలు నిర్వహించి చికిత్సలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వందల మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ వరద బాధితులకు పార్టీ తరవున ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్ రెడ్డి, నరసింహ, మస్తాన్ రెడ్డి, నయుముద్దీన్, మొయిజుద్దీన్, శివ చౌదరి, బచ్చుమల్లి సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం డిక్లరేషన్ కల్పించాలి

- ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్ధేశ్వర్ పటేల్‌ను పరామర్శించి మద్దతు తెలిపిన ట్రస్మ బృందం,పలు సంఘాల నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల్లో కల్పించాలని అదేవిధంగా సమగ్రకుల,జనగణన చేసి మేమంత మందిమో మాకు అంత వాట కేటాయించాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్‌ను బుధవారం గాంధీ ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర ట్రస్మ కార్యనిర్వాహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, సీనియర్ కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు, సిద్ధారెడ్డిలతో పాటు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు పిడికిలి రాజు, ఇన్‌చార్జి కె.వి గౌడ్, రాజారామ్ యాదవ్, బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు, హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కంటెస్టెడ్ ఎంపి.చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం చింతలగారి వెంకటస్వామి, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి,హిందూ బీసీ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంటి విజయ్ కుమార్‌లు పరామ ర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యుల ను వారు కోరారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని బత్తుల సిద్దేశ్వర్ పటేల్‌కు మద్దతు తెలుపుతూ ధైర్యం చెప్పారు.

గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి



- సూరారం ఎస్ హెచ్‌ఓ భరత్ కుమార్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని సూరారం ఎస్‌హెచ్‌ఓ భరత్ కుమార్ కోరారు. బుధవారం సూరారం భీమా గార్డెన్‌లో జీహెచ్ఎంసీ అధికారులు, విద్యుత్ శాఖ, గణేష్ మండప నిర్వాహకులతో సూరారం ఎస్‌హెచ్‌ఓ ఎస్.భరత్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ముందుగా తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ తదితర పూర్తి సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటో కాల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ద్వారా అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ అనుమతి, మండపాల కమిటీ వివరాలు, వృద్ధులు, చదువుకొనే వారికి ఇబ్బందులు కలుగకుండా తక్కువ శబ్ద కాలుష్యం వచ్చేలా స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాత్రి పది గంటల వరకే మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలన్నారు. మండప షెడ్ నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటలూ మండపంలో ఓ వలంటీర్‌ను నియమించు కోవాలని, ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ముందస్తుగా రెండు బకెట్ల నీరు ఉంచుకోవాలని, మద్యం తాగకూడదని, అసభ్యకర నృత్యాలు చేయొద్దని, అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయొద్దని సూచించారు. మండపాల వద్ద అనుమానిత బ్యాగులు, వస్తువులు, వ్యక్తులు కన్పిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అక్రమ నిర్మాణదారుడి పై చర్యలు తీసుకోవాలి




- డీసీకి ఫిర్యాదు చేసిన ఉమాదేవినగర్ సంక్షేమ సంఘం సభ్యులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమిస్తూ అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గాజులరామారం డివిజన్, ఉమా దేవి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు.ఈ మేరకు బుధవారం గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ ఫిరోజ్ చికెన్ షాప్ నిర్వహిస్తున్న యజమాని ఇంటి ముందు ఉన్న 11 కె.వి స్తంభాన్ని ఉషా ముల్లపూడి విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సదరు అక్రమ నిర్మాణ దారుడికి వత్తాసు పలుకుతూ విద్యుత్ స్తంభాన్ని తొలగించడమే కాకుండా ముందు వీధిలో మరొక స్తంభాన్ని రోడ్డుకు అడ్డంగా వేశారని డీసీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన రోడ్డుకు ముందర భాగంలో పిల్లర్లు వేయడంతో రోడ్డు పూర్తిగా కుంచించుకు పోయిందని వినతిలో పేర్కొన్నారు. చిరు వ్యాపారులు రోడ్ల కిరువైపులా తోపుడు బండ్లు పెట్టడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ఆ రోడ్డు వాహనాల పాదాచారుల రాకపోకలతో కిటకిటలాడుతుందని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా స్లాబు పైభాగంలో 220 కెవి.పెద్ద విద్యుత్ వైర్లు ఉన్నాయన్నారు. గతంలో ఉన్న స్తంభాన్ని కూడా యథాస్థానంలో పెట్టించాలని తెలిపారు. సదరు అక్రమ నిర్మాణదారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు కే.కరుణాకర్ రాజు, ఎస్.కృష్ణమూర్తి గుప్తా, పి.రాములు గౌడ్, సదాశివుడు, స్థానికులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

మెడికల్ చట్టాలపై ఓరియంటేషన్ శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెడికల్ చట్టాలపై ప్రయివేటు హాస్పిటల్స్ యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం, గర్భం వైద్య రద్దు చట్టం, సరోగసీ చట్టం, ఆయుష్మాన్ భారత్ అమలు, వెక్టర్-బోర్న్ అండ్ కమ్యూనికేబుల్ డిసీజెస్, రొటీన్ ఇమ్యునైజేషన్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అన్ని చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులతో బుధవారం కీసర డివిజన్ పరిధిలోని ప్రయివేటు హాస్పిటల్స్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్‌ల మేనేజింగ్, మెడికల్ డైరెక్టర్లు, గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులకు చట్టాల పర్యవేక్షణపై ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నీలిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికాగుప్తా మాట్లాడుతూ ప్రయివేటు హెల్త్‌కేర్ నిపుణులు పూర్తి సమాచారం, చట్టపరమైన, నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా ఈ శిక్షణ అవసరం అన్నారు. ఈ సెషన్లు రోగి హక్కులను పరిరక్షించడానికి, నైతిక వైద్య విధానాలను నిర్ధారించడానికి, ప్రజారోగ్య ప్రమాణాలను నిర్వహించడానికి రూపొందించబడిన ముఖ్యమైన ఆరోగ్య చట్టాలను ఎలా అమలు చేయాలి, పర్యవేక్షించాలి అనే దానిపై క్లిష్టమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథ స్వామి మాట్లాడుతూ ఈ శిక్షణలు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల్లో విధానాలను ప్రామాణీకరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి, ఆడిట్‌లు, తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించడానికి, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సిద్ధం చేయడంలో సహాయపడతాయని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా కేపీహెచ్‌బీ డివిజన్ 3వ ఫేస్‌లోని రమ్య గ్రౌండ్ స్థలానికి సంబంధించి విద్యా శాఖ నుంచి త్వరగా అనుమతి పత్రాన్ని ఇప్పించాలని కోరారు. నిరుపేదలకు ఉపయోగపడే నందమూరి తారక రామారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించుటకు దాతలు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్‌కు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో గతంలో రమ్య గ్రౌండ్ స్థలాన్ని ప్రభుత్వానికి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగిం దన్నారు. ఇక్కడ స్కూల్ నిర్మితమైతే ఎంతోమంది నిరుపేదల విద్యార్థులకు మేలు చేసిన వారమవుతామని ఇందుకు దాతలు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టాలని వినతి..

కూకట్‌పల్లి :కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో.. మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్‌ని కలిసి, డివిజన్‌లోని పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధాన అంశంగా మూసాపేట్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోక ఇరుకు గదుల్లో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టినట్లైతే విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించడానికి వీలు ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఖైత్లాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల కోసం విశాలమైన నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు.



వరద నీరు రాకుండా శాశ్వత పరిష్కారం



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ కాలనీలో, వరద నీరు ఇండ్లలోకి వచ్చి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న సమాచారంతో.. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, గురు గోవింద్ సింగ్ కాలనీలో పర్యటించి, సమస్యను పరిశీలించారు. కాలనీ వెనుక వైపు పొంగుతున్న వరద నీరును జి.హెచ్.ఎం.సి సిబ్బందితో జేసిబి యంత్రం ద్వారా, దారి మళ్లించి ఓపెన్ నాలలోకి వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా వరద నీరు రావడంతో, కాలనీ ప్రజలు ఆందోళన పడ్డారని, ఇప్పుడు వరద నీరు వచ్చినా నాలాలో నుంచి వెళ్లిపోయే విధంగా, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ఇండ్లలోకి వరద నీరు రావడంతో చేపలు, పాములు మొదలగు విష సర్పాలు వచ్చి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారంగా కాలనీకి వెనుక వైపు ఓపెన్ నాలా, ప్రహరీ గోడ నిర్మిస్తే ఇండ్లలోకి నీరు రాకుండా ఉంటుంది అన్నారు. సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, రాజు గౌడ్, ఇంతియాజ్, ప్రభాకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, సూపర్ వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డితో కలసి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏ ఆధారం లేని నిరుపేదలకు బియ్యం, పప్పులు, నూనెలు ఇతర నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే , సీనియర్ సిటిజన్ పంపిణీ చేశారు. అదేవిధంగా చరబండ రాజు కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. చెరబండరాజు రాజు నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, సిటిజన్స్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతరం బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ సీనియర్ నాయకులు ఏర్పుల రాజమలయ్య ఇటీవల కుటుంబ కక్షల కారణంగా రాజ మల్లయ్య సతీమణి సావిత్రి, కుమారుడు ముఖేందర్ ఇటీవల మరణించడం పట్ల బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కలిసి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మధులత, స్థానిక నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దీనదయాల్ నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాళ్ నగర్‌లో బుధవారం డీసీ అశోక్ కుమార్‌తో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న అత్యధిక వర్షం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీన్ దయాళ్ నగర్‌లో డీసీ అశోక్ కుమార్‌తో కలిసి కార్పొరేటర్ పర్యటించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో రోడ్డుని నాలుగు ఫీట్లు ఎత్తు లేపడం వల్ల వరద ముంపు సమస్య పూర్తిగా పరిష్కారం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్షానికి అంగన్వాడి స్కూల్ పక్కన ఉన్న చెత్త చెత్తాచెదారంతో పాటు పాములు కూడా వస్తున్నాయని స్థానికులు డీసీ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి స్నేక్ క్యాచర్లకు కాల్ చేసి పాముల్ని పట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాల్ నగర్ బస్తీ అధ్యక్షులు కాసు మహేందర్, జనరల్ సెక్రటరీ హరి సతీష్, అశోక్, విజయభాస్కర్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలి

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్
- జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న మరికొన్ని పనులు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని కోరుతూ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆమ్రపాలి గాంధీనగర్ డివిజన్ అభివృద్ధి పనులపై ఉన్నతాధి కారులతో సమీక్షించి త్వరలో పనులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, గోల్నాక బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవతెలంగాణ-అంబర్‌పేట

సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జమిస్తాన్‌పూర్, అడ్డగుట్ట ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఏఎస్‌డబ్ల్యూవోకు షోకాజ్ నోటీసులు జారీ





నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను హెచ్చరించారు. బుధవారం ముషీరాబాద్ మండలంలోని జమిస్తాన్‌పూర్, అడ్డగుట్ట ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం పరిసరాలను పరిశీలించి, స్టోర్ గదిని తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లో వాడకుండా ఉన్న మెటీరియల్‌ను చూసి అవసరం లేని వాటిని వేరే వసతి గృహానికి తరలించాలని ఆదేశించారు. పిల్లల విశ్రాంతి గదిని పరిశీలించి అక్కడ అదనంగా ఉన్న బెడ్స్, మ్యాట్రెస్‌లను తొలగించాలని సూచించారు. రిజిస్టర్లను, కిచెన్ రూమ్ సందర్శించి పిల్లలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారని లేదా అని వార్డెన్ అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల వల్ల వాతావరణంలో మార్పు వచ్చినందున పిల్లలకు జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. డైనింగ్ హాల్ పరిశీలించారు. హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా, చెత్త డబ్బాలలో చెత్త తొలగించనందున వెంటనే పరిసరాలను పరిశుభ్రం చేయాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో పరిశుభ్రత పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వసతి గృహం పరిసరాలు అపరిశుభ్రంగా, నిర్వహణ సరిగా లేనందును జమిస్తాన్‌పూర్ హాస్టల్ సంక్షేమాధికారి భానుప్రియ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి శాంతి, అడ్డగుట్ట ఏఎస్‌డబ్ల్యూవో గట్టు మల్లుకు షోకజ్ నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ తాసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్, ఆర్ఐ సుభాష్, వార్డెన్ భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

- బీజేపీ ఆర్ఎస్ఎస్‌లకు ఈ పోరాటంతో సంబంధం లేదు..
- కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీరోచిత పోరాటమిది..
- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

1946 నుండి 1951 వరకు సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ అన్నారు. బుధవారం కిషన్ గంజ్‌లోని సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ కార్యాలయంలో తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట పక్షోత్సవాలను ఆయన గోషామహల్ జోన్‌లో లాంఛనంగా ప్రారంభిస్తూ మాట్లాడారు. భూస్వాములు, రజాకార్ల వెట్టి చాకిరిని ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యంతో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైనదన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములు పేదలు స్వాధీనం చేసుకున్నారని, 3000 గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయని తెలిపారు.ఆ పోరాటంలో దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య, ముగ్దుమ్ మొహిఉద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక, కులవివక్షకు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల, మతాలకు అతీతంగా, కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని నేటి బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని, ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ కన్వీనర్ పి.నాగేశ్వర్, హైదరబాద్ సౌత్ జిల్లా పార్టీ ఆఫీస్ కార్యదర్శి మహేష్ దుర్గే,జోన్ నాయకులుకే. జంగయ్య, జి.నరసింహ, తుపాకి ఆంజనేయులు, పి.కురమయ్య, తదితరులు పాల్గొన్నారు.

వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు యూనివర్సిటీ విభాగాలపై అవగాహన



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

యూనివర్సిటీ క్యాంపస్ వాతావరణం ఎలా ఉంటుంది, అక్కడ ఏమేమి నేర్పుతారని తెలుసుకోవాల్సిన ఆసక్తి ఎందరి లోనో ఉంటుంది. ఆ దిశగానే కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎం. విజ్జులత ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ వందేళ్ల వేడుకలలో భాగంగా ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని 31 విభాగాల అధిపతులు తమ విభాగాలలో కొనసాగే కార్యకలాపాలను ఎగ్జిబిషన్ రూపంలో ప్రదర్శించారు. ఈ ఓపెన్ డేను వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ విజ్జులత ప్రారంభించారు. పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విశ్వ విద్యాలయం క్యాంపస్ వాతావరణాన్ని తెలియజేయడంతో పాటు ఈ వర్సిటీల్లో బోధించే విధానాన్ని తెలిపేందుకు గాను అన్ని విభాగాల అధిపతులు ఎగ్జిబిషన్‌లను ఏర్పాటు చేసి ఓపెన్ డేలో పాల్గొన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైన్స్ విభాగంలోని ల్యాబ్‌లను, ఎన్సీసీ, ఎన్ ఎస్ఎస్ సేవల ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ డే లో పది కళాశాలలు, 8 పాఠశాలలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ కేఎస్ఎన్ జ్యోతి, క్రిష్ణ, ప్రియాంక, లోక పావని, డాక్టర్ సునీత, డాక్టర్ నాజియాతో పాటు అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంతవరకు నియామకాలు నిలిపివేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

టీజీపీఎస్సీ ద్వారా భర్తీ కాబోయే గ్రూప్ 1,2,3,4 ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రాతిపాదికన నియామకాలు చేయాలని, ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని బుధవారం నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో చైర్మెన్ మహేందర్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మెమొరాండం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరగడం వల్లనే ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టి నేడు విజయం సాధించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తరువాత మాదిగ నిరుద్యోగుల్లో, విద్యార్థులలో కొత్త ఆశలు రేకెత్తాయన్నారు. రాష్ట్రంలో మాదిగల జనాభా అత్యధికంగా ఉన్నా గడిచిన పందేడ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిన అన్ని ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికే వివిధ ఉద్యోగాల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్లు ఇవ్వడం, అందులో కొన్నిటికి పరీక్షలు కూడా నిర్వహించడం, కొన్నింటికి ఫలితాలు కూడా ప్రకటించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు ముందు, సుప్రీం కోర్టు తీర్పు తరువాత ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపచేయాలని గ్రూప్-1, గ్రూప్- 2, గ్రూప్-3, గ్రూప్-4, డి ఎ ఓ, సిడీపీఓ అన్ని ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ ప్రకారమే భర్తీ చేయలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకెచ్చేంత వరకు ఉద్యోగాల నియామక ప్రక్రియను నిలిపివేయాలని కోరారు.

రాంకీ సంస్థ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

- మట్టి లారీల కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి
- సీఐటీయు నగర కార్యదర్శి ఎం.వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

మట్టి లారీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు నగర కార్యదర్శి ఎం.వెంకటేశ్ అన్నారు. బుధవారం సీఐటీయు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మట్టి లారీల డంపింగ్ యార్డ్ దగ్గర అధిక ఫీజులు వసూలు చేసే నిర్ణయాన్ని రాంకీ సంస్థ వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ నగరంలో ఇండ్ల నిర్మాణం చేయాలంటే పాత ఇండ్లను కూలగొట్టి మట్టిని తరలించి ఇంటి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంటది. ఆ మట్టి తీసుకెళ్లే సమయంలో గతంలో డంపింగ్ యార్డ్ దగ్గర ఒక ట్రక్కు మట్టి పోస్తే రూ.100లు తీసుకునే జీహెచ్ఎంసీ సంస్థ అది రాంకీ సంస్థకు అప్ప చెప్పడంతో వారు ఒక్క లారీ మట్టికి రూ.350ల చొప్పున పెంచడం జరిగింది. తదనంతర కాలంలో ఇప్పుడు టన్నుకు రూ.409లు పెంచడంతో మట్టి తీయడమే పని మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. అంటే ఒక లారీ మట్టిలో మూడు టన్నుల మట్టి ఉంటుంది. ఒక టన్నుకు రూ.409 అంటే లారీ మట్టి రూ.1227లు అవుతుంది. కానీ వీళ్లు ఒక లారీ మట్టి తొలగిస్తే రూ.1500లు తీసుకుంటారు. గతంలో ఉన్న రూ.100ల ద్వారానే లారీ మట్టికి తీసుకోవాలని వారి డిమాండ్ చేశా రు. ఈ డంపింగ్ యార్డ్ స్థలాలను జీహెచ్ఎంసీ పర్యవేక్షణ చేసి ఆ డబ్బులు జీహెచ్ఎంసీ వసూలు చేయాలని చెప్పివారు కోరారు. లేదంటే భవిష్యత్తులో ఆందోళన కార్యక్ర మాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నగర నాయకులు ఎం.మహేందర్, ఎం. దశరథ్, సీఐటీయు నగర ఉపాధ్యక్షులు జి. రాములు మట్టి లారీల నాయకులు ఎల్ సోమయ్య, నరసింహ గౌడ్, బాలేమియా, విష్ణువర్ధన్, కేఎం రాజు,నత్తి ఫాష, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఈ నెల 1న మేడ్చెల్‌లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో జీవీఆర్ కరాటే అకాడమీ నుండి 40 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. వీరికి కటా, కుమితి విభాగాలలో 27 బంగారు పతకాలు, 17 రజిత పతకాలు, 22 కాంస్య పతకాలు సాధించి చాంపియన్ షిప్ కప్‌ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జీవీఆర్ కరాటే అకాడమీలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ డాక్టర్ విజయలక్ష్మి గెలుపొందిన విద్యార్థులకు పతకాలను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ నేటి రోజులలో బాలికలకు ఆత్మ రక్షణ విద్యలో ఎంతో అవసరమని ఈ మధ్య కాలంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో జరగకుండా మహిళలు బాలికలు ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో మంచిదని చిన్నారులు బాల్యం నుండే అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి, అమృత రెడ్డి, గణ సంతోషిని రెడ్డి, షైనీ, అవిజ్ఞ వెంకట్ రెడ్డి, అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'పార్ట్ టైం టీచర్లను విధుల్లోకి తీసుకోవాలి'



- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న 6,000 మంది గురుకుల పార్ట్ టైమ్ టీచర్లను, 33 సీఓఈల్లో పని చేస్తున్న 216 సబ్జెక్ట్ అసోసియేట్స్ టీచర్లను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణీ ఆదేశాలు జారీ చేసి తొలగించిందని, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా అప్ గ్రేడ్ చేస్తా మని చెప్పి గురుకుల కార్యదర్శి తొలగింపు నిర్ణయం అప్రజాస్వామికమని ఈ నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, తొలగించిన టీచర్లను, ఉద్యోగులను వీధుల్లోకి తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గురుకుల కార్యదర్శి నిర్ణయంతో 6వేల మంది గురుకుల పార్ట్ టైమ్ టీచర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గురుకుల పార్ట్ టైమ్ టీచర్ల తొలగింపుపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని వారు డిమాండ్ చేశారు. తొలగించిన టీచర్లను విధుల్లోకి తీసుకోవాలని, టీచర్లను సమీకరించి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

మట్టి గణపతులను ప్రతిష్టిద్దాం..

పర్యావరణ హితంగా జరుపుకుందాం.. హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణం హితంగా వినాయక చవితి పండుగను జరుపుకుందామని హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య అన్నారు. హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (హెచ్‌సీఎఫ్)ల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని, పర్యావరణాన్ని కాపాడాలనే సందేశంతో రూపొందించిన "ప్రచార పోస్టర్"ను హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ శ్రీమతి పరంజ్యోతి బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కే.వీరయ్య మాట్లాడుతూ హెచ్ఎండిఏ సంస్థ పర్యావరణాన్ని కాపాడాలనే సందేశంతో లక్షలాది మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయించి, హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం లాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా విగ్రహాల పంపిణీ చేపట్టటం అభినందనీయమన్నారు. పర్యావరణ నిపుణుల లెక్కల ప్రకారం నిమజ్జన సమయంలో ఒక్క రోజులోనే హుస్సేన్ సాగర్‌లో 7000 టన్నులకు పైగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కొన్ని టన్నుల ప్లాస్టిక్ , పాదరసం, సీసం, నిహాల్, టర్పెంటైన్, రెడ్ ఆక్సైడ్, సిలికాన్, వార్నిష్, క్రోమియం, నాఫ్తలిన్, క్లోరేట్, క్లోమేట్ వంటి విష రసాయనాలు ఉంటున్నాయని తెలిపారు. గత 8సంవత్సరాలుగా హెచ్ఎండిఏ సహకారంతో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని ఈ సంవత్సరం కూడా హెచ్ఎండిఏ సహకారంతో సుమారు 40 కాలనీలు, బస్తీలలో మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజానీకం మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేసి, పర్యావరణ ప్రచారానికి సహకరిస్తున్న హెచ్ఎండిఏ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, పి శ్రీనివాసరావు, సంగీత పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో సామాజిక శాస్త్రాల పాత్ర ముఖ్యమైనది

- ఆచార్య సి.వి రాఘవులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశాభివృద్ధిలో సామాజిక శాస్త్రాల పాత్ర ముఖ్యమైనదని, ఆయా శాస్త్రాల అధ్యయనం పెరగాలని నాగార్జున విశ్వ విద్యాలయం విశ్రాంత ఉప కులపతి ఆచార్య సి.వి రాఘవులు అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులకు నిర్వహిస్తున్న 6 రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులకు నిరంతరం శిక్షణనందించాలన్నారు. పబ్లిక్ పాలసి కోర్స్ విద్యార్థుల్లో పోటీ పరీక్షల్లో రాణించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ సిటీ కళాశాలలో పబ్లిక్ పాలసీ గురించి ప్రత్యేకంగా కోర్సు ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు. ఆచార్య పార్థసారథి మాట్లాడుతూ.. అధ్యాపకులు నిరంతర విద్యార్థులుగా ఉండాలని, శిక్షణా తరగతుల్లో పెంచుకున్న అవగాహనతో అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా, కన్వీనర్ డాక్టర్.శంకర్ కుమార్, డా. యాదయ్య, డా.కె.భాస్కర్ డా. రవికుమార్, డాక్టర్. తిరుపతి, అనిల్ బుసి, తదితరులు పాల్గొన్నారు.

లెక్కలు తేలే వరకు ఎన్నికలు జరపవద్దు కోర్టు ఆదేశాలు

- ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎస్ఎస్‌కే సమాజ్‌లో జరిగిన అవతవకతలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు నిర్వహించరాదని న్యాయస్థానం సూచించిందని ఆ సమాజ్ సభ్యులు రతన్ మహేష్, నగరి రాధా కృష్ణ, జ్యోతి ప్రభు. కోటి రవిలు తెలిపారు. బుధవారం ఎస్ఎస్ కే సమాజ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎస్ఎస్ కే సమాజ్ లెక్కలు తేలే వరకు ఎన్నికలు నిర్వహించవద్దన్నారు. సమాజ్‌లో కోటి ముప్పై లక్షల నిధులను కాజేయడంతో ఎస్ఎస్‌కే సమాజ్ కార్యదర్శి కాటిగర్ శంకర్, కోశాధ్యక్షుడు శివ్ రతన్‌ను ప్రజలు వారిని గత ఏప్రిల్ మాసంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో బహిష్కరించారని తెలిపారు. వీరి ఆగడాలతో శ్రీ సోమవంశి సాహస్రార్జున్ క్షత్రీయ సమాజ్ అభివృద్ధి పనులు కుంటు పడ్డాయని దీంతో తమ ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యుడు జమున్ నర్సింగ్ కోర్టును ఆశ్రయించాడని తెలిపారు. దీంతో కోర్టు పన్నెండు మందితో కూడిన పేర్లను ప్రకటించిందని తెలిపారు. ప్రకటించిన పేర్లలో కార్యనిర్వాహక అధ్యక్షుడు నగరి లక్ష్మి నారాయణ్, నగరి సురేందర్, చవాన్ యశ్వంత్ రావు, పెండు నర్సింగ్ రావు, పవార్ గణేష్, విశ్వనాథ్ లక్ష్మీనారాయణ్, గుడి శ్రీనివాస్, గణేష్ చవాన్‌తో పాటు తమ నలుగురి పేర్లు ఉన్నాయన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత



నవతెలంగాణ-మెహిదీపట్నం

అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన భవనాన్ని హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఖైరతాబాద్ జోన్ 12వ టౌన్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి నర్సింగరావు మాట్లాడుతూ మెహిదీపట్నం అయోధ్య నగర్‌లో భవన నిర్మాణదారుడు మున్సిపల్ కార్యాలయం నుండి జీ ప్లస్ త్రీకు పర్మిషన్ తీసుకొని అక్రమంగా సెల్లార్, నాలుగు, ఐదు, ఆరు అంతస్తులు నిర్మించినట్లు తెలిపారు. ఈ విధంగా అక్రమంగా నిర్మించిన అంతస్తులను పోలీసు బందోబస్తు మధ్యన కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. భవన నిర్మాణదారులు మున్సిపల్ కార్యాలయం నుండి సరియైన అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణాలను చేపట్టాలని లేకపోతే కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కూల్చివేతలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణమూర్తి, చైన్‌మెన్‌లు మోహన్, నర్సింగరావు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

- తెలంగాణ ఐఎఫ్‌టీయు రాష్ట్ర కమిటీ పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్, అసంఘటితరంగా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధరకాల సమస్యలు పరిష్కరించాలని ప్రజా కార్మిక వ్యతిరేక నుతన నేర చట్టాలను నాలుగు లేబర్ కోడు తక్షణమే వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న చలో హైద రాబాద్ కార్యక్రమానికి విజయవంతం చేయాలని తెలంగాణ ఐఎఫ్‌టీయు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బుధవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఐఎఫ్‌టీయు నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 8 నుంచి 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతస్థాయిలో వివిధ రూపాల్లో ప్రచార ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీయు రాష్ట్ర కమిటీలు 30న చలో హైదరా బాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఈ పిలుపుని విజయవంతం చేయాల్సి ందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు అనురాధ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, శివ బాబు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సంయుక్త మోర్చాల సభ్యత్వ కార్యశాలకు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావుతో కలిసి బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్. గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరితో సభ్య త్వాన్ని చేయించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, ఓబీసీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నేతలు కృష్ణగౌడ్, అన్ని మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అనంత లక్ష్మి, రాహుల్ చంద్ర, వినోద్ యాదవ్, నానాజీ, పందిర్ల ప్రసాద్, యశ్వంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, సుప్రియ పాల్గొన్నారు.

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులు టాఫిక్ నిబంధనలు అలవర్చుకోవాలని సౌత్ జోన్ చార్మినార్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ లక్ష్మణ్ అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలి న్యూ మోడల్ హైస్కూల్‌లో ఐసీఐసీఐ లాంబార్డ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహదూర్ పుర ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరుణ కుమార్, దూద్‌బౌలి కార్పొరేటర్ సలీమ్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు విద్యార్థి దశలో అలవర్చుకొని పాటించడంతో ప్రమాదాలు నివారించవచ్చునన్నారు. ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్‌చార్జి అధికారులు స్కూల్ పిల్లలకు, వారి తల్లిదండ్రులకు 100 హెల్మెట్‌లను పంపిణీ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

ముదిగొండ శివప్రసాద్ మహోన్నత ఆచార్యులు



నవతెలంగాణ-కల్చరల్

ఉపాధ్యాయులు అంటే పాఠ్య పుస్తకాలులోని అంశాలు చెప్పే వారే కాదని జీవిత మార్గం చూపే వారని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు మధుసూదనా చారి అన్నారు అలాంటి మహోన్నత ఆచార్య లు ముడిగొండ శివ ప్రసాద్ అని కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై ఎందరో మహానుభావులు కార్యక్రమం పరంపరలో భాగంగా భరత పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు సుదనాచారి శాలువా మాలలతో ముదిగొండ శివప్రసాద్ ను సత్కరించి మాట్లాడారు రాధా కృష్ణ పండితులు విజ్ఞాన ఖని అని అయన పలు భాషలలో ప్రవీనులు అని అన్నారు అయన తెలుగు ప్రాంతంకు చెందిన వారని అధ్యపన వృత్తిలో వుండి దేశ రాష్ట్ర పతి స్థాయికి ఎదిగిన మహోన్నతుడన్నారు. అయన జన్మదినం ఉపాధ్యాయ దినోత్సవంగా దేశం జరుపుకోవటం సముచిత.. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో యువ కళా వాహిని లంక లక్ష్మీనారాయణ కవి డాక్టర్ అక్కిరాజు సుందర రామ కష్ణ ఊపా ధ్యాయురాలు పేరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్‌ను గురుకులాల్లోకి తీసుకువచ్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మోటివేషన్ క్లాసుల పేరుతో బ్రహ్మకుమారీస్ సంస్థను గురుకులాల్లోకి తీసుకువచ్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హస్మి బాబు, ఎండీ జావీద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం జీ.వో నెంబర్ 16 పేరుతో గురుకులాలలో విద్యార్థులకు తీవ్ర ఒత్తిడి ఉండేలాగా సమయం మార్చిందని, ఒత్తిడిని తట్టుకోవాలంటే సైకాలజిస్టులతో పర్యవేక్షణ చేయాల్సి ఉందని..అధ్యాత్మిక సంస్థలకు ఇవ్వడం అనేది అనాలోచిత నిర్ణయమని వారు విమర్శించారు. సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నష్టం చేసే ఈ గురుకుల విద్యా సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలని వారు డిమాండ్ చేశారు. శాస్త్రీయ విద్యతోనే విద్యా వ్యవస్థలో మార్పు జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ విద్య కాకుండా అధ్యాత్మిక భావాలు కలిగిన బ్రహ్మకుమారీస్ సంస్థకు అప్పజెప్పడం ఆ భావజాలం పెంపొందించడం కోసమే ఈ జీవోలను తీసుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ స్పందించాలని వారు కోరారు.

వర్షాకాలం.. జ్వరాలతో జర భద్రం

- కామినేని హాస్పిటల్స్ పిల్లల వైద్యురాలు డాక్టర్ కంచన్ ఎస్.చన్నావర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాలు విపరీతంగా పడుతున్నాయనీ, ఈ సమయంలో పిల్లలకు వైరల్ జ్వరాలు, ఇన్ఫెక్షన్లు బాగా వస్తున్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలు, కడుపులో ఇన్ఫెక్షన్లతో ఎక్కువ మంది పిల్లలు తమ వద్దకు వస్తున్నట్టు కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ కంచన్ ఎస్.చన్నావర్, కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఆర్.వి.సౌజన్య తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ జ్వరాల తీవ్రత సుమారు 101-104 ఫారిన్‌హీట్ జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులతో కూడా హాస్పిటల్‌కు వస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది బయట వైరల్ జ్వరాలతో పాటు డెంగ్యూ, చికన్ గున్యా కూడా ఉన్నాయనీ, వీటిలో ఏవి వచ్చినా ముందుగా జ్వరం, డీహైడ్రేషన్, కడుపునొప్పి, వాంతులు అవుతున్నాయనీ, కాళ్లు, మోకాళ్లు, చేతుల నొప్పులు, తీవ్ర జ్వరం వస్తున్నాయని తెలిపారు. ఇవి పారాసిటమాల్ వాడితే తగ్గదనీ, రెండు మూడు రోజుల పాటు తగ్గకపోతే వైద్యులను సంప్రదించాలని సూచించారు. పిల్లలకు ఎలాంటి జ్వరం వచ్చినా వాళ్ల రోగనిరోధక శక్తి బాగుండేలా చూసుకోవాలని తెలిపారు. నీళ్లు బాగా తాగించాలనీ, బాగా ఇష్టపడే మంచి పోషకాహారం ఇవ్వాలనీ, జ్యూస్‌లు, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్, మజ్జిగ లాంటివి ఇస్తుంటే హైడ్రేషన్ ఉంటుందని తెలిపారు. పిల్లల్లో తక్కువగా ఉన్న రోగనిరోధక శక్తిని పెంచాలనీ, అందుకు మంచి పోషకాహారం, డ్రైఫ్రూట్స్, పండ్లు, కూరగాయలు తినిపించాలని సూచించారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవడం నేర్పాలని తెలిపారు.

నారాయణకు గోల్డ్ మెడల్, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణకు చెందిన బాలముకుంద్ తరికెరె నారాయణ డబ్ల్యూఎఫ్ఎఫ్‌వైఎస్ అంతర్జాతీయ యోగాసన పోటీల్లో గోల్డ్ మెడల్, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును గెలుచుకున్నారు. శ్రీలంకలోని కొలంబోలోని హోటల్ మారినో బీచ్‌లో గత నెల 22వ తేదీన జరిగిన డబ్ల్యూఎఫ్ఎఫ్‌వైఎస్ (వరల్డ్ ఫిట్‌నెస్ ఫెడరేషన్ యోగా స్పోర్ట్స్) ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్ యోగాసన పోటీల్లో ఈ అవార్డు గెలుచుకున్నారు. యోగాసన పోటీలను శ్రీలంక టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మెన్ ప్రియాంత ఫెర్నాండో ప్రారంభించారు. అనంతరం శ్రీలంక సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఈ ఆసియా పసిఫిక్ యోగాసన కార్యక్రమంలో పాల్గొన్న భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 55 మంది యోగా ఆటగాళ్లను డబ్ల్యూఎఫ్ఎఫ్‌వైఎస్ ఎంపిక చేసింది. ఇందులో ఒకరు బాలముకుంద్ తరికెరె నారాయణ. ఈయన సహారా, సామాజిక సంస్థకు అధ్యక్షులుగా ఉన్నారు.

హైడ్రా పేరుతో బెదిరింపులు

- సామాన్య ప్రజలను కాపాడాలి
- సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర శివారు ప్రాంతాలలో హైడ్రా పేరుతో అక్రమ దందాలు, అక్రమ వసూలు పెరిగిపోతున్నాయని సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి సాయిబాబా అన్నారు. నగర శివారు ప్రాంతాలలోని రాజకీయ నాయకుల అనుచరులు సామాన్య ప్రజల భూములు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయని భయపెడుతూ వారి దగ్గర నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని, తమకు డబ్బులు ఇస్తే తాము (నేను) చూసుకుంటానని ఒక్కొక్కరి నుంచి వారి స్థలాన్ని, కట్టడాన్ని బట్టి రూ. 50 వేల నుంచి లక్ష వరకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఆందోళనకు గురై డబ్బులు చెల్లించుకుంటున్నారని అన్నారు. అక్రమాలు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. హైడ్రా పరిధిలోకి వచ్చే స్థలాలను గుర్తించి, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అక్రమ వసూళ్లు చేస్తున్న దళారుల నుంచి సామాన్య ప్రజలను కాపాడాలని కోరారు. హైడ్రా కిందకు వచ్చే నిర్మాణాలను మొదలైన వాటిని పూర్తి పారదర్శకంగా బహిరంగంగా వెల్లడించి సామాన్య ప్రజలు మోసపోకుండా చూడాలని సాయిబాబా అన్నారు. హైడ్రాకు తాము వ్యతిరేకం కాదన్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా, ధైర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ గౌడ్, ఎస్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిల్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. కొందరు కావాలని బ్లాక్ మెయిల్ రాజకీయాలు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పనిగట్టుకుని అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న దుర్మార్గులను వదిలిపెట్టవద్దని అన్నారు, ప్రభుత్వ నియమాలకు లోబడే ఇండ్లు కట్టుకుంటే కొందరు కావాలనే అక్రమార్కులు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు, హైడ్రా పై మాకు పూర్తి నమ్మకం ఉందని చెరువులు బఫర్ జోన్లు ఎఫ్టీఎల్ లో ఉన్న స్థలాలను కాపాడాలని ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ను కోరారు.



బత్తుల సిద్దేశ్వర్‌కు పూర్ణచంద్రరావు పరామర్శ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సత్వర అమలు కోసం 11 రోజులుగా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్‌ను బుధవారం ఏపీ బహుజన్ సమాజ్ పార్టీ కో-ఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ పూర్ణచంద్రరావు పరామర్శించారు. ఈ సందర్భంగా సానుభూతిని ప్రకటించి, సిద్దేశ్వర్ పోరాటానికి మద్దతు ప్రకటించారు. బత్తుల సిద్దేశ్వర్ 11 రోజులుగా ఎన్నికలకు వెళ్లే ముందు బీసీలకు 42 శాతం కోటా అమలు చేయాలనీ, సమగ్ర కుల గణనను వెనువెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ' సిద్దేశ్వర్‌కు సంఘీభావం ప్రకటిస్తూనే, పోరాటాన్ని తీవ్రం చేయడానికి నిరాహారదీక్ష విరమించాల్సిందిగా కోరాను. అయన, ప్రభుత్వం నుంచి స్పందన వచ్చి, పాజిటివ్ ప్రకటన వెలువడే వరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు' అని తెలిపారు. సిద్దేశ్వర్‌ను పరామర్శించిన వారిలో బీసీ మేధావి ఫోరం కన్వీనర్ చిరంజీవులు, రిటైర్డ్ ఐఏఎస్, బీఎస్పీ అధ్యక్షులు మంద ప్రభాకర్, ఉపాధ్యక్షులు కృష్ణ, బీసీ టైమ్స్‌కి చెందిన ఎస్.సూర్యారావు ఉన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజాలు



నవతెలంగాణ-ఘట్కేసర్ - రూరల్

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు అలుగు పారింది మత్సకారులు సహకార సంఘం ఆధ్వర్యంలో.. గంగపుత్రులు గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయిదిగా మత్సకారులు కొబ్బరికాయలు సమర్పించి, గంగమ్మకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ మత్స్య పరిశ్రమిక సహకార సంఘం అధ్యక్షుడు పూస యాదగిరి, కార్యదర్శి పూస నర్సింగరావు, మేఘ రాజు, పూస శ్రీనివాస్, మేఘ బాలకృష్ణ, బాల నరసింహ, వెంకటేష్, నరసింహారావు, యాదగిరి, శ్రీనివాస్, బిక్షపతి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులు

- మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గురుర్ బ్రహ్మ,గురుర్ విష్ణు,గురుర్ దేవో మహేశ్వరహ,గురుర్ సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః సమాజ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులేనని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నవతెలంగాణ ప్రతినిధితో ఆయన బుధవారం సాయంత్రం మాట్లాడారు.విద్యావ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్న అక్షర శ్రామికుడు ఉపాధ్యాయులే నని వ్యాఖ్యానించారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లి దండ్రులు ప్రోత్సహించాలని తమవంతుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. విద్యతో విశ్వాన్ని జయించవచ్చు అనే లక్ష్యంతో విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని నింపే గొప్ప శక్తులు ఉపాధ్యాయులేనన్నారు. ఆచార్యదేవోభవ అన్న నానుడిని సార్థకత చేసేందుకు నిత్యం తపించే అక్షర జ్ఞాని ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రతి విద్యార్థికి విలువలతో కూడిన విద్యను నేర్పుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న యావత్ ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఆనందంలో ఉపాధ్యాయులు



- నేడు గురుపూజోత్సవం
- సంతోషదాయకంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోనున్న టీచర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దశాబ్ద కాలం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో యావత్తు ఉపాధ్యాయ లోకం ఉపాధ్యాయ దినోత్సవాన్ని సంతోషంగా జరుపుకుంటున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషదాయకం. అలాగే ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పేరిట బడిబాట నిర్వహించుకోవడం ఆనందదాయకం. ఉపాధ్యాయుల దశాబ్ద కాలం నాటి చిరకాల కోరిక..బదిలీలు పదోన్నతులు పండిత, పీఈటీ ఉన్నతీకరణ నేటి ప్రజా పాలనలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జరపడంతో ఉపాధ్యాయ లోకం సంతోషదాయకంతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నది. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగానని కావున పాఠశాలలో విద్యార్థి సర్వతోముకాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నేటి విద్యపై పెట్టే పెట్టుబడి రాబోవు భవిష్యత్ తరాలకు పునాది అని నమ్మడం, దానికి అనుగుణంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సమాజంలోని స్వయం సహాయక బృందాల్లోని మహిళలను పాఠశాల అభివృద్ధికి కృషి చేసేలా చేయడం ఒక గొప్ప పరిణామం. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉచిత విద్యుత్తు అందిస్తామని ప్రకటించడం ప్రభుత్వానికి పాఠశాల విద్యపై ఉన్న మక్కువ తెలియజేస్తున్నది. ముఖ్యమంత్రి మార్గ నిర్దేశనంలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఒక కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నది. అలాగే ఉపాధ్యాయుల సమస్యలకు ముఖ్యమంత్రికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలు తమ వంతు సహకారం అందిస్తున్నాయి. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

కేబీఆర్ పార్క్ వద్ద
మల్టీ లెవెల్ పార్కింగ్ కోసం ప్రతిపాదనలు..



- పరిశీలించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్టాండింగ్ కమిటీ మెంబర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ ప్రాంతాన్ని మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్టాండింగ్ కమిటీ మెంబర్లు బుధవారం పరిశీలించారు. ఈ మేరకు నవనిర్మాణ సంస్థ సంవత్సరానికి 28 లక్షల రూపాయలను చెల్లిస్తాం అని తెలిపింది. మల్టీ లెవెల్ పార్కింగ్ అందుబాటులోకి వస్తే 70 కార్లు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ప్రతిరోజు కేబీఆర్ పార్క్ వద్ద 40 కార్లు పార్కింగ్ చేసుకునే అవకాశం ఉంది. అలాంటప్పుడు 30 కార్ల కోసం ఈ ప్రతిపాదన ఎందుకు అని మేయర్ ప్రశ్నించారు.

మల్టీ లెవెల్ పార్కింగ్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది సంస్థ అంటోంది. అలాగే 20 సంవత్సరాలకు లీజ్ కోరుతున్నది సంస్థ. మల్టీ లెవెల్ పార్కింగ్‌లో డిజిటల్ అడ్వర్టైజ్మెంట్స్, అలాగే క్యాంటీన్ కూడా సంస్థ నడపనున్నదని తెలిసింది.

ప్రైమ్ లొకేషన్‌లో 500 గజాల స్థలాన్ని లీజు కు ఇస్తే నెలకే రూ. 20 లక్షలు ఆదాయం వస్తుందన్న స్టాండింగ్ కమిటీ మెంబర్లు... సంవత్సరానికి రూ. 28 లక్షలు ఎలా వర్కౌట్ అవుతుందని మెంబర్స్ ప్రశ్నించగా ... వర్కౌట్ కాకపోతే 10 కోట్లతో మీరే కట్టండి అని స్టాండింగ్ కమిటీ మెంబర్లపై సంస్థ ప్రతినిధి సెటైర్ వేశారు. దాంతో స్టాండింగ్ కమిటీ మెంబర్ పై అపహాస్యంగా మాట్లాడిన సంస్థ ప్రతినిధి పై ఎం ఐ ఎం స్టాండింగ్ కమిటీ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో మీకు అంత స్పెషల్ ఇంట్రెస్ట్ ఏంటి అని అడిషనల్ కమిషనర్ కు సభ్యుల ప్రశ్నించారు. మల్టీ లెవెల్ పార్కింగ్ మ్యాప్ మాత్రమే చూపిస్తున్నారు కానీ ప్రజెంటేషన్ ఎక్కడ అని అడిషనల్ కమిషనర్ అడ్వర్టైజ్మెంట్ పై స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యుల ఆగ్రహంతో సంస్థ ప్రతినిది ప్రజెంటేషన్‌ను చూపింది. అయితే ఇందులో తిరకాసు ఉందంటూ తిరస్కరించారు. దీనిపై మరోసారి స్టాండింగ్ కమిటీ మెంబర్స్ చర్చించనున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృతి. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులదే కీలక పాత్ర. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు. జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయిన టీచర్లకు అభినందనలు.

– బి.మధుసూదన్ రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్లది కీలకపాత్ర

హైదరాబాద్ జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అను నిత్యం శ్రమించిన ఉపాధ్యాయులం దరికీ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ గుర్తింపునిచ్చి సత్కరిస్తున్నందుకు అందరికీ శుభాకాంక్షలు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

– పి.రామ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి, ఎస్టీయూ హైదరాబాద్



వినాయక చవితి అంటే గుర్తొచ్చేది ఉండ్రాళ్లు, జిల్లేడు కాయలు, పాలతాలికలు, వడపప్పు, చలివిడి, పులిహోర, పాయసం. సాధారణంగా గణపతిని భోజన ప్రియుడు అంటారు. ఆయనకు ఉండ్రాళ్లు, కుడుములు, మోదకాలు అంటే మహా ఇష్టమని ప్రచారంలో ఉంది. ఈ విషయం పక్కనపెడితే... ఇక నూనె వాడకుండా చేసే ఈ పదార్థాలు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. శనివారం వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక వంటలు నేటి మానవిలో...



చవితి స్పెషల్స్

ఉండ్రాళ్లు

కావలసిన పదార్థాలు: బియ్యపు రవ్వ: ఒక కప్పు, నీళ్ళు- ఒకటిన్నర కప్పు, శనగపప్పు: అరకప్పు, జీలకర్ర: కొద్దిగా, నూనె: నాలుగు స్పూన్లు.

తయారీ విధానం : ముందుగా మందపాటి గిన్నెలో నూనె వేసి కాగిన తర్వాత కొద్దిగా జీలకర్ర వేసి వేయించాలి. తర్వాత అందులో నీళ్ల పోసి ఉప్పు వేసి, మరిగాక శనగపప్పు, బియ్యం రవ్వ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని సన్నని మంట మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి వేసి కలపాలి. తర్వాత కిందకు దింపి చెయ్యి తడిచేసుకుంటూ



ఉండలు చుడితే ఉండ్రాళ్లు రెడీ అవుతాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో వీటిని బియ్యంపిండితో తయారుచేస్తారు.

జిల్లేడు కాయలు

కావలసిన పదార్థాలు: బియ్యం పిండి : రెండు కప్పులు, తరిగిన బెల్లం: ఒక కప్పు, పచ్చికొబ్బరి తురుము: 2 కప్పులు, గసగసాలు: కొద్దిగా, బాదం, జీడిపప్పు, కిస్‌మిస్, నెయ్యి



కొద్దిగా, యాలకలు పొడి: రుచికి సరిపడా

తయారీ విధానం: ముందుగా గిన్నెలో నాలుగు కప్పుల నీళ్ల పోసి స్టౌ మీద పెట్టి, మరుగుతున్నప్పుడు చిటికెడు ఉప్పు వేయాలి. తర్వాత బియ్యం పిండి వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. అది మెత్తగా ఉడికిన తర్వాత దించి చల్లార్చాలి. మరో గిన్నెలో కొబ్బరి తురుము, బెల్లం కలిపి, కొద్దిగా నీరు చల్లి ఐదు నిమిషాలు ఉడికించి నెయ్యిలో వేయించిన డ్రై ఫ్రూట్స్, వేయించిన గసగసాలు యాలకుల పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. బియ్యం పిండితో చేసిన ముద్దను తీసుకుని, పూరీలా అదిమి, మధ్యలో కొబ్బరి ఉండలను ఉంచి అన్ని వైపులా మూయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో ఆవిరి మీద ఉడికించాలి.

కుడుములు

కావలసిన పదార్థాలు: బెల్లం : ఒక కప్పు, శనగపప్పు: కొద్దిగా, కొబ్బరి తురుము: కప్పు, యాలుకలు –నాలుగైదు, నెయ్యి – నాలుగు స్పూన్లు. బియ్యం పిండి ఒకటిన్నర కప్పు.

తయారీ విధానం : ఒక గిన్నె పొయ్యి మీద



పెట్టి అందులో ఒకటిన్నర కప్పు నీళ్ల పోసుకోవాలి. ఒక కప్పు బెల్లం వేసి అది కరగనివ్వాలి. కరిగిన బెల్లాన్ని మరో గిన్నెలోకి వడగట్టుకోవాలి. ఆ బెల్లం నీటిలో సగం ఉడికిన శనగపప్పువేసి మరికొంచెం సేపు ఉడికించుకోవాలి. శనగపప్పు మెత్తబడ్డాక అందులో తురిమిన పచ్చికొబ్బరి వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత రెండు స్పూన్ల నెయ్యివేసి బాగా కలపాలి. అర స్పూను యాలుకల పొడి వేశాక కొద్దికొద్దిగా బియ్యం పిండి వేసి ఉండలు కట్టకుండా కలుపుకొని సన్న సెగపై మూతపెట్టి కాసేపు ఉడికించుకొని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అది పూర్తిగా చల్లారాక చేతికి నెయ్యి రాసుకుంటూ చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని ఇడ్లీ



ప్లేట్లలో పెట్టుకొని అదే పాత్రలో ఆవిరి మీద అయిదు నిమిషాలు ఉడికించుకోవాలి. అంతే బెల్లం కుడుములు రెడీ.


పాల తాలికలు

కావలసిన పదార్థాలు : పాలు – మూడు కప్పులు, నెయ్యి – ఒక స్పూను, జీడిపప్పు – పది, ఎండుద్రాక్షలు – పది, బెల్లం తురుము – ఒక కప్పు, బియ్యం పిండి – ఒక కప్పు, సగ్గుబియ్యం – రెండు టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి – ఒక స్పూను.

తయారీ విధానం : సగ్గుబియ్యాన్ని అరకప్పు నీటిలో నానబెట్టుకోవాలి. కళాయిని స్టవ్ మీద పెట్టుకుని ఒక స్పూను నెయ్యి వేసి జీడిపప్పు, కిస్మిస్‌లు వేయించుకొని పక్కన పెట్టుకోవాలి. అదే కళాయిలో ముప్పావు కప్పు నీళ్లు పోసుకోవాలి. అలాగే రెండు స్పూన్ల బెల్లం తురుము వేయాలి. బెల్లం తురుము బాగా కరిగాక ఒక కప్పు బియ్యంపిండి వేసి కలపాలి. పిండి వేశాక వెంటనే స్టవ్ కట్టేయాలి. ఆ పిండిని బాగా కలపాలి. కాస్త వేడి తగ్గాక చపాతీ పిండిలా చేత్తో కలుపుకోవాలి. ఇప్పుడు ఆ పిండి నుంచి చిన్న ముద్ద తీసి సన్నగా, పొడవుగా తాడులాగా తాలికలు తయారు చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి కప్పు బెల్లం వేసి, పావు కప్పు నీళ్లు వేయాలి. బెల్లం కరిగాక దాన్ని ఓ గిన్నెలో తీసి పెట్టుకోవాలి. ఇప్పుడు కళాయిలో మూడు కప్పుల పాలు వేసి కాచుకోవాలి. పాలు బాగా మరిగాక నానబెట్టిన సగ్గుబియ్యాన్ని వేయాలి. సగ్గుబియ్యం ఉడికాక, ముందుగా తయారుచేసుకున్న తాలికలు వేయాలి. పాలల్లో మునిగేటట్టు గరిటెతో సర్ది మూత పెట్టేయాలి. పావు గంటసేపు ఉడికిస్తే తాలికలు కాస్త గట్టిపడతాయి. ముక్కలు కాకుండా ఉంటాయి. ఇప్పుడు పావు కప్పు నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ బియ్యంపిండి వేసి కలుపుకొని కళాయిలోని మిశ్రమంలో కలపాలి. మూత పెట్టి మరో అయిదు నిమిషాలు ఉడికించాలి. ఇలా కలపడం వల్ల పాయసం చిక్కగా మారుతుంది. తరువాత స్టవ్ ఆఫ్ చేసుకొని ముందుగా వేయించి పెట్టుకున్న జీడిపప్పు, కిస్మిస్ లను కలపాలి. అలాగే యాలకుల పొడిని చల్లుకోవాలి. అలాగే ముందుగా కరిగించి పెట్టుకున్న బెల్లం పాకం కూడా కలుపుకోవాలి. అంతే టేస్టీ పాల తాలికలు రెడీ.

స్వీట్ పొంగల్

కావలసిన పదార్థాలు: : బియ్యం – అర కప్పు, పెసరపప్పు – అర కప్పు, బెల్లం తురుము – అర కప్పు, యాలకుల పొడి : చిటికెడు, పచ్చ కర్పూరం : చిన్నది, నెయ్యి : 3 స్పూన్లు, జీడిపప్పు : 12, కిస్మిస్ : 12, లవంగాలు : 2, ఎండు కొబ్బరి ముక్కలు : 2 టేబుల్ స్పూన్స్.



తయారీ విధానం : కుక్కర్‌లో పెసరపప్పు వేయించుకొని దించేయాలి. ఇందులోనే బియ్యం పోసి రెండూ కలిపి బాగా కడగాలి. ఆ తర్వాత నీళ్లు పోసి రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఒక పెద్ద గిన్నెలో బెల్లం వేసి కొద్దిగా నీళ్లు పోసి సన్నని మంటమీద చిక్కగా అయ్యే వరకు ఉంచి దించి పక్కన ఉంచాలి. ఇప్పుడు ముందుగా ఉడికించిన అన్నం, పెసరపప్పును మరీ మెత్తగా కాకుండా పప్పు గుత్తితో మెదపాలి. దీంట్లో బెల్లం పాకం, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. దీన్ని స్టౌ మీద పెట్టి సన్నని మంటమీద ఉంచాలి. రెండు నిమిషాల తర్వాత నెయ్యి వేసి కలపాలి. ఇది అయ్యేలోపు.. చిన్న కళాయిలో నెయ్యి వేసి జీడిపప్పు, కిస్మిస్, లవంగాలు, కొబ్బరి ముక్కలను వేసి వేయించుకోవాలి. వీటన్నింటిని ఉడుకుతున్న పొంగల్‌లో వేసి రెండు నిమిషాలు ఉంచి దించేస్తే సరి. దించేముందు పచ్చ కర్పూరం వేసి కలపాలి.

పల్లీల మోదకాలు

కావాల్సిన పదార్థాలు:

2 కప్పుల వేరుశెనగలు, అరకప్పు పొడి చేసిన బెల్లం లేదా తురిమిన బెల్లం, 2 టేబుల్ స్పూన్ల కరిగించిన నెయ్యి

తయారీ విధానం: అడుగు మందం ఉన్న ప్యాన్ ఒకటి స్టవ్ మీద పెట్టుకోండి. అందులో



పల్లీలు వేసి వేయించుకోవాలి.

పల్లీలు రంగు మారి పచ్చిదనం పూర్తిగా పోయే వరకు వేయించాలి. ఒక ప్లేటులో ఈ పల్లీలను తీసుకుని చల్లారాక పొట్టు తీసేసుకోవాలి. మిక్సీ జార్ లో ఈ పల్లీలను వేసుకుని కాస్త బరకగా మిక్సీ పట్టుకోండి. తర్వాత బెల్లం వేసి మరోసారి మెత్తగా అయ్యేంత వరకు మిక్సీ పట్టండి. చివరగా నెయ్యి కూడా కలిపి ఒకసారి మిక్సీ పట్టారంటే పిండి ముద్దలాగా రెడీ అయిపోతుంది. మీ దగ్గర మోదుకల అచ్చులు ఉంటే అందులో దానికి నెయ్యి రాసి ఈ మిశ్రమం పెట్టి మోదకాల ఆకారంలో చేసుకోవాలి. లేదంటే చేత్తోనే మోదకాల్లాగా చేసుకోవచ్చు. అచ్చం ఇదే పద్ధతి ఫాలో అయ్యి నువ్వులతోనూ మోదుకలు చేసుకోవచ్చు. నువ్వులు వేయించి బెల్లం వేసి మిక్సీ పట్టి మోదుకల్లాగా చేసుకోవచ్చు. లేదంటే గోధుమపిండి, రవ్వ సమపాళ్లలో తీసుకుని కాస్త ఉప్పు వేసి చపాతీ పిండి లాగా కలుపుకుని చిన్న గుండ్రటి బిల్లలు చేసి మధ్యలో ఈ పల్లీల మిశ్రమం ఉంచాలి. దాన్ని నూనెలో డీప్ ఫ్రై చేసినా మోదకాలు రెడీ అవుతాయి. ■

ఇలా ప్రారంభించండి...

మీరు రోజంతా ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలంటే అందుకు ఉదయం పూట మీరు తీసుకునే చర్యలే పెద్ద ప్రభావాన్ని చూపుతాయి. మీలో శక్తిని పెంచడానికి, అలసటను నివారించడానికి మీరు మీ దినచర్యలో కొన్ని చిన్న సర్దుబాట్లు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఉదయపు దినచర్య కోసం మీకు సహాయపడే కొన్ని చిట్కాలు .....

ఒక గ్లాసు నీటితో రోజును ప్రారంభించండి

ఉదయం లేవగానే ఒక గ్లాసు నీటిని తాగండి. ఈ అలవాటు కచ్చితంగా ఉదయం మీ దినచర్యగా ఉండాలి. నీరు మీకు ఉత్తేజకరమైన ప్రారంభాన్ని ఇస్తుంది ఎందుకంటే ఇది శరీరంలో పోషకాల ప్రసరణలో సహాయపడుతుంది. నీరు శరీరానికి రవాణా వ్యవస్థగా పనిచేస్తుంది. నీరు తాగిన 20 నిమిషాల తర్వాత ఒక పండు లేదా గుప్పెడు నట్స్ తినండి.

ఆరోగ్యకరమైన అల్పాహారం

నిద్రలేచిన మొదటి గంటలోపు ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి. అల్పాహారం రోజులో అత్యంత ముఖ్యమైన భోజనం, కాబట్టి ఆరోగ్యకరమైన అల్పాహారం తినండి. మనకు 60% కేలరీలు ఈ అల్పాహారం నుంచే రావాలి. కాబట్టి ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు మిళితం అయి ఉన్న అల్పాహారం తీసుకోవాలి. పెసరట్టు, ఇడ్లీ, గోధుమ కూరగాయ ఉప్మా వెజిటబుల్ దోశ, గుడ్లు వంటివి తీసుకోవచ్చు. అల్పాహారం తీసుకోవడానికి సరైన సమయం ఉదయం 7 గంటలు లేదా నిద్ర లేచిన మొదటి గంటలోపు.

ఉదయం వ్యాయామం

ఉదయం పూట మనకు సమయం ఉండదు, అయినప్పటికీ కనీసం 15 నిమిషాల వ్యాయామం కోసం సమయాన్ని వెచ్చించడానికి ప్రయత్నించండి. ఉన్నచోటనే స్పాట్ జాగింగ్, ప్లాంక్‌లు, స్క్వాట్‌లు లేదా కొన్ని సూర్య నమస్కారాలు వంటి సాధారణమైన వ్యాయామాలు చేయవచ్చు. మీరు రోజంతా నిర్విరామంగా పనిచేయడం వలన శక్తిని కోల్పోవచ్చు. కాబట్టి చిన్నచిన్న విరామాలు తీసుకుంటూ ఉండండి. కొద్దిసేపు నడవడం, ఒళ్ళు విరవడం లేదా మీ కళ్ళు మూసుకుని లోతుగా ఊపిరి పీల్చుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు రీఛార్జ్ చేసుకోవడానికి, మీరు ఫోకస్ పెట్టడానికి సహాయపడుతుంది. ■

వరద బాధితులకు బీఆర్ఎస్ విరాళం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

ఖమ్మం, మహబూబాబాద్ వరద బాధితుల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక నెల జీతం విరాళంగా ఇస్తున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో అమరనాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో పర్యావరణ హితం కోసం చేపట్టిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట కౌన్సిలర్లు కూడా ఒక నెల జీతం ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. రేపు(శుక్రవారం) ఉదయం క్యాంప్ కార్యాలయం నుంచి దాతల సహాయంతో నిత్యావసర వస్తువులు, బట్టలు సుమారు 5, 6 లారీల్లో పంపించనున్నట్టు తెలిపారు. ఖమ్మంలో పర్యటిస్తున్నప్పుడు వారి ఇండ్లను చూస్తుంటే కన్నీళ్ల ఆగలేదని, కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ మిగలలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల నుంచి వారికి కరెంటు లేదని, తాగడానికి నీరు కూడా లేవన్నారు. ఇలాంటి సమయంలోనే మనిషికి మనిషి సహాయం చేయాలని, ఐఎంఏ వైద్యులు లక్ష రూపాయలు అందించారని, ఇతరులు కూడా సహాయం అందించాలని కోరారు. అమర్‌నాథ్ సేవా సమితి సేవలు దేశవ్యాప్తంగా వెళ్లాయని, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా నన్నారు. ప్రకృతి కోసం మట్టి వినాయకులు పంచుతున్నారని, ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలని కోరారు. ప్రకృతిని ప్రేమిద్దాం, మట్టి వినాయకులను పూజిద్దాం అని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని, ఆపదలో ఉన్న వారికి సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

రాహుల్‌తో రెజ్లర్లు

న్యూఢిల్లీ : హర్యానా శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ రాష్ట్రంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా బుధవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. వీరిద్దరూ కాంగ్రెస్ అభ్యర్థులుగా హర్యానా ఎన్నికల బరిలో దిగుతారని ఇప్పటికే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇద్దరు మల్లయోధులు రాహుల్‌ని కలిసిన ఫొటోను కాంగ్రెస్ సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. వీరిద్దరూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కూడా సమావేశమవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి. వీరి అభ్యర్థిత్వాలపై త్వరలోనే ప్రకటన వెలువడుతుందని పేర్కొన్నాయి.

పారిస్ ఒలింపిక్స్ నుండి తిరిగి వచ్చినప్పటి నుండీ ఫోగట్ తరచూ కాంగ్రెస్ నేతలను కలుస్తున్నారు. రోహ్‌తక్ ఎంపీ దీపేందర్ హూడా ఆమెకు ఢిల్లీ ఐజీఐ విమానాశ్రయంలో స్వాగతం పలికి విజయానికి చిహ్నమైన 'హనుమాన్ గద'ను బహుకరించారు. లైంగిక వేధింపుల ఆరోపణల విషయంలో అప్పటి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ నేత బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఫోగట్, హర్యానాకు చెందిన ఇతర రెజ్లర్లు సాగించిన ఆందోళనకు దీపేందర్ మద్దతు తెలిపారు. ఫోగట్ ఇప్పటికే హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హూడాతో సమావేశమయ్యారు. పార్టీలో చేరాలని అనుకునే వారందరినీ కాంగ్రెస్ ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు. బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా గత సంవత్సరం నిరసన తెలిపిన క్రీడాకారుల్లో ఫోగట్, పునియా కూడా ఉన్నారు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఢిల్లీలో సోమవారం సమావేశమైన తర్వాత ఏఐసీసీ హర్యానా వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా విలేకరులతో మాట్లాడుతూ ఫోగట్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. ఫోగట్, పునియా పోటీ చేసే విషయంపై పార్టీలో చర్చ జరిగిందని, సంప్రదింపులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ నేతలు తెలిపారు. 'కొన్ని అంశాలను పరిష్కరించాల్సి ఉంది. చర్చలు జరుగుతున్నాయి. ఇద్దరు రెజ్లర్లు ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే విషయం త్వరలోనే అందరికీ తెలుస్తుంది' అని కాంగ్రెస్ నాయకుడొకరు అన్నారు. హర్యానాలో వచ్చే నెల ఐదవ తేదీన శాసనసభ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.

హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే జైలుకే..

(మొదటిపేజీ తరువాయి)

తొలగిస్తున్న నేపథ్యంలో.. బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో లేదా వాటి పరిసరాల్లో నిర్మాణం చేపడుతున్న బిల్డర్లను ఇది అక్రమ నిర్మాణమని, హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని కొంతమంది సామాజిక కార్యకర్తల ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్నారు. అలాగే అధికారులతో ఉన్న ఫొటోలు చూపించి హైడ్రా విభాగంలోని ఉన్నతాధికారులతో తమకు పరిచయాలు ఉన్నాయని, ఎలాంటి సమస్య రాకుండా చేస్తామని ఇందుకోసం కొంత డబ్బు ముట్టజెప్పాలని.. లేదంటే హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే తరహాలో సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ ప్రాంతానికి చెందిన డా.విప్లవ్ సామాజిక కార్యకర్త ముసుగులో స్థానిక బిల్డర్‌ను డబ్బుల కోసం బెదిరించడంతో పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో హైడ్రా పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడటం, డబ్బులు వసూలు చేస్తే జైలు జీవితం తప్పదని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. హైడ్రా విభాగంతోపాటు ఇతర ప్రభుత్వ విభాగాలైన రెవెన్యూ, మున్సిపల్, నీటి పారుదల విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఎవరైనా హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే ప్రజలు, బిల్డర్లు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్‌లోగాని ఏసీబీ లేదా హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మంచి ఉద్దేశాలతో ఈ హైడ్రా విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. దాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

అక్రమ కట్టడాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల నుంచి మూడు వైపులా చెరువును ఆక్రమించుకుని అక్రమంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. యజమానులకు నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చెరువులో ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపిన వ్యక్తులపైనా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ చెరువు, డంపింగ్ యార్డు, ప్రభుత్వ భూమిలో ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలను హైడ్రా కమిషనర్ రంగనాథన్ పరిశీలించారు. జవహర్ నగర్‌లో డంపింగ్ యార్డ్ రాంకీ కంపెనీ దాదాపు 45 ఎకరాల చెరువును కబ్జా చేసిందన్న ఫిర్యాదులు, డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే రసాయన నీరు తమ పొలాల్లోకి వస్తున్నాయని హరిదాసుపల్లి గ్రామస్తులు తెలపడంతో కమిషనర్ పరిశీలించారు. విచారించి రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బాలాజీనగర్‌లోని మాజీ మేయర్ మేకల కావ్య అక్రమంగా ఫామ్‌హౌస్‌లు నిర్మించారని ఫిర్యాదు అందడంతో ఫామ్‌హౌస్‌ను పరిశీలించి రెండు మూడ్రోజుల్లో తగు చర్య తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. నేరేడ్‌మెట్, గౌతమ్‌నగర్ డివిజన్ మిర్జాలగూడలో చిన్మయి స్కూల్ వద్ద అక్రమ కట్టడాలను కమిషనర్ పరిశీలించారు. అక్రమ కట్టడాలపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేంద్రం మెలిక

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో సంభవించిన వరద నష్టం వివరాల నివేదిక ఇప్పటి వరకూ తమకు అందలేదని, తక్షణమే పంపాలని తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ డైరెక్టర్ అశిశ్ వి గవాయి లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్‌లో తక్షణమే పంపాలని కోరింది. రూ.1,345 కోట్ల ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని, వాటిని వాడుకోవాలని సూచించింది. అయితే తెలంగాణలో భారీ వర్షపాతం, వరదలతో పలు జిల్లాలు నీట మునిగినట్టు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (ఎస్ఈఓసీ) నుంచి ఫోన్ కాల్ వచ్చిందని తెలిపింది. ఇందుకు స్పందిస్తూ రెస్క్యూ అండ్ రిలీఫ్ ఆపరేషన్ కోసం పడవలు, ప్రాణాలు కాపాడే పరికరాలతో పాటు ఏడు ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలు, రెండు వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్లను పంపినట్టు పేర్కొంది.కాగా, తక్షణమే స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్(ఎస్‌డీఆర్ఎఫ్) కింద కేంద్ర వాటా నిధులు పొందాలంటే, ఇది వరకు ఖర్చు చేసిన నిధుల వివరాలు, వాటి యుటిలైజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలను నిర్ణీత ఫార్మాట్‌లో పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ స్కీంలో ప్రతిఏటా ఏప్రిల్, అక్టోబర్‌లో కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధుల వివరాలను నిర్ణీత ఫార్మాట్‌లో అందించాల్సి ఉంటుందన్నారు. 2023 ఏడాదికి గాను మొదటి విడతలో భాగంగా రూ. 180.80 కోట్లు, 2023–24 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 198 కోట్లను రెండు పర్యాయాలు విడుదల చేసినట్టు వివరించారు. అయితే 2024–25కు గాను కేంద్ర వాటా కింద రూ. 208 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి విజ్ఞప్తి రాలేదని లేఖలో ప్రస్తావించారు. దీంతో పాటు గత నిధుల వినియోగానికి సంబంధించిన యుటిలైజేషన్, క్రెడిట్ వివరాలు నిర్ణీత ఫార్మాట్‌లో అందలేదని పేర్కొంది. అందువల్ల ఈ డేటాను సత్వరమే కేంద్ర హోం శాఖకు అందించాలన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రకృతి వైపరీత్యాల రోజు వారీ పరిస్థితి నివేదికను క్రమ పద్ధతిలో కేంద్ర హోం శాఖకు అందజేసేలా ఎస్ఈఓసీకి ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌కు సూచించారు.

ఉద్యోగుల సానుకూల ప్రభుత్వం

సమస్యలు విని పరిష్కరించడానికి సిద్ధం

ఉద్యోగ జేఏసీ నేతలతో ఉప ముఖ్యమంత్రి భట్టి

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని సంఘాల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఉద్యోగుల పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సచివాలయంలో భట్టి విక్రమార్కను తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సంబంధించి 39 డిమాండ్లను ఆయన ముందుంచారు. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని సూచించారు. ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలనీ, నగదు రహిత వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి ఈ–కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటను చెల్లించాలని పేర్కొన్నారు. ఆ విధానాన్ని రద్దు చేయాలని వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగివారి పాత స్టేషన్‌కు పంపించాలని సూచించారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనీ, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని తెలిపారు. 317 జీవో సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ ఇది ప్రజా ప్రభుత్వమనీ, ప్రజల కోసం పనిచేస్తున్నదని చెప్పారు. ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందన్నారు. సమస్యలను వినడాకిని, వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ నాయకులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం సత్యనారాయణగౌడ్, ముజీబ్ హుస్సేని, ఎ సత్యనారాయణ, శ్యామ్, పర్వతి సత్యనారాయణ, చందు, జ్ఞానేశ్వర్, పరమేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉప్పొంగుతున్న గోదావరి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదారమ్మ ఉగ్రరూపాన్ని దాల్చి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ప్రమాద గంటికలను మోగిస్తూ భద్రాద్రి వాసుల గుండెల్లో అలజడిని సృష్టిస్తోంది. ఎగువ ప్రాంతం నుంచి లక్షల క్యూసెక్కుల నీరు భారీగా గోదావరిలోకి వచ్చి చేరడంతో సోమవారం మధ్యాహ్నం నుంచి వేగంగా పెరుగుతోంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు 46 అడుగులకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను సైతం దాటుకొని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు రోజులపాటు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ అధికారుల హెచ్చరికతో భద్రాచలం వద్ద గోదావరి మరింత పెరిగే అవకాశం ఉందని స్పష్టమవుతుంది. ఇప్పటికే ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ నిండుకుండలా మారి దిగువకే నీళు విడుదల చేస్తుండటంతో ఈ ప్రవాహం మరింత ఉగ్రరూపాన్ని దాల్చనుంది. దాంతో భద్రాచలంలోని లోతట్టు ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికే భద్రాచలం వద్ద 46 అడుగులకు చేరుకోగా మరో రెండు అడుగులు పెరిగితే రెండో ప్రమాద హెచ్చరికలు సైతం జన వనరుల శాఖ అధికారులు ప్రకటించనున్నారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేస్తూ పోలీస్ శాఖ ఆంక్షలు విధించింది. కరకట్ట, గోదావరి బ్రిడ్జిలపై ఎటువంటి ఫొటోషూట్లు, సెల్ఫీలు గాని దిగితే చట్టపరమైన చర్యలు తప్పవని ఇప్పటికే ఏఎస్పీ అంకిత్ కుమార్ హెచ్చరించారు.

జల దిగ్బంధంలోకి ముంపు మండలాలు

ఏజెన్సీతో పాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో పోలవరం ముంపు మండలాలైన కూనవరం, వీఆర్‌పురం, చింతూరు, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. ఇప్పటికే పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం వరద ముంపునకు గురికాగా కూనవరం, వీఆర్ పురం మండలాల్లో అనేక గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని విలీన మండలాల అధికారులు తెలియజేశారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ముంపు మండలాల్లో స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష విస్తృతంగా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముంపు మండలాల ప్రజలను అవసరమైన మేరకు పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచిస్తున్నారు. చింతూరు నుంచి చట్టికుంట వెళ్లే జాతీయ రహదారిపై వరద రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మారేడుమిల్లి ఘాట్ రోడ్డును సైతం అధికారులు మూసివేశారు. మరో నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో విలీనం మండలాలకు వరద కష్టాలు అంతకంతకు పెరిగే అవకాశం లేకపోలేదు. 24 గంటల పాటు అధికారుల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు హెచ్చరించాయి.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి తగిన సహాయం అందకపోవడం లాంటి సమస్యలను విన్నవించారు. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన పంట పొలాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదించి నష్టపరిహారం చెల్లించాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొనసాగించండి

వైద్యవిధానపరిషత్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఎంటీఎస్ ఉద్యోగులకు ఊరట

ఆర్థికశాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, ఎంటీఎస్ ఉద్యోగులను మరో ఏడాదిపాటు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విభాగంలో 945 మంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన, 1,562 మంది అవుట్ సోర్సింగ్ పద్ధతిలో, 93 మంది ఎంటీఎస్ విధానంలో సేవలందిస్తున్నారు. మొత్తం 2,600 మంది ఉద్యోగుల సేవలను మరో సంవత్సరం పాటు కొనసాగించేలా ఉత్తర్వులిచ్చారు. గతంలో వీరి కోసం ఇచ్చిన ఉత్తర్వులు ఈ ఏడాది మార్చి నాటికే ముగిశాయి. అప్పట్నుంచి కొనసాగింపు ఉత్తర్వుల కోసం ఉద్యోగులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు వర్తించేలా తాజా ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.

ఆచార్య దేవో భవ...

- నేడు ఉపాధ్యాయుల దినోత్సవం
- భారతదేశ రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
- ఉపాధ్యాయుల జీవితంలో ఒక విశిష్టమైన రోజు

(పులికంటి మల్లికార్జున్)



ఈరోజు సెప్టెంబర్ 5. ఈరోజు దేశంలోని ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒక విశిష్టమైన రోజు. భారతదేశపు రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు అయినటువంటి ఈరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా దేశమంతా జరుపుకుంటున్నాము. రాజకీయ వేత్త ,తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజకీయా లలోకి రాకముందు వివిధ కళాశాలలో ఉపాధ్యాయునిగా పని చేశారు. ఒక ఉపాధ్యాయుడిగా పని చేసిన ఆయన భారత దేశ రాష్ట్రపతి కావడం ఉపాధ్యాయులందరికీ గర్వకారణం. అందుకే ఆయన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా దేశమంతా జరుపుకుంటారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5 1882న తమిళనాడులోని తిరుత్తణిలో ఒక తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో ఫిలాసఫీలో విద్యను అభ్యసించారు. విద్యాభ్యాసమైన తర్వాత ఆయన 1909వ సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెన్సికళాశాలలో ఫిలాసఫీ విభాగానికి ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. అనంతరం 1918 నుండి 1921 వరకు మైసూర్ విశ్వవిద్యా లయంలో ఫిలాసఫీలో ప్రొఫెసర్‌గా పని చేశారు. 1929 వ సంవత్సరంలో అతను ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా సేవలందించాడు. తర్వాత ఇండియాకు వచ్చి 1931 వ సంవత్సరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్‌గా, 1939 వ సంవత్సరంలో బెనారస్ హిందూ కాలేజ్ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైనారు. 1946 వ సంవత్సరంలో ఏర్పడిన రాజ్యాంగ పరిషత్‌లో సభ్యునిగా పనిచేసి రాజ్యాంగ రూపకల్పనలో తన తోడ్పాటును అందించారు. తత్వశాస్త్రంలో 20వ శతాబ్దపు అత్యంత ప్రతిభావంతమైన విశిష్టమైన పండితులలో ఒకరిగా పేరుగాంచిన రాధాకృష్ణన్ అప్పటి ప్రధాని నెహ్రూ కోరిక మేరకు రాజకీయాలలో ప్రవేశించి దేశానికి రెండు సార్లు ఉపరాష్ట్రపతిగా, అప్పటి సోవియట్ రష్యాలో భారత రాయబారిగా పనిచేసిన ఈయన దేశానికి రెండో రాష్ట్రపతిగా 1962 నుండి 1967 వరకు సేవలందించాడు.

1965వ సంవత్సరంలో రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్న సమ యంలో ఆయన విద్యార్థులు, స్నేహితులు అతని పుట్టిన రోజును ఘనంగా జరుపుకోవాలని అతనిని సంప్రదించారు. అప్పుడు ఆయన తన పుట్టినరోజును జరుపుకోవడానికి బదులుగా ఆ రోజును ఉపాధ్యా యులందరినీ గౌరవించేలా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని అభ్యర్థించారు. ఆరోజు నుండి ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది..

ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిలలో పురస్కారాలు సత్కారాలు జరుగుతాయి. ఆరోజున దేశంలోని ప్రతి పాఠశాల, కళాశాల, విద్యాసంస్థలలో ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉత్సవాలు, ప్రత్యేక ప్రదర్శనలు జరుగుతాయి. విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుమతులు స్వీట్లు అందజేసి సత్కరిస్తారు.

రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై, ప్రేమాభి మానాలు చూపేవాడు. అతను మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి, తమ గురువును కూర్చోబెట్టి, రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారు. ఈ సంఘటన ఉపాధ్యాయుడిగా రాధాకృష్ణన్ నిబద్ధతను మనకు తెలియజేస్తుంది.

ఉపాధ్యాయుడి విశిష్టత

ఒక మనిషిని తీర్చిదిద్దడంలో, ఒక సమాజాన్ని తయారు చేయడంలో, ఒక దేశాన్ని మొత్తం ప్రపంచాన్ని నిర్మిం చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది.

ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర తప్పనిసరిగా ఉంటుంది . విద్యార్థుల తప్పులను సరిదిద్ది వారి జీవితాలను సన్మార్గం లో నడిపించడంలో, వారిని జ్ఞానవంతులు చేయడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది. ఒక దేశం లేదా సమాజం విజయవంతం కావాలంటే నూటికి 90 శాతం ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి ఉపాధ్యాయులకు సముచితమైన స్థానం గౌరవం ఇవ్వడం మనందరి బాధ్యత.

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశామని హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ అడిటోరియంలో మధ్యాహ్నం 2గంటలకు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లాలో 99 మంది బెస్ట్ టీచర్స్‌గా ఎంపికయ్యారని, వీరి సన్మాన కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని డీఈవో రోహిణి కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు



వివిధ రంగాలకు చెందిన నైపుణ్యం గల వ్యక్తులను తయారుచేసే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే దక్కుతుంది. దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయం. అలాంటి ఉపాధ్యాయులకు సమాజంలో ఉన్నత గౌరవం దక్కాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యా యులూ సమాజంతో మమేకమై పనిచేయాల్సిన అవసరం ఉంది. విద్య వ్యాపారంగా మారడం అత్యంత ప్రమాదకరం. ప్రభుత్వ రంగంలో విద్య ఉంటేనే అందరికి సమానమైన, నాణ్యమైన విద్య లభిస్తుంది. భారతదేశంలో కామన్ స్కూల్ విద్యావిధానం అమలుకావాలి. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచించాలని కోరుకుంటూ.. జిల్లా ఉపాధ్యాయులందరికీ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారికి అభినం దనలు. భవిష్యత్‌లోనూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఇదే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము. **- జి. రాజారావు, అధ్యక్షులు, టీఎస్‌యూటీఎఫ్, హైదరాబాద్ జిల్లా**

వరద బాధితుల సహాయ నిధికి ఉద్యోగుల ఒకరోజు వేతనం..



- ఉపముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించిన జేఏసీ నేతలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, సభ్యులు ఏ.సత్యనారాయణ, డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి ఒకరోజు వేతనం వరద బాధితుల సహాయ నిధికి సెప్టెంబర్ జీతంలో తీసుకోవాల్సిందిగా వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్యామ్, కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, చంద్రశేఖర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బంధన్ ఎంఎఫ్ నుంచి నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్

ముంబయి: బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బంధన్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ కొత్త ఫండ్‌ను సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచామని.. సెప్టెంబర్ 13తో ముగియ నుందని తెలిపింది. తిరిగి నిరంతర క్రయవిక్రయాల కోసం సెప్టెంబర్ 20 నుంచి అందుబాటులో ఉంటుందని వెల్లడించింది. ఇందులోని కొంత మొత్తాన్ని సెక్యూరిటీస్‌ల్లోనూ పెట్టుబడిగా పెట్టనున్నట్లు పేర్కొంది.

కరెంట్ అకౌంట్ లోటు పెరగొచ్చు

- ఇండియా రేటింగ్స్

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగియనున్న ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో కరెంట్ అకౌంట్ లోటు పెరగొచ్చని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ అంచనా వేసింది. జిడిపిలో కరెంట్ లోటు 1 శాతానికి చేరొచ్చని పేర్కొంది. జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 8 బిలియన్ డాలర్ల (రూ.6.71 లక్షల కోట్లు)తో జిడిపిలో 0.8 శాతంగా కరెంట్ ఎకౌంట్ లోటు చోటు చేసుకుంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 5.7 బిలియన్ డాలర్లతో జిడిపిలో 0.6 శాతంగా నమోదయ్యింది. భారత్ చేసే ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో పాటు రాబడుల కంటే ఇతర విదేశీ చెల్లింపులు ఎక్కువడం ద్వారా కరెంట్ అకౌంట్ లోటు ఏర్పడుతుంది.

30 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

- నెక్స్ట్ వేవ్, ఎన్ఎస్‌డిసి వెల్లడి

న్యూఢిల్లీ: స్కిల్ అప్ ఇండియా 4.0 కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 30 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు నెక్స్ట్ వేవ్, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌డిసి) తెలిపాయి. ఇందుకోసం తమ ఇరు సంస్థలు ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమాన్ని యువతలో టెక్ నైపుణ్యాన్ని పెంపొందించేదుకు తీసుకొచ్చినట్లు తెలిపాయి. ఇందులో ఎఐ, ఎంఎల్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి అధునాతన సాంకేతిక అంశాలను యువతకు నేర్పించనున్నామని నెక్స్ట్‌వేవ్ సిఇఒ రాహుల్ అత్తులూరి తెలిపారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో స్థిరపడేలా సహాయం చేయనున్నామన్నారు. ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి వారికి నెక్స్ట్ వేవ్ తమ 2 సంవత్సరాల కోర్సు అయిన ఫుల్ స్టాక్, ఎఐ-ఎంఎల్ ప్రోగ్రామ్‌ను ఉచితంగా ఇవ్వనున్నామన్నారు.

తగ్గిన కాఫీ డే స్టోర్లు

బెంగళూరు : ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న కేఫ్ కాఫీ డే అవుట్‌లెట్లు తగ్గిపోతున్నాయి. 2023-24 చివరి నాటికి స్టోర్ల సంఖ్య 450కి తగ్గినట్లు ఆ సంస్థ తెలిపింది. ఇదే సమయంలో కార్పొరేట్ స్థలాలు, హోటళ్లలో వెండింగ్ యంత్రాలు మాత్రం 52,581కి పెరిగాయని పేర్కొంది. వాల్యు ఎక్స్‌ప్రెస్ కియోస్కులు కూడా 265కి తగ్గాయని కాఫీ డే తన వార్షిక నివేదికలో పేర్కొంది. 2023 మార్చి ముగింపు నాటికి 469 కేఫ్స్, 268 వాల్యు ఎక్స్‌ప్రెస్ కియోస్కలను కలిగి ఉంది.

మోతిలాల్ ఓస్వాల్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : మోతిలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ (ఎంఒఎంఎఫ్) కొత్తగా 'మోతిలాల్ ఓస్వాల్ నిఫ్టీ 500 మోమెంటమ్ 50 ఇండెక్స్ ఫండ్' ను ఆవిష్కరించింది. ఈ కొత్త ఫండ్‌లోని నిధులను గడిచిన ఆరు నెలలు, ఏడాదిగా నిఫ్టీ 500లోని రాణిస్తున్న 50 ఇండెక్స్‌ల్లో పెట్టుబడులుగా పెట్టనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. గడిచిన ఏడాది నిఫ్టీ 500 ఇండెక్స్ 75.2 శాతం, ఐదేళ్లలో సగటున 35.9 శాతం చొప్పున రిటర్న్‌లు ఇచ్చిందని ఆ సంస్థ తెలిపింది.

సరసమైన వడ్డీ రేట్లకు రుణాలు : శ్రీరామ్ ఫైనాన్స్

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో సరసమైన వడ్డీ రేట్లకు రుణాలు అందిస్తున్నట్లు శ్రీరామ్ ఫైనాన్స్ తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడుల వ్యయం చేయనున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు బంగారం తనఖా రుణాలు అందిస్తున్నట్టు తెలిపింది. 2024 జూన్ త్రైమాసికం నాటికి తెలంగాణలో తమ సంస్థ ఎయుఎం రూ.22,198 కోట్లుగా ఉండగా.. రూ. 1,273.26 కోట్లు పసిడి రుణాల పోర్టుపోలియోకు సంబంధించినవేనని తెలిపింది.

పారాబలింపిక్స్ విజేతకు కేటీఆర్ అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పారిస్ పారాబలింపిక్స్ 400 మీటర్ల టీ-20 విభాగం ఫైనల్లో రాష్ట్రానికి చెందిన దీప్తి జీవాంజి కాంస్యం సాధించడం పట్ల కేటీఆర్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. "అసమాన ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచావు. ఆడపిల్లలు తమ శక్తి సామర్థ్యాలతో ఎంతటి ఆనందాన్ని తల్లితండ్రులకు ఇస్తారో ఆడ పిల్ల తండ్రిగా నాకు తెలుసు. ఎన్ని కష్టాలున్నా తల్లితండ్రులు దీప్తి మీద నమ్మకం ఉంచడం గొప్ప విషయం. వారి నమ్మకాన్ని నిలబెడుతూ దీప్తి ఎంతో మందికి స్ఫూర్తి గా నిలవటం సంతోషంగా ఉంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

కేంద్ర బలగాలు విఫలం

రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించలేకపోయాయి

- పని చేయలేవనుకుంటే వాటిని తొలగించటం ఉత్తమం : మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే విమర్శలు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ



ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాత్మక ఘటనల విషయంలో కేంద్ర బలగాలపై బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఇమో సింగ్ విమర్శలు గుప్పించారు. కేంద్ర బలగాలు రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించలేకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసకు వ్యతిరేకంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఆయన అభ్యర్థించారు. పశ్చిమ ఇంఫాల్‌లో తాజాగా దాడులు చేసుకున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కేంద్ర బలగాలున్నప్పటికీ హింస కొనసాగుతుండటం పట్ల ఆయన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. కేంద్ర బలగాలు పని చేయలేవనకుంటే వాటిని ఇక్కడి నుంచి తీసేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఇమో సింగ్.. అమిత్ షాకు లేఖ రాశారు. "మణిపూర్‌లో ఉన్న దాదాపు 60 వేల కేంద్ర బలగాలు శాంతిని పునరుద్ధరించటంలో విఫలమైనట్టు కనిపిస్తున్నాయి. ఒక వేళ ఈ బలగాలు మూగ ప్రేక్షక పాత్ర వహిస్తే, వాటిని తొలగించి ముఖ్యమంత్రి కింద పని చేసే రాష్ట్ర ప్రభుత్వానికి శాంతిభద్రతలు అప్పగించటం శ్రేయస్కరం" అని వివరించారు.

అక్రమ సాయుధ తీవ్రవాదులు సృష్టిస్తున్న హింసను కట్టడి చేయటంలో కేంద్ర బలగాల అసమర్థత పైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 15-16 నెలల అశాంతి తర్వాత కూడా పరిస్థితులు చక్కబెట్టకపోవటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాశ్వత శాంతిని తీసుకురావటానికి, సంఘర్షణకు గల మూల కారణాలను పరిష్కరించటానికి భద్రతలో స్థానిక పాలన అవసరమని ఎమ్మెల్యే నొక్కి చెప్పారు.

ఏడాదిన్నర పాటు రాష్ట్రంలోని రాష్ట్రంలో కొనసాగుతున్న ఘర్షణలు, శాంతిని నెలకొలిపే విషయంలో కేంద్ర బలగాలపై విమర్శలు స్వంత పార్టీ ఎమ్మెల్యే నుంచే రావటం అధికార బీజేపీకి కొంత ప్రతికూలంగా మారే అవకాశమున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ ఎమ్మెల్యే విమర్శలను బీజేపీ అధిష్టానం, కేంద్రం ఏ విధంగా తీసుకుంటుందో, తర్వాత ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందేనని చెప్తున్నారు.

పట్టణాభివృద్ధితో జలప్రళయం

ఎత్తులలో మార్పులు.. డ్రయినేజీ వ్యవస్థలో రాజీ

- గుజరాత్ వరదలకు ఇవే కారణాలు
- ఐఐటీ గాంధీనగర్ పరిశోధకుల వెల్లడి



అహ్మదాబాద్ : భారీ వర్షాలు గుజరాత్ ముంచెత్తాయి. దీంతో ఆ రాష్ట్రం వరదలతో తీవ్రంగా ప్రభావితమైంది. పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే, దీనికి తీవ్రమైన వాతావరణ పరిస్థితులతో పాటు మానవ తప్పిదాలు కూడా ఉన్నాయని ఐఐటీ గాంధీ నగర్ (ఐఐటీ-జీఎన్) పరిశోధకులు చెప్తున్నారు. తీవ్రమైన పట్టణాభివృద్ధి, ఎత్తులలో మార్పులు, డ్రైనేజీ నమూనాలలో రాజీ వంటి కారణాలను వారు ఎత్తి చూపుతున్నారు. గతనెల చివరలో కురిసిన కుండపోత వర్షాలకు గుజరాత్‌లోని చాలా ప్రాంతాలు వరదలలో మునిగిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలోని 15 జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. అయితే, ఇలాంటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల తీరును తక్షణమే మళ్లీ అంచనా వేయాల్సిన అవసరమున్నదని ఐఐటీ-జీఎన్ మెషిన్ ఇంటెలిజెన్స్ అండ్ రీసైలెన్స్ ల్యాబోరేటరీ (ఎంఐఆర్ ల్యాబ్) పరిశోధకులు చెప్తున్నారు. వేగవంతమైన పట్టణాభివృద్ధి, డ్రయినేజీ వ్యవస్థలలో తీవ్రమైన మార్పుల నేపథ్యంలో హైడ్రాలజీ ప్రాధాన్యతను వారు నొక్కి చెప్పారు. పట్టణాభివృద్ధి వ్యూహాలలో హైడ్రాలజీని ప్రధానంగా ఉంచాలని వివరించారు. గుజరాత్‌లో వరదలకు తీవ్రంగా ప్రభావితమైన పట్టణాలలో వడోదర ఒకటి. అయితే, ఇక్కడ వచ్చిన భారీ వర్షాలు గణనీయమైన స్థాయిలో లేకపోయినా.. పట్టణం వరదలతో ప్రభావితమైందని తెలిపారు.

రాష్ట్రంలోని భారీ వర్షాలకు జామ్‌నగర్, మోర్బీ, దేవభూమి ద్వారక, రాజ్‌కోట్, వడోదరలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వరదలతో ఈ జిల్లాలు మునిగిపోయాయి. రోడ్లు చెరువులను తలపించాయి. ట్రాఫిక్, విద్యుత్ సేవలకు అంతరాయం కలిగింది. జనజీవనం స్తంభించింది. అయితే, ఇప్పటికైనా ఈ ప్రకృతి ప్రకోపాన్ని గమనించి ప్రభుత్వాలు అభివృద్ధి విషయంలో నిర్మాణాత్మకంగా ఆలోచించాలని నిపుణులు సూచిస్తున్నారు. పట్టణాభివృద్ధి మాత్రమే మానవ మనుగడను నిర్ధారిస్తుందనుకుంటే రానున్న రోజుల్లో కష్టాలు తప్పవని వారు హెచ్చరిస్తున్నారు.

పబ్లిసిటీకి దగ్గరగా...పనికి దూరంగా...

కేటీఆర్, హరీశ్‌రావుపై జగ్గారెడ్డి సెటైర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుతోపాటు ఆ పార్టీకి చాలా మంది నాయకులు పబ్లిసిటీకి దగ్గరగా పనికి మాత్రం దూరంగా ఉంటారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి సెటైర్లు విసిరారు. కాంగ్రెస్ నేతలు పని చేయడానికి ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చి..పబ్లిసిటీకి తక్కువ ప్రాధాన్యతనిస్తారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీకి చెందిన నేతలు వేర్వేరుగా విలేకర్లతో మాట్లాడారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను, ఇండ్లను, మరణించిన కుటుంబాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలిస్తూ...బాధితులకు అండగా ఉంటున్నారని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడమే తప్ప ప్రతిపక్ష నేత ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వరదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించడంతోపాటు రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు మాజీ మంత్రి హరీశ్‌రావుకు నచ్చడం లేదని ఎద్దేవా చేశారు. ఆయన మంత్రిగా ఉండి కూడా ప్రజలకు ఎలాంటి మంచి పనులు చేయలేదనీ, వారు చేసిన అవినీతి, అక్రమాలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ మాట్లాడుతూ మాజీ కేటీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లో ఉన్న ఫామ్ హౌస్‌లను హైడ్రా కూల్చక ముందే మీరే కూల్చాలని సూచించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మంలో కట్టిన అక్రమ కట్టడాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రవీంద్ర నాయక్ మాట్లాడుతూ తెలంగాణ విధ్వంసానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నాగాలాండ్‌లో విరిగిపడిన కొండచరియలు

- ముగ్గురు మృతి

కొహిమా : నాగాలాండ్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు మరణించారు. ఈ ఘటన మంగళవారం రాత్రి 11.00 గంటలకు జరిగింది. వరుసగా కొండచరియలు విరిగిపడటంతో దిమాపూర్ నుండి నాగాలాండ్ రాజధాని కొహిమా మధ్య జాతీయ రహదారి 29 ధ్వంసమైంది. ఇది అసోం, నాగాలాండ్ మరియు మణిపూర్‌లను కలిపే కీలక హైవే. ఈ జాతీయ రహదారిపై ఫేరిమా నుండి పగ్లా పహార్ ప్రాంతా మధ్య సుమారు 500 మీటర్ల మేర మట్టి, రాళ్లతో మూసుకుపోయిందని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కాగా, 2017 నుంచి 2024 జులై మధ్య ఈశాన్య రాష్ట్రాల్లో592 కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని జులై 31న పార్లమెంటుకు సమర్పించిన నివేదిక పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి జులై వరకు 196 ఘటనలు ఉన్నట్లు నివేదిక తెలిపింది.

మాజీ సీజేఐ జస్టిస్ ఎన్‌వి రమణ ఆర్థిక సాయం

- తెలంగాణ, ఏపీకి చెరో రూ.10 లక్షల విరాళం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ, ఏపీలో ఇటీవల కురిసిన అసాధారణ వర్షాల ఫలితంగా కలిగిన వరదలతో తీవ్ర నష్టం ఏర్పడిన నేపథ్యంలో బాధితులను ఆదుకోవడానికి సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ రెండు రాష్ట్రాలకు ఆర్థిక సాయం అందించారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి రూ.పది లక్షల చొప్పున విరాళం అందజేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఆంధ్రప్రదేశ్ భవన్ అడిషనల్ రెసిడెంట్ కమిషనర్ హిమాంశు కౌశిక్‌కు రూ.10 లక్షల చెక్ అందజేశారు. అలాగే తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌కు రూ. 10 లక్షల చెక్ అందజేశారు.

సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయండి

- కేంద్రజౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరారు. బుధవారం నాడిక్కడ గిరిరాజ్ సింగ్‌ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. నేషనల్ హ్యాండ్లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీని 80 శాతానికి పెంచడంతోపాటు పావులా వడ్డీకే రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బండి సంజయ్ విజ్ఞప్తి పట్ల జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారు.

ఉక్రెయిన్‌లో క్యాబినేట్ పునర్వ్యవస్థీకరణ!

కీవ్: ఉక్రెయిన్‌లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. క్యేబినేట్‌లోని పలువురు మంత్రులు రాజీనామాలు చేస్తున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు సమాచారం. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి దిమిత్రి కులేబా రాజీనామా చేసినట్లు పార్లమెంట్ స్పీకర్ వెల్లడించారు. కులేబాతో పాటు రాజీనామాలు చేసిన వారిలో ఉక్రెయిన్ ఉప ప్రధాని ఓల్గా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేదిశగా మార్పులు జరుగుతాయని మంగళవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. "రానున్నకాలం ఉక్రెయిన్‌కు అత్యంత కీలకం. ఆశించిన ఫలితాలు రావాలంటే.. కొన్ని విభాగాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది" అని తెలిపారు.

హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో బీజేపీ ఓటమికి ప్రచారం



- సంయుక్త కిసాన్ మోర్చా వెల్లడి

న్యూఢిల్లీ : మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా చారిత్రక ఉద్యమాన్ని నడిపిన రైతు సంఘాల సమాఖ్య సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) వచ్చే నెల్లో జరగనున్న హర్యానా, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి కోసం ప్రచారం చేయనుంది. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామనిఎస్‌కెఎం నేతలు తెలిపారు. స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)ను ఇవ్వడంలో విఫలమైన బిజెపికి ఓటువేయవద్దని కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయనున్నట్లు ఎస్‌కెఎం నేతలు చెప్పారు.

హిస్సార్‌లో మహాపంచాయత్

హర్యానాలో ప్రచారాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 7న హిస్సార్‌లో కార్మికులు, రైతులు, ఉద్యోగులు (శాశ్వత, కాంట్రాక్ట్)తో మహా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎస్‌కెఎం హర్యానా శాఖ వెల్లడించింది. ఎస్‌కెఎం నేత ఇందర్‌జిత్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రచార నిర్ణయానికి భాగస్వామ్య పక్షాలన్నీ ఆమోద ముద్ర వేశాయని, భివానిలో ఆగస్టు 20నజరిగిన సమావేశంలో లాంఛనంగా ఆమోదం లభించిందని చెప్పారు. ప్రభుత్వ, కార్పొరేట్ వర్గాల మధ్య గల సంబంధాలను, వారి రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడతామని సింగ్ పేర్కొన్నారు.

బికెఎంఎస్ నేత సురేష్ కోర్ మాట్లాడుతూ, ఎంఎస్‌పి విషయంలో ప్రతీ ముఖ్యమంత్రి తమను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఉద్యమం సమయంలో పెట్టిన కేసులు వేటినీ ఇంతవరకు ఉపసంహరించుకోలేదన్నారు.

గండేర్‌బల్ నుంచి ఒమర్ అబ్దుల్లా నామినేషన్



శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గండేర్‌బల్ నియోజకవర్గం నుంచి మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఒక్కసారిగా టోపీ తీసిన ఆయన.. గండేర్‌బల్ నుంచి ఒక్కసారి గెలిపించాలని అభ్యర్థించారు. తన పరువు ఓటర్ల చేతుల్లోనే ఉందంటూ చేతులు జోడించి అభ్యర్థించడం గమనార్హం. 'ఈ రోజు ఒక్కమాట చెప్పదలచుకున్నా. నా పరువు మీ చేతుల్లోనే ఉంది. ఈ ఎన్నికల్లో గెలిపించాలని చేతులు జోడించి అడుగుతున్నా" అంటూ భావోద్వేగంతో అక్కడున్న వారిని వేడుకున్నారు.

ఒమర్ అభ్యర్థనతో అక్కడున్న పార్టీ కార్యకర్తలందరూ నినాదాలతో మద్దతు తెలిపారు. కొందరు కార్యకర్తలు ఆయన మాటలతో కంటతడి పెట్టడం కూడా కనిపించింది. జమ్ముకాశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

త్రిపురలో శాంతి ఒప్పందం

న్యూఢిల్లీ : తీవ్రవాద గ్రూపులు ఎన్ఎల్ఎఫ్‌టి, ఎటిటిఎఫ్, కేంద్రం, త్రిపుర ప్రభుత్వం మధ్య శాంతి ఒప్పందం కుదిరింది.త్రిపురలో హింసకు స్వస్తి చెప్పి, శాంతిని నెలకొల్పడానికి ఉద్దేశించిన ఈ ఒప్పందంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో సంతకాలు జరిగాయి. మెమోరాండం ఆఫ్ సెటిల్మెంట్‌పై సంతకాల సమయంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, హోం శాఖ సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈశాన్య ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చిందని చెప్పారు. ఈశాన్యప్రాంతంపై కుదిరిన శాంతి ఒప్పందాలన్నింటినీ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2500కోట్ల అభివృద్ధి ప్యాకేజీ ఈశాన్యంలో అమలైందని చెప్పారు. ఈశాన్య ప్రాంతాన్ని తీవ్రవాదం, హింస, ఘర్షణల విముక్త ప్రాంతంగా మార్చాలన్న మోడీ దార్శనికతను అమలు చేయడానికి కేంద్ర హోం శాఖ అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. మోడీ నేతృత్వంలో ఈశాన్య ప్రాంతానికి సంబంధించి 12 కీలక ఒప్పందాలు చేసుకోగా వాటిలో త్రిపురకు చెందినవి మూడున్నాయన్నారు.

వయస్సు తొంభై.. అయితేనేం..

ప్రజాపోరాటానికి తేతారి దేవి సై..

పాట్నా : దాదాపు 90 ఏళ్ల వయస్సులోనూ తేతారి దేవి ప్రజాపోరాటంలో ముందు వరసలో నిలిచి అందరికి స్ఫూర్తిగా నిలిచారు. బొగ్గు విద్యుత్ ప్లాంట్ కోసం బలవంతంగా భూ సేకరణ చేయడానికి వ్యతిరేకంగా నిలబడ్డారు. భూసేకరణకు నిరసనగా బుధవారం బీహార్‌లోని బక్సర్ కలెక్టరేట్ వరకూ సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహించిన మార్చ్‌లో చౌసా గ్రామానికి చెందిన తేతారి దేవి తోటి గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు. విద్యుత్ ప్లాంట్ కోసం ఈ గ్రామంలో వందల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తోంది. దీన్ని గ్రామస్తులు ప్రతిఘటిస్తున్నారు. దీంతో మార్చి 20న గ్రామంపై పోలీసులు క్రూరంగా దాడి చేశారు.

ఈ దాడిలో తేతారి దేవి చేయి విరిగిపోయింది. అయినా సరే .. బుధవారం మార్చ్‌లో పాల్గొన్నారు. ఈ మార్చ్‌లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, ఇతర నాయకులు పాల్గొన్నారు. మార్చ్‌లో జరిగిన పోలీసుల దాడిపై ఉన్నతస్థాయి విచారణ కోసం కూడా నాయకులు డిమాండ్ చేశారు.



